


అర్జున జ్యోతికి ఘన స్వాగతం

ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీగా వస్తున్న జ్యోతి సురేఖకు అభినందనలు తెలుపుతున్న యువతులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

అమరావతి
విజయవాడ

★★★★★

గురువారం 31 ఆగస్టు 2017

రేషన్ కార్డుల పునరుద్ధరణ

- నిబంధనల్లో స్వల్ప మార్పులు
- కృష్ణాలో 1637..
- గుంటూరులో 4823 కార్డుల పునరుద్ధరణ
- ఆరు సూత్రాల పరిశీలనలో వాహనాలు, పన్ను చెల్లించే వారి కార్డుల తొలగింపు
- ప్రజల అభ్యర్థన మేరకు ద్విచక్ర వాహనదారులకు ఊరట




ఆరు పాయింట్ల పరిశీలన (సిక్స్ పాయింట్ వెరిఫికేషన్) ప్రక్రియలో భాగంగా రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తొలగించిన రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధరిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. కృష్ణాజిల్లాలో 1637 రేషన్ కార్డులను, గుంటూరు జిల్లాలో 4823 రేషన్ కార్డులను పునరుద్ధరించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి.రవిబాబు బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.

9

నగరంలో 16వేల కొత్త రేషన్ కార్డులు

- వివరాలు 14లో....



టూరిజం సర్క్యూట్‌కు

డీటైల్డ్ డిజైన్స్

- రాజీవ్ గాంధీ పార్కు డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కింద ప్రణాళికలు
- ఎనిమిది ప్రభుత్వ శాఖలకు స్థలాలు
- అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో టూరిజం సర్క్యూట్‌కు డిజైన్స్ సిద్ధమయ్యాయి. రాజీవ్ గాంధీ పార్కును ప్రధాన కేంద్రంగా చేసుకుని కనకదుర్గ గుడి, వీఎంసీ, ఏడీసీ, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీఎస్‌ఆర్టీసీ, రైల్వే, వాటర్ రిసోర్స్‌మెంట్ తదితర శాఖలకు చెందిన నిర్మాణాలపై సమగ్ర డిజైన్లను ప్రభుత్వం విడుదలచేసింది. వీఎంసీ, ఏడీసీ శాఖలు సంయుక్తంగా చేసిన డిజైన్లకు ఆర్‌ఎస్పీ ఎస్‌ఏఎన్‌పీఆర్‌ఏ కన్సల్టెంట్స్ సంస్థ డీపీఆర్ తయారుచేసింది. ఈ డిజైన్లను ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంచిన అధికారులు బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శాఖలవారీగా భూమి కేటాయింపుతో సహా పూర్తి నివేదికను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సీఎం సూచించినట్లు సమాచారం.

డిజైన్ చేసిన ప్లాన్ల ప్రకారం రాజీవ్‌గాంధీ పార్కు పరిసర ప్రాంతాల్లోని సుమారు 56 ఎకరాల్లో పలు భారీ నిర్మాణాలు, కన్వెన్షన్ సెంటర్లు, ఫుడ్ ప్లాజాలు, గ్యాస్ బేస్డ్ రిసీవింగ్ స్టేషన్, ఆర్టీసీ స్థలం, పార్కు మీదుగా ఒక గ్రీన్ రూట్ ఏర్పాటుచేస్తున్నారు. అలాగే రైల్వే ట్రాక్ లైన్ల హైట్ క్లియరెన్స్ నిమిత్తం

- మిగతా 12లో...

చలో.. సింగపూర్!



- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు ...
- స్కూట్ ఎయిర్ వేస్ ఆసక్తి !
- సీఎంఓ కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం

6

తాగునీరు@24x7



సమావేశంలో మాట్లాడుతున్న కరికాలవలవన్

- రూ. 111.62 కోట్ల అంచనాలతో పథకం
- ప్రజలకు అవగాహన కల్పించండి
- ప్రజాప్రతినిధులు, అధికారులకు కరికాలవలవన్ సూచన

12

పీఏసీఎస్‌లకు మైక్రో ఏటీఎంలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) అన్నిటికీ త్వరలో మైక్రో ఏటీఎంలను అందచేయనున్నట్లు ఆప్కాబ్ వైస్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడలోని సహకార కేంద్ర బ్యాంక్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పీఏసీఎస్‌లకు మైక్రోఏటీఎంల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని 435 పిఏసీఎస్‌లకు గాను తొలివిడతగా 50 పీఏసీఎస్‌లకు మైక్రో ఏటీఎంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో ఏటీఎంల ద్వారా రోజుకు రూ 50 వేల వరకు నగదు లావాదేవీలు నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. అయితే ఒక ఖాతాకు రూ 5000 మేరకే పరిమితి విధించామని తెలిపారు. ప్రధానంగా నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి మైక్రో ఏటీఎంలు ఉపకరిస్తాయని తెలిపారు. నాబార్డ్ జనరల్ మేనేజర్ రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసి ప్రసాద్, ఆప్కాబ్ జీఎం భానుప్రసాద్, కృష్ణా డీసీసీబీ డీజీఎం ఎన్.రంగ ప్రసాద్, ఏజీఎం ప్రభ పాల్గొన్నారు.

'సంపద కేంద్రాలు' ఏర్పాటు చేయాలి : కలెక్టర్

విజయవాడ : గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు ఏర్పాటు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. అమరావతి కన్వెన్షన్‌లో బుధవారం మండల స్థాయి అధికారులకు ఘన వ్యర్థ పదార్థాల కేంద్రాల ఏర్పాటుపై వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించే సాలిడ్ వేస్ట్ ప్రాసింగ్ కేంద్రాలు అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కేంద్రాలను వర్మీ కంపోస్టు కేంద్రాలుగా ఉపయోగించి పంచాయతీల ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కేంద్రాలతో పంచాయతీలకు లక్షల్లో ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామ సభలు నిర్వహించి సంపద కేంద్రాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు భూములు కేటాయించి, జిల్లా వ్యాప్తంగా 970 గ్రామ పంచాయతీల్లో డిసెంబర్ నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ ఎడిషనల్ కమిషనర్ పి.ఆర్. సుధాకర్, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో ఎం.చక్రపాణి, పి.సాయిబాబు, ఎస్.హరీష్, మండల ఎంపీడీఓలు, తాహసీల్దార్లు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బంగారుతల్లి ఎక్కడ?

- 2013 కాంగ్రెస్ హయాంలో పథకం ప్రారంభం
- రెండేళ్ల నుంచి నిలిచిన సేవలు
- టీడీపీ హయాంలో మా ఇంటి మహాలక్ష్మిగా మార్పు
- గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారుస్తూ జీవో
- తమకు ఆదేశాలు అందలేదంటున్న మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు



(నూజివీడు టౌన్): పుట్టిన ఆడబిడ్డను తల్లిదండ్రులు భారంగా భావించకుండా బంగారుతల్లి పుట్టిందన్న భావన కల్పించాలనే ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన బంగారుతల్లి పథకం నేడు వన్నె తగ్గుతోంది. నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి 2013 ఆగస్టులో బంగారుతల్లి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం అదే సంవత్సరం మేనెల 1వ తేదీ నుంచి అమల్లోకి రాగా ప్రతి ఆడబిడ్డకు వర్తించేలా రూపొందించారు. అనంతరం కొన్ని నెలలకే ఆ పథకం మసకబారింది. ఆ పథకంలో మొదటి విడత పేరును నమోదుచేసుకున్నవారికి నిధులు మంజూరవ్వగా రెండోవిడత నమోదుచేసుకున్న వారికి ఎటువంటి ప్రోత్సాహం అందలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం బంగారుతల్లి పథకాన్ని మా ఇంటి మహాలక్ష్మిగా మార్చి గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారుస్తూ జీవోను జారీచేసింది. అయితే గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు మా ఇంటి మహాలక్ష్మి పథకం మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలోకి వెళ్ళిందని తల్లిదండ్రులకు చెప్తుండగా మాకు ఎటువంటి ఆదేశాలు అందలేదని, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో సంబంధిత పథకం ఎవరిపరిధిలో ఉందో తెలియక తల్లిదండ్రుల్లో అయోమయ పరిస్థితి నెలకొంటోంది. అయితే గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని బంగారుతల్లికి సంబంధించిన వెబ్‌సైట్ గత రెండుసంవత్సరాలుగా నిలిచిపోవడం విశేషం.



పథకం తీరు ఇదీ

బిడ్డపుట్టిన వెంటనే ఈ పథకం కింద 21రోజుల్లో పేరు నమోదు చేయించాలి. అలా నమోదు చేయించిన వెంటనే బిడ్డ తల్లి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం రూ.2,500 జమ చేస్తోంది. బిడ్డకు రెండుసంవత్సరాలు వచ్చేవరకు ఏడాదికి వెయ్యిచొప్పున రూ.2వేలు, మూడుసంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు ఏడాదికి రూ.1500 చొప్పున అందజేస్తారు. పాఠశాలలో చేరిన తరువాత 1 నుంచి 5వ తరగతి వరకు ఏటా రూ.2వేలు విద్యార్థిని పేర బ్యాంకు ఖాతాలో జమవుతాయి. 6,7,8 తరగతుల్లో రూ.2వేలు, 9,10 తరగతులు చదివే సమయంలో సంవత్సరానికి రూ.3వేలు ఇస్తారు. బిడ్డ 21 సంవత్సరాలు పూర్తి అయ్యేసరికి ఈ పథకం కింద మొత్తం రూ.2,05,000 లబ్ధి చేకూరుతుంది.

రెండున్నర ఏళ్లుగా నిలిపివేత

నూజివీడు క్లష్టర్‌పరిధిలోని ఆగిరిపల్లి, బాపులపాడు, గన్నవరం, ముసునూరు, నూజివీడు మండలాల్లో మొత్తం బంగారుతల్లి పథకం కింద రూ.3,353 మంది లబ్ధి చేకూరగా, ఈ పథకం మహాలక్ష్మిగా రూపాంతరం చెందిన తరువాత 2015 మార్చినుంచి వెబ్‌సైట్ పనిచేయటం లేదు. బిడ్డపుట్టిన 21రోజుల్లోపు పేరు నమోదుచేస్తేనే పథకం మంజూరుకు అర్హత లభిస్తుంది. నేటికి ఆ పథకం వెబ్‌సైట్ పనిచేయకపోవడంతో నూజివీడు ఐసీడీఎస్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు మండలాల్లో ఇప్పటికి 3,900మంది చిన్నారులు ఈ పథకం ద్వారా ఎటువంటి లబ్ధిని పొందలేకపోయారు.

మా ఇంటిమహాలక్ష్మి సమాచారం లేదు

మా ఇంటి మహాలక్ష్మి పథకం మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోకి మారినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి మావద్ద ఎటువంటి సమాచారం లేదని, గ్రామీణాభివృద్ధిశాఖ (వెలుగు) ఏరియా కోఆర్డినేటర్ జీవనజ్యోతి పేర్కొన్నారు. మరోవైపు తమకు సైతం ఎటువంటి ఆదేశాలు లేవని, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మంగమ్మ సైతం పేర్కొనటం విశేషం.

అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు పరశురామయ్య

- ఆర్థిక సాయం అందించే దాతల కోసం ఎదురుచూపు
- ముఖ్యమంత్రిని కలిసే ఆలోచనలో గ్రామపెద్దలు


జాతీయస్థాయిలో విజేతగా నిలిచిన కొల్లాటి పరశురామయ్య

కృత్తివెన్ను : అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు మండల యువకుడు ఎంపికై, తన సత్తాను చాటుకున్నాడు. మండల పరిధిలోని మాట్లం గ్రామానికి చెందిన కొల్లాటి పరశురామయ్య వాలీబాల్ ఆటలో అంచలంచెలుగా ఎదిగి, ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ఆడి, విజయం సాధించినట్లు ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. ఈ విజయంతో థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. మాట్లం హైస్కూల్‌కు చెందిన పూర్వవిద్యార్థి పరశురామయ్య వాలీబాల్ ఆటలో అంతర్జాతీయ స్థాయికి వెళ్ళటం తమకెంతో సంతోషం కలిగిస్తుందని, ఆ పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే పేదరికంలో ఉన్న పరశురామయ్య అంతర్జాతీయస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే స్థోమత లేక దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లు సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. త్వరలో గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రిని కలిసే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. దాతలెవరైనా ముందుకొచ్చి, సహాయం అందిస్తారన్న ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 10 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 27 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం:అక్టోబర్ 30వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను గురువారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత



బస్సు దగ్ధమైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న చెన్నై టెక్నికల్ టీమ్



దగ్ధమైన ఆర్టీసీ బస్సు

బస్సు దగ్ధం ఘటనపై అధ్యయనం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆర్టీసీ సీఎన్‌జీ బస్సు దగ్ధం ఘటనకు దారి తీసిన పరిస్థితులపై అధ్యయనం జరపటానికి అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన చెన్నై టెక్నికల్ బృందం బుధవారం నగరానికి వచ్చింది. బస్సు దగ్ధం అయిన ఘటనపై అశోక్ లేలాండ్ కంపెనీకి ఆర్టీసీ అధికారులు సమాచారం ఇచ్చి నివేదిక కోరిన మరుసటి రోజే హుటాహుటిన అల్తాఫ్ షరీఫ్ నేతృత్వంలో ఆ సంస్థ సాంకేతిక బృందం నగరానికి చేరుకుంది. చెన్నై నుంచి ముగ్గురు, స్థానికంగా ఒకరు చొప్పున మొత్తం నలుగురు వచ్చారు. కృష్ణా రీజనల్ మేనేజర్ (ఆర్ఎం) పీవీ రామారావును కలిశారు. బస్సు దగ్ధం అయిన ఘటనకు సంబంధించిన విషయాలన్నింటినీ ఆర్ఎం రామారావు, చెన్నై ప్రతినిధులకు తెలియ పరిచారు. ఆ తర్వాత క్షేత్ర స్థాయిలో సాంకేతిక బృందం పరిశీలించింది. ఆర్అండ్‌బీ శాఖకు చెందిన ప్రతినిధి కూడా క్షేత్ర స్థాయిలో పాల్గొన్నారు. ఫైర్ ఎలా సంభవించి ఉంటుందన్న దానిపై ఆలోచనలు చేశారు. ఈ ఘటనలో బస్సులో షార్ట్ సర్క్యూట్ కూడా జరగలేదు. ఇలాంటి పరిస్థితులలో ఎలా కాలిపోయిందన్న దానిపై టెక్నికల్ బృందం శూలశోధన చేసింది. సీఎన్‌జీ సిలెండర్లలో పీడనం రేగినా... లీకైనా వెంటనే పైన ఏర్పాటు చేసిన బ్లోయర్ల నుంచి పెద్ద ఎత్తున గ్యాస్ బయటకు వచ్చేస్తుంది. ఇలా రావటం వల్ల పేలుడుకానీ, మంట అంటుకోవటం కానీ సంభవించవని సాంకేతిక నిపుణులు కూడా భావించారు. రోడ్డు పరిస్థితులు దారితీ శాయేమోనని పరిశీలించారు. అన్ని అంశాలను టెక్నికల్ బృందం పరిశీలించింది. ఆ తర్వాత తగులబడిన బస్సును కూడా పరిశీలించింది. భవిష్యత్తులో సీఎన్‌జీ వ్యవస్థ వల్ల ప్రమాదకర పరిస్థితులు రాకుండా ఉండటానికి సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో, బస్సు ప్రమాద రహితంగా తీర్చి దిద్దటానికి అవసరమైన సలహా లను అందించాలని ఆర్టీసీ ఆర్ఎం పీవీ రామారావు, టెక్నికల్ బృంద సభ్యులను కోరారు.

దుర్గగుడి ఈవోకు హైకోర్టు నోటీసు

● నేడు కోర్టుకు ఈవో హాజరు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వహణాధికారిణి ఎ.సూర్యకుమారికి హైకోర్టు నోటీసు జారీ చేసినట్లు తెలిసింది. గురువారం కోర్టుకు హాజరుకావటానికి ఈవో బుధవారం రాత్రి బయలుదేరి హైదరాబాద్ వెళ్లారు. దేవస్థానంలో సుమారు 20ఏళ్ల నుంచి 60 మంది సిబ్బంది ఎన్ఎంఆర్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. దేవస్థానంలో అవసరాల నిమిత్తం ఆలయ అధికారులు రెండేళ్ల క్రితం అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని తీసుకున్నారు. దేవస్థానంలో 20ఏళ్ల నుంచి ఎన్ఎంఆర్‌లుగా పని చేస్తున్న 60 మందిని కాదని అవుట్ సోర్సింగ్‌లో సిబ్బంది తీసుకోవటం అన్యాయం అని ముగ్గురు ఎన్ఎంఆర్‌లు కృష్ణ, జయప్రకాష్, ప్రణీత్ 2010లో హైకోర్టును ఆశ్రయించారు. వీరి వాదనలను పరిశీలించి కోర్టు 60 మంది ఎన్ఎంఆర్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2012లో ఉత్తర్వులు జారీ చేసింది. అధికారులు కాలయాపన చేయటంతో ఆ ముగ్గురు 2014, 2016లో హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు వారికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆలయ అధికారులు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో మరికొందరు సిబ్బందిని తీసుకున్నారు. దీంతో ఆ ముగ్గురు ఈ ఏడాది కోర్టును ఆశ్రయించారు. ఆలయ అధికారుల తీరుపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయ ఈవోకు ఈ నెల ఒకటిన నోటీసు జారీ చేసి ఆగస్టు 31న కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశించింది.

గడ్డమణుగులో చోరీ

జి.కొండూరు: మండల పరిధిలోని గడ్డమణుగులో ప్రత్తిపాటి మోషేరావు ఇంటిలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు ప్రయివేటు కాంట్రాక్టులు చేస్తుంటాడు. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు మోషేరావు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తాళం పగులకొట్టి అందులో ఉన్న ఆరు జతల బంగారు చెవిదిద్దులు, ఐదు జతల వెండి కాలి పట్టీలు, రూ.10 వేల నగదును దోసుకెళ్లారు. ఆసమయంలో మోషేరావు కుటుంబ సభ్యులతో కలిసి బీరువా లేని గదిలో నిద్రిస్తున్నాడు. తెల్లవారు జామున లేచి చూసే సరికి బీరువా తాళం తెలిచి ఉంది. బట్టలు చిందర వందరగా పడేసి ఉండటాన్ని గమనించాడు.

బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులతో పాటు నగదు మాయం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించారు.

దుర్గగుడిలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

వన్‌టౌన్: దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఆలయంలో పూర్తి చేసిన నిర్మాణ పనులు, జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి ఆరా తీశారు. దుర్గగుడి అధికారులు ఇష్టానుసారంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. దుర్గగుడి బాధ్యతలు చేపట్టిన కమిటీ అధికారులు చేపట్టిన పనులు గురించి వివరాలు తెలుసుకుని, ఆ పనులను పరిశీలించారు. అయితే ఆ పనులు వాస్తు రిత్యా మంచిది కాదని పలువురు పండితులు తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని పాలక మండలి మంత్రి దేవినేని ఉమా దృష్టికి తీసుకువెళ్లారు. విషయం సీఎంకు చేరడంతో ప్రత్యేక బృదం ఆలయంలో జరుగుతున్న పనులను బుధవారం తనిఖీ చేసింది.

శాంతినగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

● కారు, మోటారుసైకిల్ దగ్ధం
● రూ.నాలుగు లక్షల ఆస్తినష్టం

పాయకాపురం : పాయకాపురం శాంతినగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాద ఘటనలో ఓ కారు, ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధంకాగా, భవనం కొంత మేర దెబ్బతింది. ఈ ఘటనలో రూ. నాలుగు లక్షల ఆస్తినష్టం సంభవించింది. స్థానిక శాంతినగర్ ఎన్టీఆర్ బొమ్మసెంటర్‌లో ఉంగరాల వెంకటకృష్ణ కుటుంబం నివాసం ఉంటుంది. ఆటోమొబైల్ దుకాణం నిర్వహించే వెంకటకృష్ణ మంగళవారం రాత్రి దుకాణం మూసివేసి ఇంటికి చేరుకుని రాత్రి 11గంటల సమయంలో నిద్రించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆకస్మాత్తుగా గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి మంటలు వ్యాపించడాన్ని స్థానికులు గమనించి పెద్దపెట్టున కేకలు వేశారు. అయితే పై అంతస్తులో ఉంటున్న ఇంటి యజమానికి విషయం తెలియకపోవడంతో స్థానికులు పాయకాపురం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. స్థానికుల కేకలతో నిద్రలేచిన గృహ యజమాని కిందకి వచ్చేలలోపు కిందపోర్షన్ వద్ద పార్కింగ్ చేసిన ఓ కారు, మోటారు సైకిల్ పూర్తిగా దగ్ధమైపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అదుపు చేశారు.



దగ్ధమైన భవనం, (ఇన్‌సెట్లో) ఎమ్మెల్యే ఉమా పరామర్శ

నేతల పరామర్శ

ప్రమాద ఘటనపై సమాచారం తెలుసుకున్నా ఎమ్మెల్యే బొండా ఉమా, మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత మల్లాది విష్ణు, వంగవీటి రాధాకృష్ణ బుధవారం భవన యజమానిని పరామర్శించారు.

కంకిపాడులో పట్టపగలే చోరీ

కంకిపాడు : మండల కేంద్రమైన కంకిపాడులో పట్టపగలే చోరీలు భయపెడుతున్నాయి...వరుస చోరీలతో బ్యాంక్ కాలనీలోని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బ్యాంక్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం ఓ ఉద్యోగిని ఇంట్లో దొంగతనం జరిగింది. కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో గంటా కృష్ణకుమారి అటండర్‌గా పని చేస్తుంది. ఈమె గంధం కిషోర్ అనే వ్యక్తి ఇంట్లో అద్దెకు ఉంటుంది. ఈమెకు ఇద్దరు కుమార్తెలు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం కుమార్తెలు కాలేజికి, కృష్ణకుమారి పంచాయతీకి వెళ్లి పోతారు. ఇంటి యజమాని కిషోర్ ఇంటికి తాళం వేసి ఉండటంతో గమనించిన దొంగలు కృష్ణ కుమారి ఇంటి తాళం పగల కొట్టి ఇంట్లో వెళ్లి బీరువాలోని ఆరున్న కాసుల బంగారు ఆపరణాలు (రెండు చైన్లు, ఒక నాన్‌తాడు, మూడు ఉంగరాలు), వెండ్డి పట్టాలు, రూ. 5 వేలు నగదు అపహరించుకుపోయారు.



చిందర వందరగా బీరువా

కారు ఢీకొని బాలుడికి గాయాలు

పాయకాపురం : కారు ఢీకొని బాలుడు తీవ్రగాయాల పాలైన సంఘటనపై పాయకాపురం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. కండ్రికకాలనీకి చెందిన ఎండీ రఫీ(9) స్థానిక బీవీ సుబ్బారెడ్డి స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం కాలనీలోని రామాలయం వద్ద రోడ్డు దాటుతుండగా కారు బాలుడిని ఢీకొంది. అతనికి గాయాలయ్యాయి.

చవితి పందిరి వద్ద జరిగిన ఘర్షణలో కేసు

వన్‌టౌన్ : వినాయక చవితి పందిరి వద్ద జరిగిన ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 11 మందిపై బుధవారం సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందితులను విచారిస్తున్నారు.

గొల్లపూడిలో విద్యుత్ కోత నేడు

గొల్లపూడి: గొల్లపూడిలోని వన్‌సెంటర్‌లో గురువారం విద్యుత్ తీగల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వన్‌సెంటర్ నుంచి పంచాయతీ కార్యాలయం రోడ్డు వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: అర్జున్‌రెడ్డి
నారాయణ : వివేకం

ముంపులోనే పొలాలు..పట్టించుకోని అధికారులు


గుర్రాలవాగులో ఏపుగా పెరిగి వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న జమ్ము

జి.కొండూరు: మండల పరిధిలోని తారకరామా ఎత్తిపోతల పథకం ఎడమ కాలువ ఎగువ భాగంలో వరి పొలాలు రెండు రోజుల నుంచి వరద ముంపులో నానుతున్నా తారకరామా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని కవులూరు గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు తొమ్మండ్రువాగు, గుర్రాలవాగులకు భారీగా వరద వచ్చింది. ఈ రెండు వాగుల్లో నుంచి వరద బయటకు పోయేందుకు వీలు లేకుండా జమ్ము విపరీతంగా పెరిగింది. దీంతో వరద సవ్యంగా బయటకు పోకుండా పంట పొలాలను ముంచెత్తుందని రైతులు వాపోతున్నారు. వేసవిలో కాలువలను బాగు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యహరించడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. సకాలంలో అధికారులు స్పందిస్తే పంటలు ముంపు బారిన పడేవికావని రైతులు వాపోతున్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు


రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ సుధారాణి

జి.కొండూరు: రైతుల భూ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామ సభలు దోహద పడతాయని తహసీల్దార్ కె.సుధారాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని కందులపాడు, చేగిరెడ్డిపాడు గ్రామాల్లో బుధవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మంది రైతులు పలు భూసమస్యలపై అర్జీలు అందజేశారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అధికారులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మందా రమేష్, మాజీ సర్పంచ్ ఆలూరి రాజబాబు, వీఆర్వో శివాజీ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా..కృష్ణా నీరు

● పట్టించుకోని అధికారులు

కె.తాడేపల్లి(విజయవాడ రూరల్): పైప్‌లైన్ లీక్ కావడంతో విజయవాడ నుంచి నూజివీడుకు వెళ్లే కృష్ణానీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోన్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూజివీడు ప్రాంతానికి కృష్ణానీటిని గొల్లపూడి-జక్కంపూడి మీదుగా కె.తాడేపల్లి, వెలగలేరు మీదుగా నూజివీడుకు సరఫరా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజిని నివారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కె.తాడేపల్లిలో పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

మైలవరం: గణపతి నవరాత్రుల్లో భాగంగా మైలవరంలో కొలువైయున్న విఘ్నేశ్వరులకు స్థానికులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. మరోవైపు నిమజ్జనానికి విగ్రహాలను తరలిస్తున్నారు. నాలుగు రోజులుగా పెద్ద, చిన్న వినాయక విగ్రహాలను నిమజ్జనానికి ఊరేగింపుతో తరలిస్తున్నారు.

కొండపల్లి(ఇబ్రహీంపట్నం)లో మండల పరిధిలో వినాయక చవితి వేడుకలు బుధవారం పలుచోట్ల ముగిశాయి. వినాయక విగ్రహాలను నదిలో నిమజ్జనంనకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొండపల్లి శ్రామికనగర్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు జంపాల సీతారామయ్య, వడ్డెర సంఘం నాయకులు కుంచం శ్రీరాములు, వేముల శ్రీనివాసరావు, పల్లెపు కనకయ్య శ్రామిక నగర్ యూత్ సభ్యులు బి.ఏడుకొండలు, రోహిత్, దుర్గారావు, కుమార్, దుర్గా తదితరులు పాల్గొన్నారు. కొండపల్లి ఎస్టీ కాలనీలో వినాయక చవితి వేడుకలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బొర్రా కిరణ్, మాజీ సర్పంచ్ కాండ్రకొండ గురవయ్య, వార్డు సభ్యుడు రాము పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రులు సందర్భంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మిట్టగూడెం సెంటర్, రెడ్డిగూడెంలోని కుమ్మరికాలనీలో కుమ్మరి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు ప్రారంభించారు. మద్దులపర్వ, రెడ్డిగూడెం కుమ్మరికాలనీ, ముదిరాజుల కాలనీలో, రెడ్డిబజారు, కూనపరాజుపర్వ వడ్డేరపల్లిలో గణనాథులను భారీ ఊరేగింపుతో సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, కుప్పిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొల్లపూడిలో స్థానిక లైబ్రరీవీధిలోని గణేష్‌సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి పూజా కార్యక్రమాలు కొద్దిరోజులుగా జరుగుతున్నాయి. వడ్లమూడి పద్మశేఖర్ దంపతులు బుధవారం సుదర్శన హోమం పూజలు నిర్వహించారు. లడ్డూ వేలంపాటలో అబ్బూరి శ్రీనివాస్ రూ.43,500కు చేజిక్కించుకున్నారు. సాయంత్రం గణనాధుని నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

గొల్లపూడిలోని ఆంధ్రాహాస్పటల్ ఎదురుగా ఉన్న వెంకటనోవాస్‌సెలైట్ అపార్ట్‌మెంట్‌లో మట్టివినాయకుని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించామని ప్రముఖ వ్యాపారి ఆల్లా అనీల్ తెలిపారు. బుధవారం సాయంత్రం అపార్ట్‌మెంట్‌లో మట్టి వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించానున్నారు. కార్యక్రమంలో వి.సుకుమార్, సచ్చున్, సుబ్రమణ్యం, కాంతారావు, మురళీ, అయ్యప్ప, మహిళలు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం ఎస్టీ కాలనీలో ముగిసిన చవితి వేడుకల్లో బొర్రా కిరణ్ తదితరులు


గొల్లపూడిలో.. సుదర్శన హోమం

చదరంగ పోటీలు 3 నుంచి

ఇబ్రహీంపట్నం: స్థానిక డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో సెప్టెంబర్ 3వ తేదీ నుంచి మండల స్థాయి చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు దాదా సాహెబ్ చర్చి ఇన్‌స్టిట్యూట్ కోచ్ ఫారూక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అన్ని పాఠశాలల బాల బాలికలు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9848086695లో సంప్రదించాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జి.కొండూరు: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కను నాటడంతో పాటు దానిని సంరక్షించాలని కుంటముక్కల తూర్పు చెరువు నీటి సంఘం అధ్యక్షుడు సుకవాసి శ్రీహరి పేర్కొన్నారు. వనం-మనంలో భాగంగా కుంటముక్కల గ్రామంలో బుధవారం సర్పంచ్ యర్రగుంట భారతితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో మొక్కలను అందిస్తుందని వాటిని సకాలంలో నాటి రక్షిస్తే మంచి ఫలసాయంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు.

టీడీపీ గ్రామ కమిటీలకు శిక్షణా తరగతులు

విజయవాడ రూరల్: టీడీపీ గ్రామ కమిటీలకు ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో శిక్షణా తరగతులు తణుకులో జరగనున్నాయని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రంగినేని నరేంద్రబాబు తెలిపారు. ఆయా తేదీల్లో జరిగే తరగతులకు కె.తాడేపల్లి, పైడూరుపాడు, గొల్లపూడి గ్రామ కమిటీలు విధిగా వెళ్లాలని ఆయన సూచించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, నీటి సంఘాల సభ్యులు కూడా తరగతులకు వెళ్లనున్నారని తెలిపారు.

స్వచ్ఛంద సేవకులను గుర్తించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోయ సుధ

మైలవరం: ప్రజలకు వివిధ సేవలందించే స్వచ్ఛంద సేవకులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని సౌత్ ఇండియా ప్రభుత్వేతర సేవాసంస్థల జిల్లా జనరల్ సెక్రటరీ కోయ సుధ కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కె.వి శివయ్యకు బుధవారం సుధ వినతిపత్రం అందజేశారు. మండలస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల్ని భాగస్వాములను చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా కార్యకర్తలకు బస్సు, రైలు ప్రయాణంలో రాయితీ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

రెడ్డిగూడెం: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యులు చేయాలంటూ తహసీల్దార్ జి.శివకుమార్‌కు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ ద్వారా కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన నిత్యావసర వస్తువులను అందజేస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రచారం నిర్వహిస్తున్నామ న్నారు. స్వచ్ఛందంగా చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి బస్సు, రైళ్ల ప్రయాణాల్లో రాయితీలు ఇవ్వాలని, డివిజన్ స్థాయిలో స్వచ్ఛంద సంస్థలకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, నివేశన స్థలాలు, ఫీజు రాయితీ ఇవ్వాలంటూ వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.

సాయిపురం కాలనీలో రోడ్డు పరిశీలన

గొల్లపూడి: స్థానిక సాయిపురం కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్డును ఉపసర్పంచ్ చిగురుపాటి నాగరాజు, ఈవో జి.శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజులు మాట్లాడుతూ కాలనీలో చాలా వరకు సీసీ రోడ్డు నిర్మాణం జరిగిందని, చివరన ఉన్న కొన్ని రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. సీసీ రోడ్లు వల్ల పక్క రోడ్లు పల్లం అయ్యి నీళ్లు నిలుస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. పల్లంగా ఉన్న రోడ్లను మెరక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు జికె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

మైలవరం: స్థానిక బాలయోగినగర్‌లో చంద్రన్న బీమా నగదు రూ.5 వేలును గ్రంధంసిరి జమలయ్య భార్య సత్యవతికి బుధవారం అందజేశారు. జమలయ్య ఇటీవల మృతిచెందారు. బీమా కింద రావాల్సిన మిగతా రూ.25వేలు త్వరలో అందజేస్తామని బీమా మిత్ర సభ్యురాలు ఎర్రమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మహంకాళి తులసి, వార్డు సభ్యురాలు సగ్గుర్తి గ్రేసమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల రాధ, బాలకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన వరి నాట్లు

- జి.కొండూరులో వెయ్యి ఎకరాల్లో పెరిగిన విస్తీర్ణం
- గోదావరి జలాలు చెరువులకు మళ్లింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



వెల్లటూరు బందు చెరువు కింద పూర్తయిన వరి నాట్లు

జి.కొండూరు: మండలంలో వరి నాట్లు పూర్తయ్యాయి. సుమారు 2200 హెక్టార్లలో పూర్తయిన వరి నాట్లకు వ్యవసాయశాఖ అధికారులు ఈపాటికే ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి చేశారు. గత ఏడాది 1600 హెక్టార్లలో వరి నాట్లు పడగా, ఈ ఏడాది మరో వెయ్యి ఎకరాల్లో వరి నాట్లు వేశారు. వాణిజ్య పంటలు సాగు చేసి నష్టపోయే కంటే పుష్కలంగా గోదావరి జలాలు లభిస్తుండటంతో వరి సాగు చేస్తే మంచిదనే అభిప్రాయంతో రైతులు ఈ ఏడాది మాగాణి సాగుపై దృష్టి సారించారు. కవులూరు, వెలగలేరు తదితర గ్రామాల్లో గత ఏడాది మిర్చి, పత్తి సాగు చేసిన పొలాల్లో సైతం ఈ ఏడాది వరి సాగు చేశారు.

వెలగలేరు వద్ద పోలవరం కుడికాలువపై పంపుహౌస్ నిర్మించి పైపులైన్ వేసి గత ఏడాది నుంచి బందు చెరువుకు సాగునీరు అందిస్తున్నారు. ఈ ఏడాది తొలకరిలోనే చెరువుకు గోదావరి జలాలు రావడంతో రైతులు ఈ చెరువు కింద నాట్లు పూర్తి చేశారు.

తొమ్మిది చెరువులకు గోదావరి జలాలు

మండల పరిధిలోని జి.కొండూరు, ఆత్కూరు, పినపాక, కవులూరు, వెలగలేరు, కందులపాడు, వెల్లటూరు, హెచ్.ముత్యాలంపాడు, నర్సాయిగూడెం చెరువులకు గోదావరి జలాలు వస్తున్నాయి. దీంతో ఆయా చెరువుల కింద ఆయకట్టు రైతులు వరి సాగు చేస్తున్నారు.



గోదావరి జలాలతో కళకళ్లాడుతున్న కందులపాడు వీరయ్య చెరువు

నాట్లు వేసి మూడేళ్లయింది



వెల్లటూరు బందు చెరువు కింద నాట్లు వేసి మూడేళ్లయ్యింది. మంత్రి ఉమా కృషితో బందు చెరువుకు గోదావరి జలాలు వస్తున్నాయి. వరి నాట్లు పడటంతో రైతులు సంతోషంగా ఉన్నారు. మా సాగునీటి ఇబ్బందిని తొలగించిన మంత్రి ఉమాకు కృతజ్ఞతలు

- మందపాటి అర్జునరావు, వెల్లటూరు బందు చెరువు నీటి సంఘం అధ్యక్షుడు

మంత్రి ఉమా మూడు మోటార్లు ఇచ్చారు



ఊర చెరువు కింద వరి సాగు ప్రతి ఏడాది ప్రశ్నార్థకంగా ఉండేది. గోదావరి జలాలను చెరువుకు మళ్లించుకునేందుకు మంత్రి మూడు మోటార్లను అందజేశారు. వాటి సాయంతో నాట్లు పూర్తి చేసుకోగలిగాం. చెరువును నింపుకోగలిగాం. మంత్రి ఉమాకు అభినందనలు.

- చల్లా కృష్ణారావు, హెచ్.ముత్యాలంపాడు రైతు

సాగునీటికి కొదవ లేదు



తారకరామా ఎత్తిపోతల పథకం కాలువల్లో పూడిక తీయించి కాలువల ద్వారా చెరువులకు సాగునీరు అందిస్తున్నాం. రైతులకు సాగునీరు కొరత లేకుండా చూస్తున్నాం. మండలంలోని సుమారు తొమ్మిది చెరువులకు సమృద్ధిగా అందుతోంది.

- పంటాపంచల నరసింహారావు టీడీపీ జి.కొండూరు గ్రామ కార్యదర్శి

ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా



కార్యదర్శి శివాజీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంసీపీఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పార్టీ గ్రామ నాయకులు బసవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి గొల్లపూడి ప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి గెలిచిన తరువాత వాటిని పాలకులు తుంగలో తొక్కారన్నారు. ఇంటింటికి తాగునీటి కుళాయి ఇస్తామని మాట ఇచ్చి మరిచారన్నారు. శివారు ప్రాంతాలైన శ్రామికనగర్, పుట్టలమ్మగట్టు ప్రాంతాల్లో తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెయినేజీ వ్యవస్థలు అధ్వానంగా ఉండటంతో మురుగు నీరు నిలిచి ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య మెరుగుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కార్యదర్శి శివాజీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉయ్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ రథానికి ఘనస్వాగతం

మైలవరం: ద్వారకా తిరుమల దేవస్థానం వేంకటేశ్వరస్వామి ప్రచార రథానికి స్థానికులు బుధవారం రాత్రి ఘనస్వాగతం పలికారు. ద్వారకా తిరుమల దత్తత దేవాలయం స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పట్టణ పొలిమేర నుంచి స్వామి ప్రచారరథాన్ని ఆలయ ప్రాంగణం వరకూ తోడ్కొని వచ్చారు. ముందుగా స్వామి రథాన్ని గ్రామోత్సవం గావించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, స్థానికులు స్వామిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం 9గంటలకు ఎస్‌వీఎస్ కల్యాణ మండపంలో కల్యాణం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఎస్‌వీఎస్ నివృత్‌రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రథానికి స్వాగతం పలుకుతున్న ఆలయ ధర్మకర్త నివృత్‌రావు తదితరులు

సీసీ రోడ్డు వేశారు.. అప్రోచ్ రోడ్డులు మరిచారు

జి.కొండూరు: మండలంలోని కొత్త కవులూరు గ్రామంలో గత మే నెలలో అప్మెల్ వారు రూ.8.7 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఆ రోడ్డుకు ఇరువైపులా బెరమ్స్ పోయలేదు. అంతేకాక ఈ రోడ్డును క్రాస్ చేస్తూ మూడు, నాలుగు రోడ్లు ఉన్నాయి. సిమెంట్ రోడ్డు పోయడంతో మిగిలిన రోడ్లు పల్లంగా మారాయి. దీంతో పల్లంగా ఉన్న రోడ్లపై నుంచి వాహనాలను సిమెంట్ రోడ్డుపైకి ఎక్కించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సిమెంట్ ఉండి ఉపయోగం లేకుండా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కరించాలంటూ పంచాయతీ అధికారులను కోరినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లంగా ఉన్న రోడ్లపై నుంచి సిమెంట్ రోడ్డు ఎక్కేందుకు కనీసం గ్రావెల్ వేయించాలని పలువురు కోరుతున్నారు.

చాలా ఇబ్బందిగా ఉంది



పల్లంగా ఉన్న రోడ్డు మీద నుంచి సిమెంట్ రోడ్డుపైకి ఎక్కేందుకు చాలా ఇబ్బందిగా ఉంది. ముసల, ముతక ఇంకా ఇబ్బంది పడుతున్నాం. అనేక మార్లు పంచాయతీ వారికి చెప్పినా పట్టించుకోవడం లేదు. రేపు గణపతిని గ్రామోత్సవం చేయాలన్నా అన్ని వీధులు తిప్పే పరిస్థితి లేదు.

- కోడె రత్తమ్మ, స్థానికురాలు



సిమెంట్ రోడ్డుపైకి ఎక్కించేందుకు ఇబ్బంది పడుతున్న వాహన చోదకుడు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యుడు నాగేశ్వరరావు మృతి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యుడు నండ్రు నాగేశ్వరరావు(60) బుధవారం మృతి చెందారు. కొండపల్లి ఏబీఎం పేటకు చెందిన నండ్రు నాగేశ్వరరావు పార్టీలో సభ్యుడిగా ఆ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయన మృతదేహాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బొర్రా కిరణ్, డీసీసీ ఉపాధ్యక్షుడు పోతురాజు ఏసుదాసు సందర్శించి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

మైలవరం: మండల పరిధిలోని పుల్లూరు వద్ద బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. పుల్లూరుకు చెందిన తమ్మిశెట్టి మాసియా బైక్‌పై జాతీయ రహదారి ఎక్కుతుండగా భద్రాచలం వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. మాసియ్యకు తలపై, కాళ్లకు దెబ్బలు తగిలాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

పారిశుధ్య పనులు ముమ్మరం

మైలవరం: పట్టణ పరిధిలోని బాలయోగినగర్, సూరిబాబుపేట, శుద్దిపేట ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. రోజుకొక ప్రాంతంలో పారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ కృష్ణవేణి తెలిపారు.

చలో.. సింగపూర్..!



- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు
- స్కూట్ ఎయిర్‌వేస్ ఆసక్తి
- సీఎంవో కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం
- అరబ్ ఎమిరేట్స్‌కు విమాన సర్వీసు
- కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చలు
- ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా కాలుమోపనున్న సర్వీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో ఒకవైపు అంతర్జాతీయ టెర్మినల్ బిల్డింగ్ ముస్తాబవుతుంటే .. మరోవైపు అంతర్జాతీయ విమాన సర్వీసులకు మార్గం సుగమం అవుతోంది. అంతర్జాతీయ హోదా వచ్చిన తర్వాత విదేశాలకు విమాన సర్వీసులు తిరగటానికి అవసరమైన కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ శాఖల ఏర్పాటుకు చకచకా పనులు జరుగుతుండగా, విదేశాలకు విమాన సర్వీసులు తిప్పటానికి సింగపూర్, గల్ఫ్ దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. సింగపూర్‌కు చెందిన ప్రైవేటు విమానయాన సంస్థ 'స్కూట్ ఎయిర్‌వేస్' నేరుగా విజయవాడకు సర్వీసు నడపటానికి రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు గతంలో సింగపూర్ వెళ్లినపుడు అక్కడి నుంచి విమాన సర్వీసులు నడపటానికి ఉన్న అవకాశాల మీద చర్చించారు. సింగపూర్‌లో ఉన్న స్థానిక విమానయాన సంస్థలకు ఏపీలోని నూతన రాజధానిలోని విజయవాడ విమానాశ్రయానికి ఉన్న వనరులు, అవకాశాలకు సంబంధించి సమాచారాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ సంస్థ తాజాగా సర్వీసును నడపటానికి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తోంది. సీఎంవో కార్యాలయ స్థాయిలో ప్రస్తుతం ఈ విమాన సర్వీసు రాకకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తర ప్రక్రియ జరుగుతోంది. ఇంకా విజయవాడ ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులతో ఈ సంస్థ సంప్రదింపులు జరపలేదు. త్వరలోనే ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లతో సంప్రదింపులు చేయనున్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు అధికారులతో కూడా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడు సమావేశమయ్యేది వివరాలు తెలియాల్సివుంది. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్కూట్ ఎయిర్‌వేస్ సంప్రదింపులు జరపటానికి మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఇప్పటికప్పుడు విమాన సర్వీసు నడిపితే ప్రయాణికులు ఆస్థాయిలో లేకపోతే నష్టపోతామన్న భావనతో ప్రభుత్వం నుంచి తగిన గ్యారంటీని ఈ సంస్థ కోరుతున్నట్టు సమాచారం. ప్రాంతీయ కనెక్టివిటీలో భాగంగా తిరుపతి, కడప, హైదరాబాద్‌లకు సర్వీసులు నడుపుతున్న దేశీయ విమానయాన సంస్థ ట్రూజెట్‌కు రాష్ట్రప్రభుత్వం మినిమం గ్యారంటీ ఇస్తోంది. ఆ స్థాయిలో సీట్లు బుక్ కాకపోతే గ్యారంటీ ఇచ్చిన సీట్ల వరకు తిరిగి ఆ సంస్థకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తోంది. ఇదే తరహాలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ ప్రభుత్వ స్థాయిలో ఉండటం వల్ల ఇంకా ఒక కొలిక్కి రాలేదు. త్వరలోనే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గల్ఫ్‌దేశమైన అరబ్ ఎమిరేట్స్‌కు కూడా విమాన సర్వీసు నడటానికి మార్గం సుగమం అవుతోంది. కేంద్రప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు జరుగుతున్నాయి. అరబ్ ఎమిరేట్స్‌తో కేంద్రప్రభుత్వ ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా ఆ దేశానికి సంస్థ ఆసక్తి చూపిస్తోంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ప్రత్యేకంగా తీసుకుని అరబ్ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటు సింగపూర్, అటు అరబ్ ఎమిరేట్స్‌కు విమానాలు ఏకకాలంలో ప్రారంభమైతే.. దక్షిణ, తూర్పు ఆసియా దేశాలకు విమానాలు నడుస్తున్నట్టు అవుతుంది.

చెన్నైకు ఎయిర్ ఇండియా విమానం

ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకు నూతన సర్వీసును సెప్టెంబర్ నుంచి ప్రారంభించబోతోంది. ఇప్పటి వరకు ఉదయం, సాయంత్రాలలోనే చెన్నైకు విజయవాడ నుంచి విమానాలు ఉన్నాయి. ఎయిర్ ఇండియా సర్వీసుతో మధ్యాహ్నం కూడా ఎయిర్‌పోర్టు నుంచి సర్వీసు ప్రారంభం అవుతుంది. చెన్నై నుంచి ఉదయం 10.55 గంటలకు విజయవాడ బయలు దేరుతుంది. విజయవాడకు మధ్యాహ్నం 12.25 కల్లా చేరుకుంటుంది. తిరిగి ఇక్కడి నుంచి 12.35కు సర్వీసు బయలు దేరుతుంది. చెన్నైకు 1.55 కల్లా చేరుకుంటుంది. ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుస్తుంది.



గన్నవరం విమానాశ్రయంలో అంతర్జాతీయ టర్మినల్ భవనం

రాజధానిలో కేటుగాడు!

- సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిలువుదోపిడీ
- ఆటోడ్రైవర్ల పిల్లలే టార్గెట్
- రూ. లక్షల్లో కాజేసి ఉడాయింపు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కేటుగాడి వయసు 30 నుంచి 35 సంవత్సరాల మధ్యన ఉంటుంది. జిల్లాలో ఒక సీనియర్ ప్రజాప్రతినిధికి అనుచరుడిగా చెప్పుకొంటూ సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు వలవేసి జిల్లా కేంద్రంలో అందినకాడికి దండుకొంటున్నాడు. అనుమానం రాకుండా ఉండేందుకు ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్లు కూడా ఇస్తున్నాడు. ఎన్నిరోజులైనా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తాము మోసపోయామని గుర్తిస్తున్న బాధితులు లబోదిబోమంటున్నారు. ఆటోడ్రైవర్లను, వారి పిల్లలను టార్గెట్‌గా చేసుకొని ఈ మోసకారి నైసుగా దోచేస్తున్నాడు.

ఆటోలు నడుపుకొంటూ జీవనం సాగించే 40 నుంచి 50 ఏళ్ల వయసున్న డ్రైవర్లకు ఈ మోసగాడు వల విసురుతున్నాడు. ఆటో ఎక్కి ఫోన్‌లో డ్రైవర్‌కు వినిపించేలా వేరొకరితో సంభాషిస్తున్నట్లు నటిస్తాడు. ఆ సంభాషణలో ప్రధానంగా రైల్వే, సచివాలయంలో ఉద్యోగాలు ఉన్నాయని పదేపదే ఉచ్చరిస్తాడు. తనకు ఎలాంటి నగదు ఇవ్వాల్సిన పని లేదని, సంబంధిత మేనేజర్‌కు కొంతమొత్తం ముట్టజెబితే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం మీ పిల్లాడి సొంతం అని నమ్మిస్తున్నాడు. తొలుత రైల్వేలో ఉద్యోగం ఉందని చెబుతాడు. ఆ ఉద్యోగానికి రూ. 10లక్షల వరకు ఖర్చు అవుతుందని, అయితే జీతం స్టార్టింగే నెలకు రూ. 50వేల పైగా ఉంటుందని పేర్కొంటాడు. తాము అంత పెట్టలేమన్న వాళ్లతో సచివాలయంలో టెండర్స్ ఆఫీసులో మేనేజర్ కింద అసిస్టెంట్ పోస్టు ఉన్నదని, దానికి నెలకు రూ.18,500 జీతం వస్తుందని నమ్మబలుకుతాడు. ఇందుకు రూ.లక్ష వరకు తనకు ఇస్తే సరిపోతుందని చెబుతుండటంతో ఆటోడ్రైవర్లు నమ్ముతున్నారు. తాము పడుతున్న కష్టం తమ పిల్లలు పడకూడదన్న ఉద్దేశంతో ఆ కేటుగాడికి రెండు, మూడు దఫాలుగా డబ్బులు చెల్లించారు. పిల్లాడి విద్యార్హతల సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. తీరా ఆ కేటుగాడు అందినకాడికి నగదు లాగేసుకొని ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేస్తున్నాడు.

తన పేరు బాలుకుమార్ చౌదరిగా ఆ కేటుగాడు పరిచయం చేసుకుంటాడు. తాను ఫలాన అధికార పార్టీ ప్రజాప్రతినిధికి పర్సనల్ అని నమ్మిస్తాడు. నాయకులతో దిగిన ఫొటోలు చూపిస్తుండటంతో అమాయక నిరుద్యోగులు, ఆటోడ్రైవర్లు అతని మాటలు నమ్మి వలలో చిక్కుకొంటున్నారు. కొరిటెపాడు ప్రాంతానికి చెందిన ఒక ఆటోడ్రైవర్ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని ఇప్పటివరకు నాలుగు దఫాలుగా రూ. 70వేలు కాజేశాడు. రెండు రోజుల క్రితం ఆ ఆటోడ్రైవర్ ఎలాగొలా ఆ కేటుగాడిని పట్టుకొని గట్టిగా నిలదీయడంతో మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తానని చెప్పి ఏటీఎం కార్డు నెంబర్ అడిగాడు. మాయమాటలు చెప్పి సీవీవీ నెంబర్ కూడా తెలుసుకొని బ్యాంకు అకౌంట్‌లో ఉన్న నగదు మొత్తాన్ని లాగేశాడు. ఈ మోసగాడి ఫోన్ నెంబర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అకౌంట్ నెంబర్ బాధితుల వద్ద ఉండటంతో వాటి ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సంసిద్ధమయ్యారు.

రాష్ట్రానికి పేరుతెస్తా

● ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖ

ఎయిర్‌పోర్టు(గన్నవరం): అర్జున్ అవార్డు సాధించటం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా చాటుతానని ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతిసురేఖ అన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డు అందుకున్న అనంతరం ఆమె బుధవారం సొంతగడ్డపై కాలుమోపారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడారు. తన విజయానికి తల్లిదండ్రులు, అసోసియేషన్ కారణమన్నారు. వారు ఎంతో సహకారం అందించారని చెప్పారు. అర్జున్ అవార్డు తనకు వచ్చినట్లు కాదని రాష్ట్రానికి వచ్చినట్లు భావించాలని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలిపారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ క్రీడాకారులను సీఎం చంద్రబాబునాయుడు ప్రోత్సాహిస్తున్నారని చెప్పారు. చిన్న వయసులో జ్యోతిసురేఖ అర్జున్ అవార్డు సాధించటం గొప్ప విషయమన్నారు. గురువారం సీఎం అపాయింట్‌మెంట్ ఇచ్చారని ఘనంగా సత్కారం చేస్తామని చెప్పారు. సచివాలయంలో ఉన్నత ఉద్యోగం జ్యోతి సురేఖకు ఇవ్వాలని భావిస్తున్నామన్నారు.

● ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఆర్చరీలో అర్జన్ అవార్డు సాధించి తొలి సారిగా నగరానికి విచ్చేసిన జ్యోతి సురేఖకు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి ఎయిరిండియా విమానంలో ఉదయం 8.30 గంటలకు ఇక్కడికి విచ్చేశారు.

ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు హరిబుల్ ఖాన్, హరికిషోర్, కమలేష్, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, కేఎల్‌యూ విద్యార్థులు పూలమాలలతో, దుశ్శాలువాలతో స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

కేఎల్‌యూ సహకారం మరువలేనిది

తాడేపల్లి: విలువిద్యలో అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతోపాటు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు సాధించే స్థాయికి చేరుకోవడానికి కేఎల్ యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని కేఎల్‌యూ విద్యార్థిని వెన్నం జ్యోతి సురేఖ అన్నారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకుని బుధవారం కేఎల్‌యూకి వచ్చిన జ్యోతిసురేఖకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడా పరికరాల సామగ్రి కొనుగోలుకు కేఎల్ యూనివర్సిటీ ఎంతగానో సహకరించిందన్నారు. అర్జున అవార్డు తో తాను సాధించిన విజయాలకు గుర్తింపు లభించినట్లయిందన్నారు. కేఎల్‌యూ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిష్టాత్మక అర్జున అవార్డును జ్యోతిసురేఖ అందుకోవడం తమ యూనివర్సిటీకేకాక రాష్ట్రానికి, దేశానికి కూడా గర్వకారణమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను కేఎల్‌యూ ప్రోత్సహిస్తుందని, వారి అర్హతలను బట్టి వివిధ కోర్సుల్లో ఫీజు రాయితీలతో ప్రవేశాలను కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో కేఎల్‌యూ వైస్‌చాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్, క్రీడా విభాగాధిపతి కమలేష్, జ్యోతి సురేఖ తండ్రి సురేంద్ర తదితరులు జ్యోతి సురేఖను అభినందించారు. తొలుత గన్నవరం విమానాశ్రయం వద్ద జ్యోతి సురేఖకు కేఎల్‌యూ విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.


అర్జున అవార్డును కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణకు చూపుతున్న జ్యోతిసురేఖ, చిత్రంలో ఎల్ఎస్ఎస్ రెడ్డి, రాజాహరీన్

‘సమైక్య’ సెలవులు మంజూరు చేయాలి: ఎన్ఎంయూ

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

సమైక్యాంధ్ర ఉద్యమంలో భాగంగా 60 రోజులపాటు సమ్మె చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని యాజమాన్యాన్ని గుర్తింపు యూనియన్ ఎన్ఎంయూ కోరింది. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో ఎండీ మాలకొండయ్యతో ఎన్ఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ రమణారెడ్డి, తోట వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు భేటీ అయ్యారు. గత రెండేళ్లుగా తాము పలుమార్లు చేసిన వినతులు ఫలించి ప్రభుత్వం ఇటీవలే దీనిపై ఆదేశాలిచ్చిందని గుర్తు చేశారు. ఆ ఆదేశాలను అమలు చేస్తూ ఆదేశాలివ్వాలని వారు ఎండీకి విజ్ఞప్తి చేశారు.

అగ్రి డిప్లమో కోర్సుల్లో 750సీట్లు భర్తీ

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో వ్యవసాయ డిప్లమో కోర్సులకు రెండో విడత కౌన్సెలింగ్ లాంలో కొనసాగుతోంది. బుధవారం నాటికి 750సీట్లను భర్తీ చేశారు. మరో 150 సీట్లకు కౌన్సెలింగ్ జరగాల్సి ఉందని వర్సిటీ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్‌కుమార్‌బాబు చెప్పారు.

పది శాతం ఫిక్స్

● ఉద్యానశాఖకు మామూళ్ల మరక

● సర్వీస్‌లో నాలుగైదుసార్లు జయచంద్రారెడ్డి సస్పెన్షన్

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)


సస్పెండ్ అయిన డీడీ జయ చంద్రారెడ్డి

ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు పెద్దమొత్తంలో సబ్సిడీలు ఇస్తుండగా ఆ శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులు మామూళ్లను పిండుకుంటున్నారు. పది శాతం కమీషన్ ఇస్తేనే ఇక్కడ ఫైల్ కదులుతుంది. లేదంటే కొర్రీలే. రూ.లక్షల్లో సబ్సిడీ వస్తుంది. దానిలో పది శాతం ఇవ్వడానికి నష్టం ఏమిటి అంటూ బెదిరించి మరీ రైతులను పీక్కు తింటున్నారు. తాజాగా డీడీ జయచంద్రారెడ్డి వాయిస్‌ను రికార్డు చేసి మరీ రైతులు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో మామూళ్ల వ్యవహారం వెలుగుచూసింది. జయచంద్రారెడ్డి సర్వీస్‌లో చేరిన తరువాత ఇప్పటి వరకు నాలుగైదు సార్లు సస్పెండ్ అయినట్లు తెలిసింది.

పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకం

ఉద్యానవన శాఖలో పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకంగా ఉన్నాయి. పాలీ హౌస్‌కు రూ.18 - 36 లక్షల వరకు ఖర్చు అవుతుంది. దీనిలో రైతుకు 50 శాతం రూ.9 - 18 లక్షలు సబ్సిడీగా ఇస్తారు. ఎకరం విస్తీర్ణంలో పాలీ హౌస్ ఏర్పాటు చేస్తే సుమారు 15 - 20 ఏళ్ల వరకు ఇబ్బందులు ఉండవు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణంను తగ్గించి ఉద్యాన పంటలను పెంచాలని ప్రతిపాదించింది. రైతులు వాణిజ్య పంటల మోజులో సంప్రదాయ పంటలను విస్మరిస్తున్నారు. పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చి రైతులను ఉద్యాన పంటల వైపు మరల్చడానికి ఈ పథకాలను ప్రవేశపెట్టారు. పాలీ హౌస్, షేడ్ నెట్, యంత్ర పరికరాలకు రైతుల నుంచి దరఖాస్తులు వచ్చిన వెంటనే పది శాతం కమీషన్ తేలితేనే ఆ ఫైల్ ముందుకు కదులుతుంది. క్షేత్ర స్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పది శాతం పూర్తి చేయకపోతే వారిపై వేధింపులు తప్పడం లేదు.

పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలి

జిల్లాలో ఉద్యానవన శాఖ పరిధిలో వివిధ సబ్సిడీ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ కోనా శశిధర్ బుధవారం రాత్రి ఆదేశించారు. ఇన్‌చార్జ్ డీడీగా ఉనీఓంనీ నీడీ పద్మావతిని నియమించారు. ఆమె గతంలో ఈ శాఖలో ఏడీగా పని చేశారు. పద్మావతి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

నేడు కేఎల్‌యూకు సీఎం రాక

తాడేపల్లి: వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న సదస్సు ముగింపు కార్యక్రమానికి గురువారం ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఉదయం 9-30 గంటలకు సీఎం కేఎల్ యూనివర్సిటీకి విచ్చేస్తారని యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం వినూత్న ఆలోచనలతో మారుమూల గ్రామీణ ప్రాంతాలను శక్తిమంతం చేసే లక్ష్యంతో కేఎల్‌యూలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, కేఎల్ యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆచార్యులు, ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరమ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ సాల్మన్ డార్విన్, వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారు. ఈ సందర్భంగా బుధవారం బందోబస్తు ఏర్పాట్లను అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు, పలువురు పోలీసు అధికారులు నార్త్ జోన్ డీఎస్పీ రామాంజనేయులు, సీఐ మధుసూదనరావు, ఎస్ఐ ప్రతాప్ తదితరులు పర్యవేక్షించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు, తాడేపల్లి తహసీల్దారు పద్మనాభుడు... కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, ఇతర అధ్యాపకులతో సీఎం కార్యక్రమం విషయమై ఏర్పాట్లను పర్యవేక్షించారు.


బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు

స్వచ్ఛందంగా భూములిచ్చాం

● రాజధాని అభివృద్ధి శరవేగంగా జరగాలి

● ప్రపంచబ్యాంక్ ప్రతినిధులకు రైతుల విన్నపం

తుళ్ళూరు: రాజధానికి స్వచ్ఛందంగా భూములిచ్చామని, అభివృద్ధి శరవేగంగా జరగాలని బుధవారం సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో వెంకటపాలెం రైతులు కోరారు. వరద నియంత్రణ చర్యలు, అమరావతి రాజధాని నగరంలో ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహకారంతో, రోడ్లు వరద నియంత్రణ ప్రాజెక్టు అమలు చర్యలు వల్ల ప్రభావితమయ్యే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు సూచనలు, సలహాలు స్వీకరణకు సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో రెండు రోజులు వర్క్‌షాపులు నిర్వహించారు. బుధవారం వెంకటపాలెంలో నిర్వహించిన వర్క్‌షాపులో రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రపంచబ్యాంక్ నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. సీఆర్‌డీఏలో రైతులకు ఎక్కువ ప్రాతినిధ్యం కలగాలనే భావన రైతుల నుంచి వినిపించింది. సిటిజన్ కమిటీలో రైతులకు అగ్రపీఠం వేయాలనే వినతులు వచ్చాయి. గ్రామ కంఠాల సమస్యలు పరిష్కారించాలని సూచించారు. రోడ్ల వల్ల ప్రభావితమయ్యే వారికి వెంటనే న్యాయం చేయాలని సూచించారు. రాజధానిలో రోడ్ల నిర్మాణం, పర్యావరణ ప్రభావ అంచనా- పర్యావరణ నిర్వాహక ప్రణాళిక, వరద నియంత్రణ పనుల ప్రభావిత పునరావాస పాలసీల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఆయా అంశాలను తెలుగులో ముద్రించి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు నలుగురు, సీఆర్‌డీఏ లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు, స్ట్రాటజీ డైరెక్టర్ జీఎస్ఆర్కే శాస్త్రి, కాంపిటెంటు అథారిటీలు పాల్గొన్నారు.


వెంకటపాలెం వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న స్ట్రాటజీ డైరెక్టర్ శాస్త్రి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ చంద్రుడు, సబ్‌కలెక్టర్ హరీష్

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్ఏ కమిషనర్ అనీల్ చంద్ర పునీత

విజయవాడ: నిరుపేద ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియ వేగవంతం చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అనీల్ చంద్ర పునీత సూచించారు. గృహ నిర్మాణాలపై బుధవారం ఆయన జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు భూ సంబధిత అంశాలను తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ గృహ నిర్మాణాలపై ఇప్పటికే భూ సంబధిత అంశాలపై దృష్టి సారించామని అందులో భాగంగా జిల్లా భూముల సర్వే పనులు వేగవంతం చేసినట్లు కమిషనర్‌కు వివరించారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్.హరీష్, ఏడీ సర్వేయర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణపై

పునరాలోచన చేయాలి

ప్రభుత్వ వైద్యుల సంఘం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్యామసుందర్ బుధవారం ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడానికి జారీ చేసిన జీవో 465ను రద్దు చేయాలన్నారు. మానవ శరీర శాస్త్రంపై కనీస అవగాహన లేని, అందుకు సంబంధించిన విద్యార్హతలు లేని ఆర్ఎంపీ, పీఎంపీలకు పారామెడిక్స్‌గా తయారు చేసేందుకు శిక్షణ ఇవ్వనుండడాన్ని ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రంగా తప్పుపడుతోందన్నారు. ప్రభుత్వం వారికి బడ్జెట్ కేటాయించి, శిక్షణ ఇవ్వడం, సర్టిఫికెట్‌లు ఇస్తామనడం సరైన నిర్ణయం కాదని వైద్య ప్రమాణాలను దిగజార్చినట్లే అవుతుందని తెలిపారు. ఆరేళ్లు ఎంబీబీఎస్ చదివిన వైద్యులు కూడా వైద్యం విషయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఆరునెలల శిక్షణ కాలంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు ఏం నేర్చుకుంటారని ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, అవసరమనుకుంటే బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివి శిక్షణ పొందిన నర్సులను, ఇంకా వివిధ స్థాయిలో ప్రజారోగ్యం కోసం పనిచేస్తున్న వైద్య సిబ్బంది సేవలను వినియోగించుకోవచ్చని ఆ లేఖలో పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిఎస్ పట్నాయక్

ఓబీసీ గర్జనను విజయవంతం చేయాలి

వన్‌టౌన్ : శిష్ట కరణాలను ఓబీసీలో చేర్చాలని కోరుతూ సెప్టెంబర్ 15న విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా ఓబీసీ సాధన గర్జనను విజయవంతం చేయాలని జిల్లా శిష్టకరణ సంఘం రాష్ట్ర నాయకులు పట్నాయక్ తెలిపారు. బుధవారం పాతబస్తీ భవన్నారాయణ వీధిలోని జిల్లా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎఎస్ పట్నాయక్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా గర్జన సమావేశానికి జిల్లా నుంచి తరలిరావాలని ఆయన సూచించారు. జిల్లా జనరల్ సెక్రటరి బి.శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ విజయవాడలో జాతీయ, రాష్ట్రస్థా యి శిష్టకరణ నాయకులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పట్నాయక్‌ని బుజిస్టి, ఎ.రాజా, వి.శ్రీనివాస్, బి.నరేంద్రకుమార్, కె.విజయ్ పట్నాయక్, కె.శివకుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతం
- దళారులకు అడ్డుకట్ట
- జిల్లాలో నాబార్డ్ ఆధ్వర్యంలో 16 ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి రైతులకు ఊతం ఇచ్చేందుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లు(ఎఫ్‌పీఓ)ను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎఫ్‌పీఓలు పని చేస్తున్నాయి. జిల్లాలో నాబార్డ్ ఆధ్వర్యంలో మూడేళ్ల పాటు అమలులో ఉండేలా 16 ఎఫ్‌పీఓలు నడుస్తున్నాయి. వీటిలో కొన్నిటిని బాగానే నిర్వహిస్తున్నారు. ఎఫ్‌పీఓలు స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. పంటలకు గిట్టుబాటు ధర చూసుకుని లాభాపేక్షలేకుండా విక్రయించడం, అలాగే ఎఫ్‌పీఓల పరిధిలో ఉండే రైతులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు పంటలను పండించేందుకు సమష్టిగా నిర్ణయాలు తీసుకోవడం వంటివి జరుగుతాయి. సహకార వ్యవస్థ తీరులో ఎఫ్‌పీఓలు పనిచేస్తుండడంతో ఎక్కడా తేడా వచ్చే అవకాశం లేదు. జిల్లాలో చాగంటిపాడులో ఎఫ్‌పీఓ అరటి కాయలను మార్కెట్ చేస్తోంది. ఇలా మార్కెట్ చేయడం వల్ల పంటలకు గిట్టుబాటు ధర రావడమేగాకుండా దళారుల ప్రమేయం ఉండే అవకాశమే లేదు. పైగా అదనపు వ్యయాలు కూడా ఉండవు, సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారని నాబార్డ్ డీజీఎం తురిమెళ్ల విజయ్ ఆంధ్రజ్యోతితో చెప్పారు. ఇలాగే చెక్కపల్లిలో కూడా అరటికాయల ఎఫ్‌పీఓ ఉంది. నందిగామలో మిరపకాయల ఎఫ్‌పీఓ నడుస్తోంది. ముఖ్యంగా జిల్లాలో చేపల అమ్మకాలకు ఎఫ్‌పీఓలు ఉన్నాయి, అయితే వాటికి ఇంకా మౌలిక సదుపాయాల కల్పన చేయాల్సి ఉందని విజయ్ తెలిపారు. మ్యాంగో ఎఫ్‌పీఓ సీజనల్ వ్యాపారం గనుక, అప్పటికప్పుడు పనిచేస్తాయి. అయితే నిరంతరం పండే ఉద్యాన పంటలకు సంబంధించి మార్కెటింగ్ చేయడానికి ఎఫ్‌పీఓలను ఇంకా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎఫ్‌పీఓలకు సంబంధించి మార్గదర్శకాలను అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎఫ్‌పీఓలను పర్యవేక్షణ, వాటికి సలహాలు, సూచనలు అగ్రికల్చరల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ)అధికారులు ఇస్తారు. ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్లు ఇప్పుడున్న ఎఫ్‌పీఓలకు వసతులు కల్పించాలన్న దానిపై చర్యలు తీసుకుంటాయి. ఆ గ్రామ పరిధిలో ఉండే స్వయం సహాయక గ్రూపులకు కూడా స్థానం కల్పించడంతోపాటు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటారు.



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు (ఫైల్)

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆంజనేయరెడ్డి

విజయవాడ: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా లేబర్ కమిషనర్ డి.ఆంజనేయరెడ్డి కోరారు. జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక నిరోధక ప్రత్యేక బహిరంగ న్యాయస్థానం పేరిట సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహించడం చట్టరిత్యా నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు. 14 ఎళ్ల లోపు వారిని పనిలో పెట్టుకున్న వారిపై కార్మికశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా విజయవాడ నగర పరిధిలో కార్మికశాఖ చేపట్టిన దాడుల్లో వివిధ వ్యాపార, వర్తక సంస్థలో బాల కార్మికులచే పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో కేసులు విచారణ కోసం బహిరంగ న్యాయస్థానం ఏర్పాటు చేసి కేసుల విచారణ చేపట్టి ఆయా సంస్థల యాజమాన్యులపై జరిమానాలు విధించినట్లు చెప్పారు. కేసుల విచారణలో భాగంగా బాల కార్మికులను పెట్టుకున్న యజమాన్యాలు ఆ పిల్లల చదవును ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లింపులు జరగాలని ఆయా సంస్థలకు సూచించారు. మొత్తం 72 కేసుల విచారణ చేశామని దాడుల్లో నమోదైన కేసుల్లో పట్టుబడిన బాల కార్మికులకు సంస్థల యాజమాన్యాల నుంచి డీడీ రూపంలో వేతనాలు చెల్లించామని అనంతరం వారి చదువుకు కూడా బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



బహిరంగ న్యాయ స్థానంలో బాలుడికి డీడీ అందజేస్తున్న ఆంజనేయరెడ్డి

పెరిగిన బియ్యం ధర

- కిలో రూ. 39 చేయాలన్న మిల్లర్లు
- రూ. 35కు అంగీకరించిన అధికారులు
- రైతు బజారులో కొత్త ధర అమలు
- ధాన్యం ధర పెరగడమే కారణం

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జిల్లాలోని అన్ని రైతు బజారుల్లో ఇక నుంచి బియ్యం కిలో రూ. 35కు అమ్మనున్నారు. ఇప్పటి వరకు కిలో రూ. 30 మాత్రమే ధర ఉండగా, ఒక్కసారిగా ఐదు రూపాయలు పెంచారు. ఈ ధర పెంచడానికి ముందు అధికారులకు, బియ్యం మిల్లుల యజమానుల ప్రతినిధులకు మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. సుదీర్ఘ చర్చల అనంతరం రైతు బజారులలో బియ్యం మిల్లులు తరఫున నిర్వహిస్తున్న దుకాణాల్లో కిలో బియ్యం రూ. 35కు విక్రయించేలా అంగీకరించారు. బియ్యం మిల్లుల యజమానుల ప్రతినిధులు కిలో రూ. 39 చొప్పున విక్రయిస్తేనే గిట్టుబాటు కాదని మిల్లర్లు చాలా సేపు పట్టు పట్టినట్లుగా తెలిసింది. ఒక్కసారిగా అంత మొత్తం పెంచితే ప్రజా వ్యతిరేకత రావడంతో పాటు మార్కెట్లో బియ్యం దుకాణాలలోని బియ్యం ధరకు, రైతు బజారులలో విక్రయించే బియ్యం ధరకు మధ్య తేడా ఏముంటుందన్న అభిప్రాయం వ్యక్తమయింది.

ధాన్యం ధర పెరగడమే కారణం...

రైతుల నుంచి మిల్లర్లు 75 కిలోల ధాన్యాన్ని రూ. 1800 కొనుగోలు చేస్తున్నారు. 150 కిలోల ధాన్యాన్ని మిల్లు ఆడిస్తే 100 కిలోల బియ్యం వస్తాయి. అంటే రూ. 3600 విలువగల ధాన్యాన్ని పడితే వంద కిలోల బియ్యం వస్తే ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా కిలో రూ. 36కు అమ్మాల్సి ఉంటుంది. మిల్లులో ధాన్యం పట్టడానికి గాను ఎగుమతి, దిగుమతి వ్యయం,విద్యుత్ చార్జీలు, నిర్వహణ చార్జీలు, ఉద్యోగుల వేతనాలు అన్ని కలిపితే కిలో బియ్యం రూ. 40కు అమ్మితే గాని గిట్టుబాటు కాని పరిస్థితి ఉందని మిల్లరు వాదిస్తున్నారు. ఒక రూపాయి తగ్గించి లాభాపేక్ష లేకుండా కిలో బియ్యం రూ 39కు అమ్మాలన్నది మిల్లర్ల ప్రయత్నం. అయితే ప్రజలకు అందుబాటులో ధర ఉండాల్సిన అవసరం ఉండడంతో కిలో రూ.35కే అధికారులు పరిమితం చేశారు. బీపీటీ ధాన్యంను అడిన బియ్యానికి మాత్రమే ఈ ధర వర్తిస్తుంది.

మార్కెట్లో రూ. 45పైనే..

మార్కెట్లో ఇప్పుడు వివిధ బ్రాండ్ల బియ్యాలు ఉన్నాయి. ఈ బియ్యం ధరలు ఒక్కోచోట ఒక్కోలా ఉన్నాయి. ప్రస్తుతం కిలో రూ. 44 నుంచి 45 వరకు ఉంది. 25 కిలోల బస్తాను ఇంటికి తెచ్చుకుంటే అందుకయ్యే రవాణా చార్జీలు కూడా లెక్కించుకుంటే కిలో రూ. 50 దాకా పడుతుంది. ఇప్పుడు రైతు బజారులో మిల్లర్లు కిలో రూ. 35 అంటే ఒక్కసారిగా ఐదు రూపాయలు పెంచి విక్రయిస్తున్నందున మార్కెట్లో కూడా ఆమేరకు ధర పెరిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.పాత, కొత్త బియ్యం పేరిట, బ్రాండ్ల పేరిట ఇప్పటికే ధరలు వేర్వేరుగా ఉంటున్న సంగతి తెలిసిందే.

నమ్మలేనంత ఆశ్చర్యంగా ఉంది



● ఆంధ్రజ్యోతితో జ్యోతిసురేఖ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆర్చరీ రత్నం నగరానికి చేరుకుంది. అర్జున అవార్డు గ్రహీతకు నగర ప్రముఖుల అభినందనలు వెల్లువెత్తాయి. జాతీయ స్థాయిలో కాంపౌండ్ మహిళా గేమ్స్‌లో మొట్టమొదటిసారిగా అవార్డు అందుకున్న ఆమెకు ఎయిర్‌పోర్టు నుంచి భారీ ర్యాలీగా నగరానికి చేరుకున్న అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ 'ఆంధ్రజ్యోతి'కి తన అభిప్రాయాలను, అనుభవాలను వివరించింది. ఆగస్టు 3న ఎంపికయినట్లు తెలిసేప్పటికి నేషనల్ క్యాంపులో ఉన్న తాను ఉబ్బితబ్బిబ్బయ్యానని చెప్పింది. నగరానికి చేరుకున్న తనకు ఇంతటి ఘన స్వాగతం లభించడం నమ్మలేకపోతున్నానని తెలిపింది.

? కాంపౌండ్ మహిళా విభాగంలో అవార్డు అందుకున్న మొట్టమొదటి మహిళగా ఎలా అనుభూతి చెందుతున్నారు?

! మెన్స్ విభాగంలో గతంలో ఒకరికి ఈ అవార్డు వచ్చింది. కానీ మహిళా విభాగంలో నేనే తొలి మహిళను. నమ్మలేనంత ఆశ్చర్యంగానూ తట్టుకోలేనంత ఆనందంగానూ ఉంది.

? ఆర్చరీ అనేది కాస్ట్లీ గేమ్ కదా! ఇబ్బందులేమైనా ఎదురయ్యాయా?

! ఇబ్బందులు లేకుండా ఎలా ఉంటాయి. నా తల్లిదండ్రులు ఆ కష్టాన్ని నాదాకా రానివ్వకుండా చూశారు. నా విజయం వెనుక వాళ్ల కృషి ఎక్కువగా ఉంది.

? విజయవాడలో ఆర్చరీ అంటే వినవచ్చే పేరు ఓల్గా ఆర్చరీ, మీరు అక్కడే నేర్చుకున్నారా?

! ఆ.. నేను కూడా ఓల్గా నుంచే శిక్షణ పొందాను. అక్కడి నుంచి బయటకు వచ్చిన తరువాత మెట్టుకు మెట్టు ఎదుగుదల ప్రారంభమైంది.

? మొదట్లో స్విమ్మింగ్ క్రీడాకారిణిగా రాణిస్తూ ఆర్చరీ వైపు ఎలా వెళ్లారు?

! స్విమ్మింగ్‌కు అంతర్జాతీయ స్థాయిలో కోచ్‌లు విజయవాడలో అందుబాటులో లేరు. ఆ స్థాయి కోసం బెంగళూరు వెళ్లాల్సిందే. ఒంటరిగా అప్పట్లో పంపేందుకు తల్లిదండ్రులు ఇష్టపడలేదు. అనుకోని పరిస్థితుల్లో ఆర్చరీ ఎంచుకున్నాను.

? నూతన రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం ఎలా ఉందనుకుంటున్నారు?

! రాష్ట్రం విడివడి మూడేళ్లే అయింది, అయినా ముఖ్యమంత్రి చాలా బాగా అభివృద్ధి చేస్తున్నారు. క్రీడలకు కావాల్సిన సహకారం అందిస్తున్నారు. నార్త్ ఇండియాలో ప్రోత్సాహం బాగుంది. ఇపుడిపుడే మనవైపు ప్రోత్సాహం పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్చరీ ఆర్థిక సాయానికి సహకరించాలని కోరుకుంటున్నాను.

? భవిష్యత్ ప్రణాళికలేంటి?

! అక్టోబర్‌లో జరగబోయే వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ర్యాంకింగ్‌లో మరింత పెరగడానికి కృషి చేస్తున్నాను.

? ఆర్చరీతోపాటు విద్యను కూడా ఒడిసి పట్టుకుంటున్నారని విన్నాము?

! స్కూల్, కాలేజిల్లో నేను క్రీడల నిమిత్తం మిస్సైన తరగతులను ప్రత్యేక క్లాసుల పెట్టించి మరీ ప్రోత్సహించారు. ఆ సహకారమే నన్ను చదువులోనూ రాణించేలా చేసింది.

? క్రీడల్లో భవిష్యత్ తక్కువగా ఉంటుందని, మరే ఇతర కారణాల వల్ల మీ తల్లిదండ్రులు భయపడ్డ సందర్భాలు?


! వాళ్లు కేవలం నా క్రీడా భవిష్యత్ కోసమే విజయవాడ వచ్చారు, నన్ను తీసుకొచ్చారు. ఏ కష్టమైనా భరించేందుకు సిద్ధపడే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చారు.

పురావస్తు శాఖను ప్రక్షాళన చేయాలి

● యూనియన్ నేత రామచంద్రరావు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: పురావస్తుశాఖను పూర్తిగా ప్రక్షాళనం చేయాల్సిన అవసరం ఉందని, మ్యూజియంల నిర్వహణ సరిగా లేదని ఆల్ ఇండియా అర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పి.రామచంద్రరావు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పురావస్తుశాఖలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. అమరావతి సర్కిల్‌కు ఒక ఉన్నతాధికారిని నియమించి విచారణ చేపడితే అన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. నాగార్జునకొండపై అవసరం లేకున్నా అక్కడ అధికారులు కొందరు పనిచేస్తున్నారన్నారు. అక్కడ పనిచేస్తున్న పది మంది క్యాజువల్ లేబర్‌ను కూడా వేరే ప్రాంతాలకు బదిలీ చేయవచ్చునని తెలిపారు. అమరావతి మ్యూజియంలోనూ అవసరానికి మించి క్యాజువల్ లేబర్ పనిచేస్తున్నారని అన్నారు. నవ్యాంధ్ర పురావస్తుశాఖకు ఒకరిని అధికారిగా నియమించారు. కనీసం మరో నలుగురు అధికారులు ఉండాల్సివుండగా ఢిల్లీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విజయవాడ విక్టోరియా మ్యూజియంలో తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు గాని, ఇక్కడ ఏమాత్రం వసతులు లేవని, ఇక్కడ పనిచేసే అధికారి కూడా అందుబాటులో ఉండడంలేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రేషన్ కార్డుల పునరుద్ధరణ



- కృష్ణా జిల్లాలో 1637 కార్డులు..
- గుంటూరు జిల్లాలో 4823 కార్డుదారులకు లబ్ధి
- ఆరు సూత్రాల పరిశీలనలో వాహనాలు, పన్ను చెల్లించేవారి కార్డుల తొలగింపు
- ప్రజల అభ్యర్థన మేరకు ద్విచక్ర వాహనదారులకు ఊరట

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆరు పాయింట్ల పరిశీలన (సిక్స్ పాయింట్ వెరిఫికేషన్) ప్రక్రియలో భాగంగా అమరావతి రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తొలగించిన రేషన్ కార్డులను పునరుద్ధరిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. కృష్ణా జిల్లాలో 1637 రేషన్‌కార్డులను, గుంటూరు జిల్లాలో 4823 రేషన్‌కార్డులను పునరుద్ధరించింది. కృష్ణాజిల్లాకు సంబంధించి మొత్తం 3824మంది కుటుంబ సభ్యులు, గుంటూరు జిల్లాకు సంబంధించి 12,027మంది కుటుంబ సభ్యులు చౌక డిపోల నుంచి యధావిధిగా నిత్యావసరాలను తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి. రవిబాబు బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. రేషన్ కార్డులు కలిగిన వారు అర్హులో, కాదో నిర్ణయించటానికి ఆరు పాయింట్ల పరిశీలన నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆరు పాయింట్ల పరిశీలనలో ప్రధానంగా మరోపేరుతో ఏమైనా కార్డు ఉందా? ఆధార్ అనుసంధానమైందా లేదా? విద్యుత్ బిల్లు రూ. 1500 దాటుతోందా? రెండు గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా? 1250 చదరపు గజాలకు పైగా స్థలం ఉందా ? నాలుగు చక్రాల వాహనం, ద్విచక్ర వాహనాలు ఉన్నాయా? అన్న అంశాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఆరు పాయింట్ల ఉల్లంఘనలు ఉంటే అలాంటి కార్డులను తొలగించారు. కార్డుదారుల అభ్యర్థన మేరకు రాష్ట్రప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించింది. నాలుగు చక్రాల వాహనం ఉన్నవారిని కాకుండా ద్విచక్రవాహనాలు ఉన్న వారికి మాత్రం మినహాయింపు నిస్తూ ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 6460 కార్డుదారులు సెప్టెంబర్ నెల నుంచి చౌక దుకాణాలలో సరుకులు తీసుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయం వల్ల 15,891 మంది కుటుంబ సభ్యులకు రేషన్ సరుకులు అందే అవకాశం ఉంది.

రాజధాని రోడ్ల పరిశీలన

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న రహదారుల్లో ఈ- 8, ఎన్-9 రోడ్లను ఆ బ్యాంక్ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. వీటి నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కార్మికుల కోసం ఏర్పాటు చేసిన భద్రతాచర్యల గురించి వాకబు చేసి, ప్రత్యక్షంగా చూసి, సంతృప్తి వ్యక్తపరిచారు. కార్మికులకు నిర్మాణ సంస్థలు కల్పిస్తున్న సదుపాయాల గురించి నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ అంశాల్లో పాటించాల్సిన కొన్ని సూచనలిచ్చారు. ఈ పర్యటనలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, సీఆర్డీఏ స్ట్రాటజీ విభాగపు డైరెక్టర్ జేఎస్సార్కే శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.



రహదారిని పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, ఏడీసీ, సీఆర్డీఏ అధికారులు

సెప్టెంబర్ 27న డిమాండ్ డే

● కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: దేశవ్యాప్తంగా నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ డే పేరుతో సెప్టెంబర్ 27న దేశవ్యాప్త ఆందోళన చేపడతామని కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీడబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి వెల్లడించారు. బుధవారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో దాదాపు 6 కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికులు ఉండగా, 2కోట్ల మంది మాత్రమే సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు రూ. 35వేల కోట్లు సెస్ ద్వారా వసూలుచేస్తే వాటిలో బోర్డు కేవలం రూ.7కోట్లు మాత్రమే కార్మికుల సంక్షేమానికి వెచ్చించిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు నిధులను పక్కకు మళ్లిస్తున్నాయని ఆరోపించారు. గ్రీన్‌బెల్ట్ పేరుతో సుప్రీంకోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని ప్రభుత్వం మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేసిందన్నారు. దీనివల్ల నిర్మాణరంగంతోపాటు రియల్ ఎస్టేట్‌రంగం కూడా దెబ్బతింటోందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాణ రంగ మెటీరియల్‌పై జీఎస్‌టీ వల్ల భారం పెరిగిందని, ప్రభుత్వం ఆ భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఢిల్లీలో నవంబర్ 9 నుంచి 11 వరకు బీఎంఎస్ మినహా అన్ని ట్రేడ్ యూనియన్లు పాల్గొనే మహా పడావో కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి నిర్మాణ రంగ కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. సింగారవేలు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులు కోల్పోయేలా ప్రభుత్వం చట్టాల్లో మార్పు తీసుకువస్తోందని, దీన్ని వ్యతిరేకించాలన్నారు. సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.ఉమామహేశ్వరరావు, సి.నరసింహారావు పాల్గొన్నారు.

సుందరంగా విజయవాడ

● సీఆర్‌డీఏకి సీఎం ఆదేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సీఆర్‌డీఏ అధికారులను ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ఆదేశించారు. వెలగపూడిలో సీఎం చంద్రబాబు సమక్షంలో బుధవారం సీఆర్‌డీఏ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విజయవాడనగరంలోని రాజీవ్‌గాంధీ పార్క్‌తోపాటు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, ఇంద్రకీలాద్రి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. కనకదుర్గ ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడం, కేశఖండనశాల, క్యూలైన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రతిపాదిత 'రాజీవ్‌గాంధీ పార్క్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టు' పురోగతి గురించి అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి వివరించినప్పుడు ఆయన ఈ సూచన చేశారు.

వృత్తికే అంకితం

● 34 ఏళ్ల సర్వీసులో పది సాధారణ సెలవులను మాత్రమే ఉపయోగించుకున్న ఉపాధ్యాయుడు ● విద్యార్థుల అభిమాన గురువు సాయిమాస్టారు


విద్యార్థులతో...


సత్యసాయిబాబు మాస్టారు


నేషనల్ బిల్డర్స్ అవార్డు ప్రధానం చేస్తున్న గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులు (పాతచిత్రం)

గుడివాడ రూరల్ : 34 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో కేవలం 10 సాధారణ సెలవులు మాత్రమే.. అదీ అనారోగ్య కారణాలతో ఉపయోగించుకున్న ఉపాధ్యాయుడు ఆయన. సాయి మాస్టారు అని పిల్లలు అభిమానంగా పిలుచుకునే ఇమ్మడిసింగు సత్యసాయిబాబు 1983వ సంవత్సరంలో గూడూరు మండలం ఆకుమూరి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఆరు సంవత్సరాలు ఇక్కడ కొనసాగి, పఠాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో రెండు సంవత్సరాలు, చిట్టిగూడూరులో 11 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగారు. ఆ 19 ఏళ్లలో ఆయన ఒక్క సెలవు కూడా పెట్టలేదు. అనంతరం పెదముత్తేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై స్కూల్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. ఆ తరువాత గూడూరు ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాలు కొనసాగారు. 2011వ సంవత్సరం గుడివాడ రూరల్ మండలం గంగాధరపురం(బిళ్లపాడు) ఉన్నత పాఠశాలకు వచ్చారు. అక్కడ కూడా ఆయన 2014వ సంవత్సరం వరకూ ఒక్క సెలవు కూడా పెట్టుకోలేదు. 2014లో వెంట వెంటనే రెండు పర్యాయాలు బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్నప్పుడు మాత్రం మూడు నెలల మెడికల్ లీవ్‌ను వినియోగించుకున్నారు.

సంవత్సరానికి 22 సెలవులు ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవచ్చు. సాధారణ సెలవులు -15, ప్రత్యేక సెలవులు ఏడు ఉపయోగించుకోవచ్చు. 34 సంవత్సరాలలో 748 సెలవులు ఉపయోగించుకునే అవకాశం ఉన్నా 2015లో టైఫాయిడ్ జ్వరం కారణంగా కేవలం పది రోజులు సాధారణ సెలవులను ఉపయోగించుకున్నారు.

ఈయన భార్య కాకినాడలో ఉన్నత ఉద్యోగం నిర్వహిస్తున్నారు. సాధారణంగా భార్యలు వేరేచోట ఉద్యోగం చేస్తే భర్తలు కొన్నిసార్లు సెలవులుపెట్టి ఆ ప్రదేశాలకు వెళ్ళి వస్తుంటారు. కానీ సాయి మాస్టారు మాత్రం సెలవు వస్తేనే వెళతారు తప్ప సెలవు పెట్టి వెళ్ళే ప్రసక్తే లేదు. పాఠశాల ఉదయం 8.30 గంటలకే విధులకు హాజరవుతారు. సాయంత్రం పాఠశాల ముగిసి విద్యార్థులందరూ వెళ్ళిన తరువాతే ఆయన వెళతారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకిచ్చే ఒక్క అవార్డుకు సైతం ఆయన దరఖాస్తు చేయలేదంటే ఆయన ఔన్నత్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

అనారోగ్య కారణంగా ఉద్యోగ విరమణ చేయాలని కుటుంబ సభ్యులు ఒత్తిడి తెచ్చినా ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువతో మచిలీపట్నం నుంచి ప్రతిరోజూ కారులో గుడివాడ వచ్చివెళుతున్నారు. ఉద్యోగ విరమణ చేసేవరకూ పిల్లలకు చదువులు చెప్పడమే తన ధ్యేయమంటున్న సాయి మాస్టారు ఈ తరానికి ఆదర్శనీయుడు.

హెల్మెట్ లేదా? లైసెన్స్ రద్దు


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

● రేపటి నుంచి హెల్మెట్ వినియోగం తప్పనిసరి
● మొదటిసారి 100 జరిమానా.. రెండవ సారి లైసెన్స్ రద్దు
● విస్తృత ప్రచారానికి అధికారుల కసరత్తు



శిరస్త్రాణం భారమని పక్కన పడేస్తున్నారా? అయితే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేస్తారు జాగ్రత్త. హెల్మెట్ వినియోగంపై ఇప్పటికే పలు ప్రచార కార్యక్రమాలు చేపట్టిన అధికార యంత్రాంగం ఇకపై నిబంధనలను అమలు చేసేందుకు సిద్ధమయింది. శుక్రవారం నుంచి హెల్మెట్ లేకుండా ఎవరైనా పట్టుబడితే తొలి అపరాధానికి రూ.100 జరిమానా విధిస్తారు. రెండవ సారి కూడా పట్టుబడితే ఏకంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేస్తారు. అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశారు.

విజయవాడ : రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ సంబంధిత శాఖలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వినియోగించేలా చర్యలు తీసుకోనుంది. హెల్మెట్ వినియోగంపై ఆసక్తి చూపని యువతపై రవాణా, ట్రాఫిక్, పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించనున్నారు. హెల్మెట్ లేకుండా మొదటిసారి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తారు. అలాగే కారుల్లో ప్రయాణించే వారికి సీటు బెల్టు తప్పనిసరి చేయనున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యంత విలువైన ప్రాణాలు బలి కాకుండా ఉండేందుకు వాహనదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

● హెల్మెట్ వినియోగంపై కలెక్టర్ సమీక్షా సమావేశం

హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేసిన నేపథ్యంలో జిల్లా పోలీస్, రవాణా, ట్రాఫిక్ శాఖ ఉన్నతాధికారులతో కలెక్టర్ లక్ష్మీకాంతం క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేది నుంచి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ కమిటీ నిర్ణయించిన మేరకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేసినట్లు తెలిపారు. నగర జాయింట్ పోలీస్ కమిషనర్ జెవి.రమణకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం హెల్మెట్ వినియోగించకపోవడం కారణంగా మృత్యువాత పడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ వినియోగంతో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వాహనదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని కోరారు. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్టు వినియోగించేలా చర్యలు తీసుకోనున్నట్లు డీసీపీ కాంతి రాణా తెలిపారు.

● రేపటి నుంచి ప్రత్యేక డ్రైవ్

జిల్లాలోని ప్రధాన జాతీయ రహదారుల వెంబడి భద్రతా నియమాలపై శుక్రవారం నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మీరా ప్రసాద్ తెలిపారు. హెల్మెట్ వినియోగంపై ప్రధాన కూడళ్లలో మైకులతో ప్రచారం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.



Caring... Sharing....

కేరింగ్... షేరింగ్..

● టీనేజర్స్‌ను మలచుకోవడంలో ఇవే కీలకం.. ● పిల్లల మాటకు విలువ ఇవ్వాలి
● అభిరుచి, సామర్థ్యాల ఆధారంగానే ప్రోత్సాహం ● ఇంటిలోనే వ్యక్తిత్వ వికాసం
● తల్లిదండ్రులు, గురువులదే బాధ్యత ● మంచి, చెడు తెలుసుకోలేని దశ
● టీనేజర్ల మనో వికాసానికి మానసిక, విద్యా నిపుణుల సూచన

కెరీర్ కలల సాకారంలో కౌమార దశదే కీలక పాత్ర. భవిష్యత్తును నిర్దేశించుకునేందుకు సరైన సమయం. మంచి వైపు అడుగులు పడినా, చెడు దిశగా ఆకర్షితులయినా ఈ దశలోనే. మానసిక పరిపక్వత సరిగా ఉండని ఈ ప్రాయంలో టీనేజర్లను సక్రమ మార్గంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉంది. పిల్లల నడవడికను గమనిస్తూ మంచీ చెడు విచక్షణ అర్థమయ్యేలా ఎప్పటికప్పుడు విడమర్చి చెప్పాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. సగటున ప్రతి తండ్రీ రోజుకు ఎనిమిది నిమిషాలు, తల్లి పదకొండు నిమిషాలు మాత్రమే పిల్లలతో మాట్లాడటానికి కేటాయిస్తున్నారని ఓ సర్వే సారాంశం. వృత్తి బాధ్యతల్లో నిమగ్నమయ్యే వారే కాదు. ఇంటిలో ఉండే గృహిణులదీ ఇదే వరస. ఓ సుదీర్ఘమైన ఫోన్ కాల్‌కు కేటాయించిన సమయం కూడా తల్లిదండ్రులు తమ పిల్లలకు కేటాయించడం లేదని తెలుస్తోంది. ఈ పరిణామమే తల్లిదండ్రులకు, పిల్లలకు నడుమ అగాధానికి కారణమై విపరిణామాలకు దారితీస్తోందని ఇటీవల చోటు చేసుకుంటున్న ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో టీనేజర్స్‌ను భావి లక్ష్యాల సాకారానికి సోపానంగా మలుచుకోవడానికి, స్ఫూర్తిదాయకంగా మార్చుకోవడానికి ఏం చేయాలో నిపుణులతో మాట్లాడి ఆంధ్రజ్యోతి అందిస్తున్న కథనం మీ కోసం...

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

పిల్లల సామర్థ్యాలు, ఆసక్తికే ప్రోత్సాహం

తరాలు మారుతున్నాయి. టీనేజ్ పిల్లల స్వరాలు మారుతున్నాయి. ఒకప్పుడు తమకు ఇష్టం ఉన్నా లేకపోయినా తల్లిదండ్రులు చెప్పిందే వేదంగా స్వీకరించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. తమకు ఇష్టం లేకుంటే ఏమాత్రం మొహమాటం లేకుండా తిరస్కరించేస్తున్నారు. తాము ఎంచుకున్న మార్గంలో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆ మార్గం సరికాదని తల్లిదండ్రులు వారిస్తున్నా వినకుండా మొండికేస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. ఈ క్రమంలో టీనేజ్ బాలల్ని సరైన మార్గంలో నడిపించే విషయంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సున్నితంగా వ్యవహరించాలని మానసిక శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వాస్తవానికి పిల్లల ఆసక్తిని, అభిరుచిని గుర్తించి ప్రోత్సహిస్తే సత్ఫలితాలకు అవకాశముంటుంది. ఇందుకు నిపుణులతో ఆప్టిట్యూడ్ టెస్ట్ (అభిరుచి పరీక్ష) నిర్వహించి చిన్నారుల సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చనేది ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్‌ల మాట. ఏ రంగంలో ముందుకు వెళ్తే రాణించేందుకు అవకాశం ఉంటుందో ఈ పరీక్షతో తెలుసుకోవచ్చు. నగరం, జిల్లాలోని తల్లిదండ్రుల్లో ఎవరూ ఈ పరీక్ష నిర్వహించడం లేదు. తమ పిల్లల్ని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, సీఏలుగా చూడాలనే ఆకాంక్షతో ఆ దిశగానే ప్రోత్సహిస్తున్న వాతావరణం నెలకొంది. దీంతో తల్లిదండ్రుల ఆకాంక్షలకు, పిల్లల ఆశలకు నడుమ సంఘర్షణ తలెత్తి దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆరాటపడటంలో తప్పులేదు. వారి ఆరాటం పిల్లల్లో సహజసిద్ధంగా నిబిడీకృతమైన సృజనకు పదును పెట్టేలా ఉన్నప్పుడే సత్ఫలితాలు సిద్ధిస్తాయి. అలా కాదని పెద్దలు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దే ప్రయత్నాలు చేస్తేనే ఇబ్బంది. ఈ పరిణామం టీనేజ్ డిప్రెషన్‌కు దారితీస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అంతర్జాల శోధనపై ఓ కన్నేసి ఉంచాలి

ప్రస్తుత తరుణంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అంతర్జాలం, ఆండ్రాయిడ్ ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. వాటి వల్ల చదువుతో పాటు కెరీర్ విషయంలో చాలా విషయాలు తెలుసుకుంటున్నా పెడతోవ తొక్కేందుకూ దోహదం చేస్తున్నాయి. బ్లూవేల్ భూతం వణికిస్తున్న నేపథ్యంలో పిల్లల కదలికలపై ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానాన్ని పెంచుకోవడానికి అంతర్జాల వినియోగం తప్పనిసరే. అయినా వారు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత పెద్దలదే. అందుకే పిల్లలు అంతర్జాలంలో ఏఏ అంశాలు శోధిస్తున్నారో ఓ కంట కనిపెట్టడం అవశ్యం.

పిల్లల భావాలు వినాలి

వ్యక్తిత్వ వికాసం సంతరించుకునే క్రమంలో 11 నుంచి 19 ఏళ్ల నడుమ విస్తరించిన కౌమార దశ అత్యంత కీలకం. బాల్యదశలో అనుకరణ స్వభావాన్ని కలిగి ఉండే వారు టీనేజ్‌కు వచ్చేసరికి తాము పరిశీలించి, నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలనే ఉత్సుకత కలిగి ఉంటారు. దాని వల్ల కలిగే అనర్థాలపై ఎలాంటి ఆలోచన ఉండదు. మది తట్టినదే తడవుగా వెనకాముందూ చూడకుండా ఆచరణలో పెట్టేస్తారు. పర్యవసానాలపై విచక్షణ ఉండదు. అందుకే ఈ దశను మానసిక శాస్త్రవేత్తలు అత్యంత ప్రమాదకర దశగా అభివర్ణిస్తారు.



గురువులు, తల్లిదండ్రులు వీరితో మాట్లాడే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసి పేరెన్నికగన్న గొప్ప వ్యక్తులు, వారి నేపథ్యం, వారి అనుభవాలు, కష్టాలు వివరించడం ద్వారా టీనేజర్లలో నైతికవర్తన మెరుగయ్యే అవకాశం ఉంది. టీనేజి పిల్లలు చేసే తప్పులను నేరుగా ఎత్తి చూపితే వారిలో వ్యతిరేక స్వభావం అభివృద్ధి చెంది తట్టుకోలేరు. వారి మనసు గాయపడే పరిస్థితి ఉంటుంది. టీనేజర్లతో మాట్లాడే సమయంలో పెద్దలు తమకే అన్నీ తెలుసన్న అజ్ఞానాన్ని అహాన్ని పక్కన పెట్టాలి. అప్పుడే వారు మీ మాటలను ప్రేమగా ఆలకిస్తారు. నమ్ముతారు. తెలిసో తెలియకో కన్నవారు విసుక్కున్నా, కసురుకున్నా వికాసద్వారం మూసుకుపోయినట్లే.

హుందాగా వ్యవహరించాలి

టీవీ, సోషల్‌మీడియా, స్నేహితులు, కాలేజి... ఇలా చాలా అంశాలు టీనేజర్లను ప్రభావితం చేస్తాయి. మీ మాటల్లో టీవీల్లోని వినోదం ఉండాలి. మీ సంభాషణల్లో సోషల్ మీడియాలోని హుషారు జోష్ నింపాలి. మీ పలకరింపులో స్నేహంలోని మాధుర్యం ఉండాలి. మీ సాహచర్యంలో కళాశాలలోని విజ్ఞానం కనిపిస్తే మీ బిడ్డల భవిష్యత్తుకు ఢోకా లేనట్లే. పిల్లల్ని సరైనదారిలో పెట్టాలంటే ఇంటిలో సరైన వాతావరణం ఉండాలి. తల్లిదండ్రులు మానసికంగా ఎదగాలి. అప్పుడే పిల్లలతో మాట్లాడే సంభాషణలో పరిణతి కనిపిస్తుంది. ఓ గౌరవనీయమైన వ్యక్తితో సంభాషించే సమయంలో ఎంత హుందాగా వ్యవహరిస్తామో పిల్లలతో మాట్లాడే సమయంలోనూ అలాగే ఉండాలి.

మార్పును ఆమోదించాలి

కుటుంబ సభ్యులు అందరూ ఒక్క పూటయినా కలిసి భోజనం చేసేలా ఏర్పాటు చేసుకోవాలి. ఆ సమయంలో మనసారా మాట్లాడుకుంటారు. పిల్లలు తమ ఇష్టాయిష్టాలను దాచుకోకుండా చెప్పేస్తారనేది మనస్తత్వ నిపుణుల మాట. అయితే అప్పుడు లోపాల్ని ఎత్తి చూపడాలు, వైఫల్యాల్ని గుర్తు చేయడం, పక్కవారితో పోల్చడం చేయకూడదు. అలా అని విమర్శల్ని తట్టుకోలేనంత అతి సున్నితంగా పిల్లల్ని తయారు చేయకూడదు. పిల్లల నుంచి మనమైనా మన నుంచి పిల్లలైనా సద్విమర్శల్ని సంతోషంగా స్వీకరించాలి. పిల్లలు మన కంటే పాతికేళ్ల తర్వాత పుట్టినవారు. వాళ్ల ఆలోచనలు, అభిప్రాయాలు, అభిరుచులు మనకంటే కాస్త భిన్నంగా ఉంటాయి. ఈ మార్పును గౌరవించాలి.

కౌన్సెలింగ్‌కు ఓ గంట కేటాయించాలి



పిల్లలు సమాజంలో ఎలా ఉండాలో నిర్దేశించుకునేది వారి ఉపాధ్యాయులు, అధ్యాపకులను చూసే. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే స్వభావాన్ని తమ పాఠాల ద్వారా చొప్పించాలి. పిల్లల్లోని సృజనను వెలికితీసి ప్రోత్సహించాలి. వసతిగృహాల్లో ఆశ్రయం పొందే పిల్లల విషయంలో వారి మానసిక ప్రవర్తనపై ఓ కన్నేసి ఉంచాలి. కెరీర్ కౌన్సెలింగ్‌కు వారానికి ఓ గంట కేటాయించాలి. విద్యాసంస్థలు ముందుకు వస్తే ఏపీ, తెలంగాణల్లోని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్‌లు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం. విద్యారంగం పోకడలు మారాల్సి ఉంది. ఐఐటీ, మెడిసిన్, సీఏలే జీవితమనే వాదన సరికాదు.

- డాక్టర్ టి.ఎస్.రావు, సీనియర్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ రాయించి ఎంచుకోవాలి



ర్యాంకులు, మార్కుల కంటే జీవితం అత్యంత విలువైనదని ప్రతి క్లాస్‌లోనూ చెప్తాం. బాగా కష్టపడి చదివితే ర్యాంకు వస్తుంది. సామర్థ్యానికి అనుగుణంగా పిల్లలను ప్రోత్సహించే స్వభావం తల్లిదండ్రుల్లో రావాలి. ప్రతి కోర్సుకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. ఏ కోర్సు చేసినా మంచి కెరీర్, వేతనం సొంతమవుతాయి. పిల్లవాడి ప్రతిభ ఏ రంగంలో ఉందో గుర్తించడానికి ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ రాయించి కోర్సు ఎంచుకోవడం మంచిది.

జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్, నారాయణ ఐఐటీ జేఈఈ కళాశాల



మాటలు, చేతలకు పొంతన ఉండాలి

కన్నవారి అలవాట్లు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. మిగిలిన పిల్లలతో పోలిస్తే ధూమపాన ప్రియుల సంతానం పొగాకుకు బానిసలు కావడానికి 80 శాతం అవకాశం ఉంది. అలాంటి పెద్దలు పిల్లలకు హితవు చెప్పే నైతిక హక్కు కోల్పోతారు. చెడు వ్యసనాలు ఉంటే వాటిని వదిలేసి ఆదర్శప్రాయంగా నిలవాలి.

● మనసారా మాట్లాడనివ్వాలి

టీనేజర్లు కాసేపు బడి గురించి, కాసేపు సినిమా గురించి, కాసేపు నేస్తాల గురించి కబుర్లు చెప్తారు. అలా మాట్లాడే సమయంలోనే వారి మనసులో గూడుకట్టుకున్న బాధనో భయాన్నో, అనుమానాన్నో చెప్పేస్తారు. అమ్మానాన్నలతో మనసారా మాట్లాడలేని పిల్లలే సోషల్ నెట్‌వర్కింగ్ వైపు ఆకర్షితులవుతారని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మనసులోని భావాల్ని, అభిప్రాయాల్ని, భయాల్ని, పంచుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉంటే ముక్కు, మొహం తెలియని ఫేస్‌బుక్ ఫ్రెండ్స్‌తో వ్యక్తిగత విషయాలు ఎందుకు మాట్లాడుకుంటారు?

ముస్తాబాదలో జ్వరంతో విద్యార్థి మృతి

● డెంగ్యూ అని స్థానికుల్లో ఆందోళన
● కాదంటున్న వైద్యులు



ముస్తాబాద (గన్నవరం) : గన్నవరం మండలంలోని ముస్తాబాద గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా(15)బుధవారం తీవ్ర జ్వరంతో మృతి చెందగా, డెంగ్యూతోనే మృతి చెందాడని స్థానికులలో ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే అది డెంగ్యూ కాదని, విషజ్వరమేనని వైద్యులంటున్నారు.

గ్రామానికి చెందిన షేక్ గౌస్ భాషాకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ముస్తఫా గన్నవరంలో 10వ తరగతి చదువుతున్నాడు. నాలుగు రోజులుగా ముస్తఫా జ్వరంతో బాధపడుతున్నాడు. మంగళవారం రాత్రి జ్వరం ఎక్కువగా రావటంతో విజయవాడ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతి చెందాడు. విద్యార్థి మృతికి డెంగ్యూ జ్వరమే కారణం అయి ఉంటుందని స్థానికులు ఆందోళన చెంతుండగా, వైద్యులు అది డెంగ్యూ కాదని, వైరల్ ఫీవర్ అని, ధ్రువీకరించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ జె.సంధ్య తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరికాల వలవన్

తాగునీరు @ 24 x 7

● రూ. 111.62 కోట్ల అంచనాలతో పథకం
● ప్రజలకు అవగాహన కల్పించండి
● ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవలవన్

విద్యాధరపురం : రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న విజయవాడ నగర పాలక సంస్థ 24 గంటలూ రక్షిత తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాలతో మొదటి దశగా సుమారు రూ. 111.62 కోట్ల అంచనాలతో రూపొందించిన పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంఎ అండ్ యూడి ప్రిన్సిపల్ సెక్రటరి ఆర్.కరికాల్‌వలవన్ సూచించారు. నగరంలో 24 x 7 మంచినీటి సరఫరా విధానంపై రూపొందించిన ప్రణాళికలపై బుధవారం కౌన్సిల్ హాలులో శాసనసభ్యులు, కార్పొరేటర్లతో కరికాల్ వలవన్, మేయర్ కోనేరు శ్రీధర్, నగర కమిషనర్ జె.నివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నివాస్ మాట్లాడుతూ నగరంలో ప్రస్తుతం తలసరి నీటి ఉత్పత్తి 150 లీటర్లకంటే ఎక్కువ ఉన్నప్పటికీ పైపుల లీకేజీల కారణంగా వినియోగదారులకు కేవలం 90 నుంచి 100 లీటర్ల చొప్పున ప్రతిరోజు 2 నుంచి 4 గంటలు మాత్రమే తాగునీటిని అందిస్తున్నామన్నారు. నగరంలో 24 x 7 తాగునీటి సరఫరా పథకం అమలు చేయడం వలన నీటి కాలుష్యాన్ని నివారించటంతో పాటు పరిశుభ్రమైన తాగునీటిని శివారు ప్రాంతాలకు కూడా అందించే అవకాశం ఉంటుందన్నారు. వలవన్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టునకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వాటాలు, నగర పాలక సంస్థ వాటాలు, పథకం అమలు చేయడం వలన నగర ప్రజలకు కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ పథకం నాగ్‌పూర్‌నగరంలో విజయవంతంగా కొనసాగుతోందని, విజయవాడ నగరంలో దీని అమలుతో ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ పథకం గురించి ప్రజా ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. అనంతరం నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీరుగా బాధ్యతలు నిర్వర్తించి, గురువారం పదవీ విరమణ చేయనున్న ఆర్.అంకయ్యను కౌన్సిల్ హాల్లో ప్రిన్సిపల్ సెక్రటరీ వలవన్, పలువురు నేతలు సన్మానించారు.

టూరిజం సర్క్యూట్‌కు
డీటైల్డ్ డిజైన్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనలు పెట్టారు. వన్‌టౌన్ నుంచి ఉత్తర ప్రవేశం వైపున ఒక గ్రీన్ కారిడార్‌ను రూపొందించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

వీఎంసీ పరిధిలో

వీఎంసీ పరిధిలో దాదాపు 12.5 ఎకరాలకు పైగా ఉన్న స్థలంలో ఎగ్జిబిషన్ హాలు, రెండు రిటైల్ మాల్స్, గ్రీన్‌రూట్, ఫైవ్ స్టార్ హోటల్, ఫోర్ స్టార్ హోటల్, చిల్డ్రన్స్ అమ్యూజ్‌మెంట్ పార్కు తదితర భారీ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీఎంసీలో ప్రస్తుతం నిర్మితమవుతున్న జి+9 భవనాన్ని యథాతథంగా ఉంచే ఏర్పాట్లుచేసే దిశగా నమూనాలు సిద్ధం చేశారు. అయితే వాటితో పాటు మరికొన్ని శాఖలకు చెందిన నమూనాలను కూడా ముఖ్యమంత్రికి వివరించారు. నిన్న మొన్నటి వరకు కార్పొరేషన్ భవనాన్ని కూల్చివేసి పూర్తిగా తొలగిస్తారన్న అపోహలకు తెరదించుతూ వీఎంసీ కమిషనర్ స్పష్టమైన ఆలోచనను ముందుంచారు. దీని ప్రకారం జీ+9 భవనంలో యావత్ కార్పొరేషన్ విభాగాలు కొలువు తీరనుండగా, తక్కిన స్థలాన్ని పలు శాఖల భవనాలకు, పలు నిర్మాణాలకు కేటాయిస్తున్నారు.

ట్రాన్స్‌కోకు మూడు, ఇరిగేషన్‌కు మూడు

డిజైన్ల ప్రకారం పలు శాఖలకు భూములను కేటాయించినట్లు తెలుస్తోంది. ఇరిగేషన్ శాఖకు మూడు ఎకరాలు, ట్రాన్స్‌కోకు మరో మూడు ఎకరాలు కేటాయించగా, ఇతర శాఖలకు కూడా ఆయా నిష్పత్తుల వారీ కేటాయింపులు చేశారు. అలాగే పీఎన్‌బీఎస్ పక్క నుంచి పార్కు వైపు స్థలంలో గ్రీన్ రూట్ ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీఎంసీ, వాటర్ రిసోర్స్‌మెంట్ శాఖకు సంబంధించి పలు భవనాలు, దుర్గ గుడికి సంబంధించి కూడా డిజైన్లను సీఎం ముందుంచారు. అలాగే కార్పొరేషన్‌కు ఎదురుగా కాల్వకు ఆనుకుని ఉన్న స్థలాన్ని కన్వెన్షన్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు కూడా డిజైన్లు సిద్ధమయ్యాయి.



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీపూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీపూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీపూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీపూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

18వ శతాబ్దం



1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్' మాట్రస్‌లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి


L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు
చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్ : 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌరూప్యం 4. మెరుపు



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli



16 వేల కొత్త రేషన్‌కార్డులు

● సివిల్ సప్లయీస్ శాఖ కంప్యూటర్ అప్‌డేషన్ పూర్తి
● మీకోసం, రచ్చబండ, దరఖాస్తుల పరిశీలన ● ఆధార్ అనుసంధానం ద్వారా అర్హుల గుర్తింపు ● వచ్చే జన్మభూమి నాటికి మరో నాలుగువేల వరకు పెరగవచ్చు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : నగర పరిధిలో కొత్తగా మరో 16 వేల రేషన్ కార్డులను జారీ చేయడానికి రంగం సిద్ధమవుతోంది. సహాయ పౌరసరఫరాల శాఖ సర్కిల్-2 కార్యాలయాల పరిధిలో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తుల్లో 16 వేలను అర్హులైనవిగా గుర్తించారు. ఇంతకు ముందు జరిగిన రచ్చబండలో స్వీకరించిన దరఖాస్తులతోపాటు, ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించే 'మీ కోసం'లో, ఆన్‌లైన్‌లో, మీ సేవ కేంద్రాల ద్వారా వచ్చే దరఖాస్తులు, నేరుగా పౌరసరఫరాల శాఖ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఆ శాఖ అధికారులు పరిశీలించారు. దరఖాస్తులు ఇంకా స్వీకరిస్తూనే ఉన్నారు. జన్మభూమి షెడ్యూల్ ప్రకటించే వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.

గత ఏడాది హడావిడిగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దరఖాస్తులను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేషన్ చేసే విషయంలో విపరీతమైన జాప్యం జరిగింది. చివరి నిమిషంలో చేయడం వల్ల తప్పుల తడకలుగా వచ్చాయి. కార్డులను పంపిణీ చేసిన తర్వాత అందులోని తప్పులను సరిచేయడంతోనే కాలం సరిపోయింది. అర్హులా? కాదా? తేల్చుటానికి కిందటిసారి ఆరు పాయింట్లు పరిశీలన జరపడం వల్ల కూడా జాప్యం జరిగింది. ఈ పాయింట్ల పరిశీలనలో ముందుగా ఈ పేరుతో మరేదైనా కార్డు ఉందా? విద్యుత్ బిల్ అతనిపేరు మీదనే ఉందా? ఆధార్ అనుసంధానం అవుతుందా? ఇంటిపన్ను? డబుల్ గ్యాస్ సిలిండర్ ఉందా? 1250 చదరపు అడుగుల మేర స్థలం ఉందా? వంటి విషయాలు పరిశీలించారు. ఈసారి కేవలం ఆధార్ అనుసంధాన మౌతుందో లేదో మాత్రమే పరిశీలిస్తున్నారు. అనుసంధానమైతే అర్హునిగా ఎంపిక చేస్తున్నారు. పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆధార్ కార్డును మాత్రమే పరిగణనలోకి తీసుకుని విచారణ పూర్తి చేయడం వల్ల వేగం పెరిగింది. దీంతో ఎప్పుడు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే అప్పుడు జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చే సూచనల ప్రకారం రేషన్‌కార్డుల ముద్రణకు డేటా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం నగరంలో రెండు లక్షల కార్డులున్నాయి. ప్రస్తుతం 16వేల మందేకాక, వచ్చే జన్మభూమి నాటికి మరో నాలుగువేలకు పైగానే అర్హులైనవారిని గుర్తించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు ఇవ్వవచ్చు

ఉదయభాస్కర్, ఏఎస్‌వో-2

కొత్త రేషన్‌కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియనంతటినీ పూర్తి చేశాం. నగరంలో ఇప్పటివరకు రెండు సర్కిల్స్‌లో 16 వేల వరకు అర్హులుగా గుర్తించి ఆన్‌లైన్ అప్‌డేషన్ చేశాం. త్వరలో నిర్వహించే జన్మభూమి షెడ్యూల్ ప్రకటించే వరకు దరఖాస్తులు స్వీకరిస్తూనే ఉంటాం. 'మీ కోసం', ఆన్‌లైన్, మీసేవ ద్వారా, నేరు గా మా కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇచ్చినా స్వీకరిస్తాం.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 24-00, వంకాయ(గులాబీ) 24-00, వంకాయ (గుండ్రం) 22-00, బెండకాయలు 12-00, పచ్చిమిర్చి-సన్నం 17-00, కాకర కాయలు 11-00, బీర నాటు 12-00, క్యాబేజీ 19-00, క్యారెట్ 43-00, దొండకాయలు 13-00, బంగాళాదుంపలు 13-00, ఉల్లిపాయలు 20-00, గోరుచిక్కుళ్లు 17-00, దోస 10-00, సొర పెద్ద/చిన్న 10-00/8-00, పొట్ల 12-00/10-00, అరటి పెద్దది/చిన్నది 1 కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 38-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22-00, చామదుంప 25-00, మునగ పెద్దది/చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 24-00, కాప్సికం 42-00, కీరదోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 52-00, ఆకాకర-98, పెండలం 20-00, నిమ్మకాయలు డజను 16-00/14-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 12-00/6-00, పొదీన కట్ట 1కి 3-00/7-00, ముల్లంగిదుంప (ఒకటికి) 8-00, పచ్చి మామిడికాయ 1కి 8-00/6-00



పాతబస్తీలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఇళ్ల రవి, హాజరైన విద్యార్థులు

యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

● కమిషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ అకడమిక్ అడ్వైజర్ రవి

వన్‌టౌన్ : యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, అప్పుడే ఉన్నత పౌరులుగా ఎదుగుతారని కమిషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ (ఉన్నత విద్యాశాఖ) అకడమిక్ అడ్వైజర్ ఇళ్ల రవి అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్, కాకరపర్తి భావన్నారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు విపత్తుల నివారణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్), ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణా తరగతుల శిబిరం ప్రారంభోత్సవ సభ ఆ కళాశాల సెమినార్ హాలులో బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత సమాజం పట్ల మరింత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు, వాటిని అందిపుచ్చుకునేందుకు అవసరమైన శిక్షణ తమ శాఖ అందిస్తోందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.కేశవరావు బాబు మాట్లాడుతూ యువత ఎంత బాధ్యతాయుతంగా ఉంటే సమాజం అంతగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఐఎంఏ పక్షాన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెడ్‌క్రాస్ రిసోర్స్ పర్సన్ అన్నమ్మ కార్యక్రమానికి స్వాగతం పలకగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, ఎన్ఎస్ఎస్ పీవో ఎం.సాంబశివ రావు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతోనే
హౌసింగ్ ప్రాజెక్టు

● ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్

ఆటోనగర్ : భవన నిర్మాణ రంగంలో వస్తున్న విప్లవాత్మకమార్పుల కనుగుణంగా, ఆధునిక సాంకేతికతతో ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తెలిపారు. ఏపీఐఐసీ కాలనీ హౌసింగ్ ప్రాజెక్టు ఆవరణలో బుధవారం జరిగిన ఆటోనగర్ స్టోర్స్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూడునెలల్లోపు ప్రాజెక్టు పూర్తవుతుందని, లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోవచ్చన్నారు. స్టోర్స్ ఛైర్మన్ యార్లగడ్డ సుబ్బారావు మాట్లాడుతూ సేవలందించడమే స్టోర్స్ ఆశయమన్నారు. ప్రాజెక్టు సమీపంలోనే ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని, దీంతో డ్రెయినేజీ సమస్య పరిష్కారమౌతుందని తెలిపారు. కార్యదర్శి జె.ఎ.నరసయ్య కార్యదర్శి నివేదిక, జమా ఖర్చులు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయర్ కోనేరు శ్రీధర్‌లకు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా స్టోర్స్ వ్యవస్థాపకుడు వేమూరి రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఛైర్మన్‌లు ఆర్.ప్రేమ్‌చంద్, సుంకానివెంకటత్రినాథ్, జాయింట్ సెక్రటరీలు వి.శివప్రసాద్, అట్లూరి గోపిచంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ల్యాబ్?

● సందర్శించిన నెదర్లాండ్ బృందం

ఆంధ్రజ్యోతి., విజయవాడ : విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ లేబరేటరీ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై నెదర్లాండ్ ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులు బుధవారం పరిశీలన చేశారు. ప్రభుత్వాస్పత్రి, సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని వసతులను, రోగులకు అందుతున్న వైద్యసేవలను బృందం వివరాలు సేకరించింది.

మైక్రో ఆర్గానిజమ్‌లో బాక్టీరియా, వైరస్, కొన్ని పారాసైట్‌లు చేరి మందులను నిర్వీర్యం చేస్తాయి. రోగికి సోకిన ఇన్‌ఫెక్షన్ పక్కనే ఉన్న ఇతరులకు కూడా సోకుతుంది. ఈ చర్యను నిరోధించేందేదుకు ప్రత్యేక లేబరేటరీస్ అవసరమవుతాయి. అందుకు ఇండో-నెదర్లాండ్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసే ఉద్దేశంతో బృందం మంగళవారం గుంటూరు జనరల్ ఆస్పత్రిని సందర్శించింది. విజయవాడలో బుధవారం పర్యటించిన బృందం ఇక్కడ వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలపై సమీక్షించింది. అందులో సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శశాంక్, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ చక్రధర్, ల్యాబ్స్ అధికారులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. బృందంలో సెంట్రల్ కో ఆర్డినేటర్, జాయింట్ డైరెక్టర్ లతాకపూర్, డిప్యూటీ డైరెక్టర్ అంకుర్ గార్గ్, డాక్టర్ వెంకట్‌తోపాటు నెదర్లాండ్ ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి రూసా మేరియా పెరన్‌సాల, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి జేబీఎఫ్‌సీ వాన్డెన్ అస్సుమ్, ఎరాస్మస్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్ ప్రతినిధి జులెట్టా యాస్ట్రిడ్ సెవిరిన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రతినిధి తజిలింగ్ లీన్‌స్ట్రా, పిటా స్రుజిత్, నెదర్లాండ్స్ ఎంబసీ ప్రతినిధి రఫ్లీన్‌పాల్, ఇండియాలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ అనుజ్ శర్మ పాల్గొన్నారు.



సిద్ధార్థ మెడికల్ కళాశాలలో పరిశీలన చేస్తున్న నెదర్లాండ్ బృందం

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	31	01	02	03
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	34	46	43	44
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	38	41	47	42
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	28	47	47	43
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	32	47	47	47
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	33	46	45	38
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	19	25	30	34
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	00	31	39	37
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	34	42	47	40
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	35	32	39	38
3583	మ.14.30	(మియాపూర్,గ+)	44	42	39	39
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	26	22	28	18
3573	మ.15.30	(మియాపూర్,గ+)	43	40	47	44
3585	సా.4.30	(మియాపూర్,గ)	39	31	47	43
35133	సా.5.00	(మియాపూర్,గ)	43	42	46	44
35135	సా.05.30	(మియాపూర్,గ)	42	34	47	44
35085	సా.06.30	(మియాపూర్,గ)	47	44	41	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	15	37	28	13
35155	రా.10.00	(మియాపూర్,గ)	22	22	22	17
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	11	10	07	09
3938	రా.10.00	(మధురవాడ,గ)	36	35	39	38
9377	రా.11.15	(మియాపూర్,గ)	35	38	39	26
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	42	42	39	42
3599	రా.10.45	(మియాపూర్,గ)	44	46	46	42
3633	రా.10.30	(మియాపూర్,గ+)	43	43	47	41
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	33	35	39	36
3838	రా.11.00	(మియాపూర్,గ+)	43	43	46	44
3569	రా.11.15	(మియాపూర్,గ)	37	32	39	16
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	41	46	44	41
3872	సా.5.00	(బెంగళూర్, గ)	26	27	29	06
3874	సా.6.00	(బెంగళూర్, గ)	27	32	32	05
35115	రా.8.30	(వీజేఏ-సీఎస్ఐ,గ)	31	36	29	18
3918	రా.9.30	(వీజేఏ-సీఎస్ఐ, గ)	32	36	29	16
3876	రా.8.00	(కుప్పం, గ)	29	28	35	18
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	45	39	45	41
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	44	35	45	43
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	35	38	35	38
6058	రా.9.45	(కడప ఇంద్ర)	26	33	35	34
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	27	16	32	29

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)
2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)
3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)
4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)
5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హ్యూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా
6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్
7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్
8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజేరి
9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్
10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా
11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30
12. **ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ
13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత
14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహాల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్
15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్
16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై
17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి
18. **'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి
20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)
21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహని
22. **ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు
23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి
24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)
25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)
26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ
27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్
28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్
29. **లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా
30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు
31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా
32. **స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?**



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ
33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు
34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ
35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తముర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది
36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)
37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్
38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్
39. **'జార్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆరోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఎ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్ఒ, ఐఎన్‌జెఎస్ఒ, ఐఎన్‌పిహెచ్ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఆటోనగర్ అభివృద్ధి ప్రదాత

●రూపురేఖలు మార్చిన వేమూరి రాజేంద్రప్రసాద్

●పెద్దదిక్కు కోల్పోయిన శ్రామికులు



ఐలా కార్యాలయం



ఆటోక్లస్టర్ కార్యాలయం

ఆటోనగర్ : ఆటోనగర్ అభివృద్ధికి ఆటోక్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాజేంద్ర ప్రసాద్ (71) విశేష కృషి చేశారు. కార్మికుల కోసం హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి పాటు పడ్డారు. వారికి తక్కువ ధరకు నిత్యావసరాలు అందించడానికి కోఆపరేటివ్ స్టోర్స్ ఏర్పాటు చేశారు. ఏటీఏ కార్యదర్శిగా విశేష సేవలందించారు. మంగళవారం ఆయన మృతితో ఆటోనగర్ కార్మికులు కన్నీరు మున్నీరయ్యారు. ఆటోనగర్ పెద్ద దిక్కు కోల్పోయిందని భావించారు. ఆటోనగర్ రూపురేఖలు మార్చిన ఘనత ఆయనకే దక్కింది. ఇంజనీరింగ్ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వేమూరి రాజేంద్రప్రసాద్ 1986లో ఆటోనగర్‌లో సొంతంగా ఆటోనగర్‌లో పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఆటోనగర్‌కు మట్టి కచ్చారోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ కూడా లేదు. వర్షాకాలంలో పాదచారులు నడవలేని స్థితి, ఆటోనగర్ సమస్యలను అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో 100 అడుగుల రోడ్డు నిర్మాణం జరిగింది.

కానూరు ఆటోనగర్ ఆవిర్భావానికి కృషి

జవహర్ ఆటోనగర్ పారిశ్రామికంగా విస్తరించి అవసరాలకు సరిపడకపోవడంతో 1996లో మరో కొత్త ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సిందిగా వేమూరి అప్పటి టీడీపీ ప్రభుత్వాన్ని కోరారు. దీసీఎం చంద్రబాబు కానూరు ప్రాంతంలో 150 ఎకరాలలో కానూరు ఆటోనగర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. క్లస్టర్ నిధులతో అక్కడ రోడ్డు, డ్రైయిన్‌లు, విద్యుత్‌ను ఏర్పాటు చేశారు. నేడు కానూరు ఆటోనగర్‌లో 50 వేల మంది జీవానోపాధి పొందటానికి వేమూరి చేసిన కృషే కారణం.

క్లస్టర్ నిధులతో ఆటోనగర్ అభివృద్ధి

పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం 2002 లో క్లస్టర్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం పై అవగాహన కలిగిన వేమూరి అనేకసార్లు ఢిల్లీ వెళ్లి విజయవాడకు ఆటోక్లస్టర్ పథకాన్ని సాధించారు. హిందీ, ఇంగ్లీషుతో పాటు దేశంలోని ఐదు భాషలను అనర్గళంగా మాట్లాడే వేమూరి కేంద్ర ప్రభుత్వ అధికారులను తన వాక్ చాతుర్యంతో ఆకట్టుకొని ఆటోనగర్‌కు రూ. 32 కోట్ల నిధులు సాధించగలిగారు. ఈ నిధులతో ఆటోనగర్‌లోని ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసి డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించారు. ఆ నిధులతోనే కామన్ క్రిటికల్ మిషనరి సెంటర్, కామన్ ట్రేడ్ సెంటర్, ఐటీపీ, క్లస్టర్ భవనాలను నిర్మించారు.

కో ఆపరేటివ్ స్టోర్సుకు బీజం

కార్మికుల సంక్షేమానికి, జవహర్ ఆటోనగర్ మ్యూచువల్ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్సును ఏర్పాటు చేసి ఆటోనగర్ వాసులకు తక్కువ ధరకే నిత్యావసరాలు అందించారు. దీని ఆధ్వర్యంలో హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. హౌసింగ్ ప్రాజెక్టు ద్వారా 485 మంది కార్మికులకు సొంత ఇంటి కలను నిజం చేశారు. స్టోర్సు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి పరిశ్రమలకు కావాల్సిన పరిజ్ఞానం, నైపుణ్యత అందించాలని ఆయన ఆశయం.

ఐలా ఏర్పాటుకు అవిరళ కృషి

ఆటోనగర్ పై నగరపాలక సంస్థ అధికారులు ప్రజాప్రతినిధులు సవతి తల్లి ప్రేమ చూపిస్తుండటంతో స్వయం ప్రతిపత్తి కోసం ఆయన ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఏర్పాటుకు కృషి చేశారు. ఆటోనగర్‌లో వర్గ విభేదాల వల్ల కళాశాల ఏర్పాటుకు అడ్డంకులు ఏర్పడ్డాయి.

ఏటీఏ కార్యదర్శిగా సేవలు

ఆటోమొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యదర్శిగా ఆయన విశేషసేవలందించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు, వారి పిల్లల కోసం స్కాలర్‌షిప్‌ల పంపిణీ, జీవిత బీమా వంటి సౌకర్యాలు కల్పించారు.



కామన్ క్రిటికల్ మెషిన్ సెంటర్

మెషినరి

వేమూరికి పలువురి నివాళి



వేమూరి రాజేంద్రప్రసాద్ పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న గద్దె రామ్మోహన్, దేవినేని అవినాష్

ఆటోనగర్ : ఆటోక్లస్టర్ మేనేజింగ్ డైరక్టర్ వేమూరి రాజేంద్రప్రసాద్‌కు బుధవారం పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఐలా పాలకవర్గం, స్టోర్సు పాలకవర్గం, ఏటీఏ పాలక వర్గం, వివిధ సంఘాల నేతలు నివాళులర్పించారు. అశోక్‌నగర్ పప్పులమిల్లు సెంటర్‌లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టీడీపీ యువనేత దేవినేని అవినాష్ తదితరులు ఆయన మృత దేహన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల నిరసన

నూజివీడు టౌన్: ట్రిపుల్ ఐటీ నాలుగో సంవత్సరం విద్యార్థుల దాడికి నిరసనగా తృతీయ సంవత్సర విద్యార్థులు ఐత్రీ బ్లాక్ వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. నూజివీడ ట్రిపుల్ ఐటీలోని అధికారులకు విద్యార్థులు కొందరు తమకు సంబంధించిన విషయాలను చేరవేస్తున్నారనే అనుమానంతో నాలుగో ఏడాది విద్యార్థులు కొందరు మంగళవారం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఐ2, ఐ1 బ్లాకుల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేసి దాడి చేశారని తృతీయ సంవత్సర విద్యార్థులు ఆరోపించారు. రెసిడెన్షియల్ బ్లాక్‌గా ఉండే నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఉన్న తాధికారుల నుంచి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మొత్తం క్యాంపస్‌లోని క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నారు. అయినా ఐ1 నుంచి ఐ2కు సిబ్బంది క్వార్టర్స్ మీదుగానే విద్యార్థులను తీసుకువెళ్ళి దాడికి దిగటం, ట్రిపుల్ ఐటీలో పూర్తిగా క్రమశిక్షణ లోపిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్‌జీయూకేటీ ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థులు కోరుతున్నారు.

సెప్టెంబర్ ఏడున

రైతు సాధికార సంస్థ ముట్టడి

- ప్రతి జిల్లాలోనూ రైతు సాధికార సెల్ అవసరం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వెల్లడి

విజయవాడ సెంట్రల్ : ఒకే దఫా రైతు రుణ మాఫీ డిమాండ్‌తో సెప్టెంబర్ ఏడో తేదీన గన్నవరంలో రైతు సాధికార సంస్థ ముట్టడి నిర్వహిస్తున్నట్లు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు రైతాంగ డిమాండ్ల వారోత్సవాలను నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐకేఎస్ సమావేశంలో తీర్మానించినట్లు వివరించారు. వారం రోజుల పాటు అన్ని జిల్లాల్లో ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఏడో తేదీన జరిగే చలో గన్నవరం కార్యక్రమానికి రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుప ్ఉనిచ్చారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో బుధవారం రైతు సాధికారిక సంస్థ ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. వెంకయ్య మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రహసనంగా మారిందన్నారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2018లో ఒకేసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మిగిలిన రెండు విడతల రుణమాఫీలకు సంబంధించిన నిధులను ఒకేసారి విడుదల చేసి రైతులను రుణ విముక్తులను చేయాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల్లో రైతుల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు.

వ్యవసాయ విద్యార్థుల ఆందోళనకు మద్దతు

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు 22 రోజులుగా చేస్తున్న ఆందోళనకు మద్దతు పలుకుతున్నట్లు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ తెలిపారు.. విద్యార్థుల న్యాయమైన కోర్కెలను తీర్చని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం కార్యదర్శి యలమందరావు, కృష్ణా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కామల ఉమామహేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ జోషి, పరసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగాల ఎంపికకు ఉచిత శిక్షణ

ఒకటి నుంచి ప్రారంభం

మచిలీపట్నం-రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ ద్వారా ఆర్మీ పోస్టుల నియామకాలకు సంబంధించి సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి అక్టోబరు ఒకటో తేదీ వరకు నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు విజయవాడ స్టెప్ క్రిషి ఫీల్డ్ అధికారి సుబ్బరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 16,17 తేదీల్లో రాజీవ్ గాంధీ క్రీడా మైదానం విజయనగరంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ జరుగుతుందని, ఇందుకు గాను ఎంపిక చేసిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు యానాం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లా అభ్యరులు అర్హులని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణ ఆంధ్ర జాతీయ కళాశాల మచిలీపట్నం, ఎన్టీఆర్ స్టేడియం గుడివాడ, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం విజయవాడ, మండల పరిషత్ ఆఫీసు నూజివీడులలో జరుగుతుందని తెలిపారు. శిక్షణకు అక్టోబరు ఒకటో తేదీ నాటికి 17 సంవత్సరాల ఆరు నెలల వయస్సు ఉండాలని 23 సంవత్సరాలు దాటకూడదని పేర్కొన్నారు. శరీరంపై పచ్చబొట్లు ఉన్న వారు అనర్హులన్నారు. మచిలీపట్నం డివిజన్ పరిధిలోని విద్యార్థులు 9949522694 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు జిల్లా యువజన సంక్షేమాధికారి యుగంధర్ పర్యవేక్షణలో జరుగుతుందని ఆయన తెలిపారు.

సామాన్యుడికి అందుబాటులో ఇసుక

భూగర్భ వనరుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు



ఫెర్రి ఇసుక రేవులో అధికారులకు సూచనలు చేస్తున్న మైనింగ్ శాఖ మంత్రి వెంకట్ సుజయ్‌కృష్ణ రంగారావు

ఫెర్రి(ఇబ్రహీంపట్నం) : సామాన్యుడికి అందుబాటులో ఇసుక ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర భూగర్భ వనరుల శాఖ మంత్రి వెంకట సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. ఇబ్రహీంపట్నం ఫెర్రి ఇసుక రేవును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక రేవులో లోడింగ్, రవాణా చార్జీల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి ఇసుకను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూ. 700 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా అందేంచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఉచిత ఇసుక నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నప్పటికీ బహిరంగ మార్కెట్‌లో ఇసుక అమ్మకాలు ఎక్కువ మొత్తంలో జరుగుతున్నట్లు సమాచారం వస్తోందన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఇసుక నియంత్రణా కమిటీలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక ఉచిత విధానాన్ని స్వయంగా పర్యవేక్షించాలనే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌ల నుంచి జిల్లాలో ఎక్కడయినా ఇసుక రవాణా చేస్తే లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ ధర ఒకే విధంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, దీనిని అరికట్టడానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ పని చేస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 17 లారీలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర మైనింగ్ జియోలజీ శాఖ కార్యదర్శి డి.శ్రీధర్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్.సి.ఎమ్.రవీంద్రనాథ్ బాబు, డీఎస్‌పీలు పి.విజయ్‌పాల్, ఎం.బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వరుని పవిత్రోత్సవాలు 2 నుంచి

శ్రీకాకుళం (ఘంటసాల) : శ్రీకాకుళంలో గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబర్ రెండో తేదీ నుంచి 5వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శారదాకుమారి తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.


సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అశాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-విజామళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	వివేకం
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	సమరసింహారెడ్డి
జయరామ్	దువ్వాడ జగన్నాథమ్
కళ్యాణచక్రవర్తి	శివ
కపర్ది	ఫిదా
నవరంగ్	ఆనబెల్/జెంటిల్‌మన్
నీలిమ	అర్జున్‌రెడ్డి
రాజ్	అర్జున్‌రెడ్డి/వివిపి-2
రామ్‌గోపాల్	అర్జున్‌రెడ్డి
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	వివేకం
స్వర్ణప్యాలెస్	లై
శకుంతల	అర్జున్‌రెడ్డి
శైలజ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసమహల్	వివేకం
స్వాతి	వివేకం
సౌమ్య	అర్జున్‌రెడ్డి
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	వివిపి-2
యువరాజ్	వివేకం/ ఆనందోబ్రహ్మ/నేనేరాజు నేనేమంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	వివేకం/ వివిపి-2/అర్జున్‌రెడ్డి
స్వర్ణలక్ష్మి	అర్జున్‌రెడ్డి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయజానకినాయక

పటమట

దుర్గామహల్	అర్జున్‌రెడ్డి
రామకృష్ణ	ఆనందోబ్రహ్మ
వినాయక్	వివేకం
విజయలక్ష్మి (కానూరు)	వివేకం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	వివేకం/ ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస	వివిపి-2/ జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	వివేకం
శ్రీచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
శ్రీరామచంద్ర	అర్జున్‌రెడ్డి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	వివేకం

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	అర్జున్‌రెడ్డి
శివకృష్ణ(కొండపల్లి)	వివేకం /ఆనందోబ్రహ్మ

ఊర్వశి ఐనాక్స్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి
మీరజ్ సినిమాస్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం
వైస్క్రీన్స్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ
పీవీఆర్‌సినిమాస్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్‌బెల్, జెంటిల్‌మాన్
క్యాపిటల్‌సినిమాస్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జెంటిల్‌మాన్, ఖైదీబాండ్, జయ జానకి నాయక, ఆన్‌బెల్, ఫిదా, ది డార్క్‌టవర్
ఎల్‌ఈపీఎల్‌ఐనాక్స్	అర్జున్‌రెడ్డి, వివిపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, ఆన్‌బెల్, నేనేరాజు నేనేమంత్రి, జెంటిల్‌మాన్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	99, 107, 118	ఫారం ధర	92
చికెన్ విత్ స్కిన్	190	రిటైల్ ధర	107
చికెన్ స్కిన్‌లెస్	200	చికెన్ విత్ స్కిన్	150
		చికెన్ స్కిన్‌లెస్	177

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,03,500
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.41,000
వెండి (10 గ్రా)	రూ.410

క్రికెట్ ఫైనల్స్‌లో బెంగాల్ జట్టు గెలుపు


ట్రోఫీ అందజేస్తున్న బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రసాద్

లబ్బీపేట స్పోర్ట్స్ : మూలపాడులో జరుగుతున్న పాపులర్ ట్రోఫీ క్రికెట్‌టోర్నమెంట్ లో బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బెంగాల్ జట్టు గెలుపొంది ట్రోఫీ అందుకుంది. ఆంధ్రా, బెంగాల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసి చెరొక పాయింట్లు సాధించాయి. పాయింట్ల పరంగా బెంగాల్ జట్టు విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది. అనంతరం జరిగిన కార్యక్రమంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎం.ఎస్.కె.ప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి సిహెచ్.అరుణ్‌కుమార్, సెంట్రల్ జోన్ కార్యదర్శి కె.రమేష్, ఏసీఏ క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ కె.సూరత్‌వాలా పాల్గొన్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన క్రీడాకారులకు బహుమతులందజేశారు. సెప్టెంబరు 1, 2, 4 తేదీల్లో మూలపాడులోని ఏసీఏ స్టేడియంలో వన్ డే లిమిటెడ్ ఓవర్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏసీఏ కార్యదర్శి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో బెంగాల్, ఆంధ్రా టైగర్స్, ఆంధ్రా లైన్స్, ఆంధ్రా బుల్స్ జట్లు పాల్గొంటాయన్నారు.

సిటీ డైరీ

పుస్తకాల పంపిణీ

విషయం : విద్యార్థులకు పుస్తకాల పంపిణీ
సమయం : ఉదయం 9.30గంటలకు
వేదిక : 12వ డివిజన్ గోవిందరాజు స్కూల్, పటమట

సెమినార్

విషయం : ఈజ్ ఆఫ్ జాయింగ్ బిజినెస్ సెమినార్
సమయం : ఉదయం 11.00 గంటలకు
వేదిక : మినర్వా గ్రాండ్ హోటల్

మిలియన్ మార్చ్‌కు అనుమతివ్వండి

● పోలీసు కమిషనర్‌కు ఎన్జీవోల వినతి

ఆంధ్రజ్యోతి, విజయవాడ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగులు సెప్టెంబరు ఒకటోతేదీన విజయవాడలో నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతివ్వాలని ఎన్జీవో నేతలు పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్‌ను కోరారు. ఎన్జీవో నేతలు అశోక్‌బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, డి.రమణ, ఉల్లి కృష్ణ తదితరులు బుధవారం పోలీసు కమిషనరేట్‌లో సవాంగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి సుమారు ఐదు వేల మంది ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి బిషప్ అజరయ్య పాఠశాలకు చేరుకుంటారని, అనంతరం బహిరంగసభలో పాల్గొంటారని వివరించారు. అందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. భద్రతాపరంగా అన్ని అంశాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

కొలనుభారతి ఆలయాన్ని తీర్చిదిద్దాలి

● శివానందలహరి

గుణదల : కొలను భారతి ఆలయాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ప్రసాదంపాడులోని అమ్మవారి పీఠం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాసర సరస్వతీ ఆలయం తెలంగాణ పరిధిలో ఉన్నందున రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం శివపురం గ్రామంలోని కొలనుభారతి (సరస్వతీ) ఆలయాన్ని దానికి దీటుగా తీర్చిదిద్దాలని వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ఆరోగ్యశాఖ విభాగం అధ్యక్షురాలు సుధారాణి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధారాణి, ట్రస్టు సభ్యులు గోపిచంద్, కళావతి, జగన్నోహనరావు పాల్గొన్నారు.

11వ హిందీ దినోత్సవం 8న

చిట్టినగర్ : 11వ హిందీ దినోత్సవాన్ని వించిపేట మహ్మదాలీపురం ఉన్నత పాఠశాలలో సెప్టెంబరు 8వ తేదీన హిందీ ప్రేమీ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పరిషత్ కన్వీనర్ పి.విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు హిందీలో వ్యాసరచన, కబీరు పద్యాలు, హిందీ వ్యాకరణంలో క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. 8వ తేదీ ఉదయం పది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, గత ఏడాది పదో తరగతి హిందీలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేస్తారన్నారు. ఇతర వివరాలకు కన్వీనర్, నెంబర్ 9491755209ను సంప్రదించాలని కోరారు.

అర్జున్‌రెడ్డి ప్రదర్శనను నిలుపుదల చేయండి

● జాయింట్ కమిషనర్‌కు వైసీపీ నేతల ఫిర్యాదు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : సమాజంపై దుష్ప్రభావాన్ని చూపే విధంగా తెరకెక్కించిన 'అర్జున్‌రెడ్డి' చిత్రాన్ని నిలుపుదల చేయడంతోపాటు, ఆ చిత్ర దర్శక, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు నగర సంయుక్త పోలీసు కమిషనర్ బి.వి. రమణకుమార్‌కు ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళలు బుధవారం కమిషనరేట్‌కు వెళ్లి చిత్రానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు అసభ్యకరంగా ఉన్నాయని, యువతీ యువకులపై వాటి ప్రభావం పడుతుందని, సినిమా ట్రయలర్లను కుటుంబంతో కలిసి చూడాలన్నా ఇబ్బంది ఉందని పేర్కొన్నారు. ఈ చిత్ర ప్రదర్శనను నిలుపుదల చేయాలని, దర్శక, నిర్మాతలపై కేసులు నమోదు చేయాలని ఆ ఫిర్యాదులో కోరారు.

నేడు జరగాల్సిన హాకీ ఎంపికలు వాయిదా

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన మచిలీపట్నంలో జరగాల్సిన అండర్-14, 17 హాకీ ఎంపికలను వాయిదా వేసినట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శకుంతలాదేవి బుధవారం పేర్కొన్నారు. సెప్టెంబరు 1, 2 తేదీల్లో జరగాల్సిన హ్యాండ్‌బాల్, టేబుల్‌టెన్నిస్, త్రోబాల్, లాన్‌టెన్నిస్ ఎంపికలను కూడా వాయిదా వేశారని, తిరిగి ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఎస్‌జీఎఫ్ ఆఫ్ ఇండియా వారి తాజా ఉత్తర్వుల మేరకు తిరుపతిలో పాల్గొనే అండర్-14 క్రీడాకారులు 2004 తరువాత, అండర్-17 క్రీడాకారులు 2001 తరువాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. వారికి చదువు తరగతితో సంబంధం లేకుండా పుట్టిన తేదీ ఆధారంగా ఎంపిక నిర్వహిస్తారని, చదువుతున్న క్రీడాకారులు కూడా అండర్-17లో పాల్గొనవచ్చని, వారు తప్పనిసరిగా పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డ్‌తో హాజరు కావాలని, ఇతర వివరాలకు 9963578287 నెంబరులో సంప్రదించాలన్నారు.

చిరస్మరణీయుడు ఫాదర్ థెకమూరి

● మంత్రి కామినేని శ్రీనివాస్ ● వీధి బాలల పాఠశాలకు వేతనం నుంచి రూ.లక్ష విరాళం ప్రకటించిన మంత్రి



అంటోనీ థెకమురీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

నిరుపేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఆంధ్ర లయోలా కళాశాల పూర్వ రెక్టార్ ఫాదర్ అంథోని థెకమురీ చిరస్మరణీయులని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. లయోల కళాశాల ఆవరణ లో పూర్వ విద్యార్థుల సం ఘం ఆధ్వర్యంలో బుధవారం ఫాదర్ థెకమురి సంస్మరణ సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. థెకమురీ ఆఖరి కోరికగా వీధి బాలలు, అనాథ బాలల కోసం ఏర్పాటు చేసిన లయోల కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు మంత్రి కామినేని తన వేతనం నుంచి రూ. లక్ష విరాళాన్ని ప్రకటించారు. కార్పొరేషన్ పక్షాన థెకమూరి సంస్మరణ సభ ఏర్పాటు చేయడానికి మేయర్‌తో మాట్లాడ తానని చెప్పారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థినని చెప్పుకోవడం గర్వంగా ఉందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ హరీష్‌చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్న సమయంలో థెకమూరి ఇచ్చిన సలహాలు తన ఉన్నతికి దోహదం చేశాయని తెలిపారు. పూర్వవిద్యార్థుల సంఘం డైరెక్టర్ ఫాదర్ రెక్స్ ఏంజెలో తదితరులు మాట్లాడారు. ప్రినిపాల్ ఫాదర్ కిషోర్, నగర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు కామినేని పట్టాభి రామయ్య, .మోహనప్రసాద్, డాక్టర్ ఎం.సి. దాస్, పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు, వివిధ కళాశాలల ప్రతినిధులు, కళాశాల పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ స్టేడియంలో బక్రీద్ నమాజ్

లబ్బీపేట : బక్రీద్ సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే ఈదుల్ అజ్‌హ (బక్రీద్) నమాజ్‌ను ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ముస్లిం డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ తెలిపారు. సొసైటీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈదుల్ అజ్‌హ (బక్రీద్) నమాజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు రెండో తేదీ నమాజ్ నిర్వహిస్తామని, తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ఈద్ సందేశం, 7.30 గంలకు నమాజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మునిర్ అహ్మద్, మౌలానా మగ్బూల్, మన్సూర్ అహ్మద్, ముక్తార్ అలీ, షఫీలు తదితరులు పాల్గొన్నారు.

నవతరం కోసం
డాల్బీ అట్మాస్

● తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు
● డైరెక్టర్ ఆషిమ్ మాథుర్

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ : స్టీరియో ఫోనిక్... సిక్స్ ట్రాక్... డాల్బీ స్టీరియో... ఇవన్నీ కొన్ని తరాలను ఒక ఊపు ఊపేసిన సౌండ్ సిస్టమ్స్ అని, ఇప్పుడు నవతరం కోసం డాల్బీ అట్మాస్ అని డాల్బీ అట్మాస్ సౌండ్స్ సీనియర్ డైరెక్టర్ ఆషిమ్ మాథుర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఒక హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో మొత్తం 300 థియేటర్లలో డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దాదాపుగా ఐదు థియేటర్లలో ఈ సిస్టమ్ ఉన్నదని ఆయన తెలియజేశారు. తెలుగులో 50, దేశంలో 180 చిత్రాలు డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో విడుదలయ్యాయని ఆయన వివరించారు. తొలిసారిగా శివాజీ చిత్రాన్ని ఈ 'అట్మాస్' వెర్షన్‌లో నిర్మించారని, బాహుబలి చిత్రంలోనూ డాల్బీ అట్మాస్‌ను ఉపయోగించారని ఆయన వెల్లడించారు. చెన్నై, హైదరాబాద్‌లో మాకు మిక్సింగ్ యూనిట్లు ఉన్నాయని, త్వరలో మరిన్ని చిత్రాలు ఈ సిస్టమ్‌తో విడుదల కాబోతున్నాయని మాథుర్ తెలిపారు. డాల్బీ స్టీరియో అంటే తెర వెనుక, ప్రేక్షకుల వెనుక, కుడి, ఎడమల వైపు స్పీకర్లు ఉంటాయి. డాల్బీ అట్మాస్‌లో మాత్రం రూఫ్‌లోనూ సౌండ్ బాక్స్‌లు ఉంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని థియేటర్లలో ఈ సౌండ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టబోతున్నామని అని ఆయన చెప్పారు.

● మహా నరకం





ఈ రహదారి పేరు ఘనం.. రూపం భయంకరం. హెల్త్ వర్సిటీ నుంచి ఆటోనగర్‌కు వెళ్లే మహానాడు రోడ్డును చూస్తే మనం రాజధాని నగరంలోనే ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రయాణం నరకమే. అధికారులూ! ఇటు కాస్త దృష్టి సారించరూ!



ఇది జలపాతం కాదు. రెండు రోజులు కురిసిన వర్షాలకు బుడమేరు పొంగింది. ఆ నీటితో జి.కొండూరు మండలం వెల్లటూరు పడమర చెరువు నిండి పొంగి పొర్లుతున్న దృశ్యమిది. -జి.కొండూరు

దుర్గగుడి ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి

● దసరాలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి ● కృష్ణలంక హైవేపై రోడ్లను అభివృద్ధి చేయాలి
● అధికారుల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గగుడి ఫ్లైఓవర్ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు సామాగ్రి, ఎక్కువ మంది కూలీలను వినియోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సోమా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గగుడి ఫ్లైఓవర్ నిర్మాణపు పనుల వల్ల భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్న అంశంపై బుధవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని, ఈ మేరకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముందుగా కృష్ణలంక హైవేపై నాలుగు లైన్ల రోడ్లను అభివృద్ధి చేయాలని, అరకొర పనులు అన్నిటిని దసరా లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. కబేళా-సితార మధ్య ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయడంతో పాటు, గొల్లపూడి-షాబాద రోడ్డును కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. కుమ్మరిపాలెం వద్ద డ్రెయిన్ పనులు అడ్డంకిగా ఉన్నాయని సోమా కంపెనీ ప్రతినిధులు చెప్పడంతో, ఈ ఇబ్బందిని పరిష్కరించాలని కార్పొరేషన్ కమిషనర్ నివాస్‌కు సూచించారు. ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు కమిషనర్ వెల్లడించారు.

కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎన్‌హెచ్ ఎస్ఈ మోజస్, డీటీసీ మీరా ప్రసాద్, సబ్‌కలెక్టర్ హరీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

నాలుగు నెలల పాటు ట్రాఫిక్ మళ్లించాలి : సోమా

సోమా కంపెనీ ప్రతినిధులు ఫ్లైఓవర్ పనులు కొనసాగేందుకు నాలుగు నెలల పాటు ట్రాఫిక్‌ను మళ్లించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పోలీసులు ఈ అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. నాలుగు నెలల పాటు ట్రాఫిక్ మళ్లింపు అంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దసరా సమయంలో కూడా పనులు ఆగకూడదన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

● శారదా కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలో సీపీ గౌతమ్ సవాంగ్



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్



సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పటమట: విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. మెరిస్ స్టెల్లా ఆడిటోరియంలో బుధవారం శారదా కళాశాల ఇంటర్మీయట్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ గౌతమ్ సవాంగ్ తొలుత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబద్ధత, అంకితభావం, కష్టపడే లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఒకసారి లక్ష్యాన్ని నిర్ణయించుకున్న తరువాత కచ్చితంగా సాధించి తీరాలన్నారు. భారతదేశం చాలా గొప్పదేశమని, భారతీయులు కష్టపడి పనిచేసేతత్వం గల వారని పేర్కొన్నారు. అనేక దేశాలకు చెందిన పోలీసు అధికారులు తనతో పోలీసు వ్యవస్థపై సంప్రదింపులు జరుపుతారని తెలిపారు. శారదా విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ వై.రమేష్ బాబు మాట్లాడుతూ సమాజానికి, దేశానికి సేవ చేసే విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

పతకాలు అందజేత

కళాశాలలో చదివి ఆయా మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 11 మంది విద్యార్థులకు కంఠంనేని బాబూరాజేంద్రప్రసాద్ అవార్డులను ప్రదానం చేశారు. బంగారు, వెండి పతకాలను సీపీ గౌతమ్ సవాంగ్ అందజేశారు. సూరపనేని వెంకట గోపీకృష్ణ, ప్రణవ్, కడియాల లాస్యశ్రీ, సిద్దినేని లక్ష్యత్యాగి, స్వామి, గాయత్రీదేవి, వినిత్ చంద్రప్రసాద్, సురభి, శ్రీచంద్, భవ్యశ్రీ, స్నేహ సాహిత్య, లక్ష్మీ మేఘన, కె.అలేఖ్య, హేమ, కోనేరు దివ్య, వసుమతి పతకాలు అందుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో శారదా విద్యాసంస్థల ఎండీ వై.శారదాదేవి, డాక్టర్ కార్తీక్ మక్కినేని, జీఎం జి. విఘ్నేశ్వరరావు(జీవీ రావు) తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం



ద్వితీయ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టు

లబ్బీపేట స్పోర్ట్స్: నవ్యాంధ్ర రాజధాని విజయవాడ వేదికగా జరిగే జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తుందని ప్రభుత్వ ప్రత్యేక క్రీడా కార్యదర్శి ఎల్.వి.సుబ్రమణ్యం పేర్కొన్నారు. దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు రాష్ట్రాల క్రీడాకారులతో చక్కని వాతావరణంలో చాంపియన్‌షిప్‌ను నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు అభినందనీయులని అన్నారు. సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని ప్రోత్సహకాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం రేగు ఈవెంట్, డబుల్స్ విజతలైన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రేగు ఈవెంట్ మహిళా విభాగంలో తెలంగాణా మొదటిస్థానం, గోవా రెండు, ఏపీ, కేరళ మూడో స్థానంలో నిలిచాయి. పురుషుల విభాగంలో తమిళనాడుకు మొదటి స్థానం, ఏపీ రెండు, గోవా, కేరళలు మూడో స్థానంలో నిలిచాయి. డబుల్స్ మహిళా విభాగంలో తెలంగాణా మొదటిస్థానం, గోవా రెండు, కేరళ, కర్ణాటక మూడో స్థానాల్లో నిలవగా, పురుషుల విభాగంలో తమిళనాడు మొదటిస్థానం ఏపీ రెండు, కేరళ, తెలంగాణాలు మూడో స్థానాల్లో నిలిచాయి.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

గన్నవరం : సెప్టెంబర్ ఒకటి నుంచి ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని గన్నవరం వాహన పట్టుత్వ కేంద్రం ఇన్‌చార్జి జానకి రామమ్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రోడ్డు సేఫ్టీ కమిటీ, రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు విధాలుగా ప్రచారం చేయటం జరిగిందన్నారు. హెల్మెట్ లేకుండా మొదటిసారి దొరికితే రూ.100 జరిమానా విధిస్తామన్నారు. అదే వాహనదారుడు రెండవసారి దొరికితే లైసెన్స్‌ను సస్పెండ్ చేయటం జరుగుతుందన్నారు.


పంటను పరిశీలిస్తున్న అధికారులు

సాగు ధ్రువీకరణ పత్రాలతో రుణాలు

అజ్జంపూడి(గన్నవరం) : కౌలు రైతులు వ్యవసాయ శాఖ జారీ చేసే సాగు ధ్రువీకరణ పత్రాల ద్వారా ఎటువంటి హామీ లేకుండా పంట రుణాలను పొందవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారిణి ఎన్ఎల్ తేజస్వీ అన్నారు. మండల పరిధిలోని అజ్జంపూడిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వరి పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో ఆమె మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడితే అధిక దిగుబడులు వస్తాయని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ రాయితీ పొందవచ్చని తెలిపారు. సర్పంచ్ కంచర్ల అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు గంటా జాన్, ఎంపీఈవోలు జ్యోతి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాలకు ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్: నూజివీడు రోడ్డులోని ఆదిత్య బదిరుల పాఠశాల నిర్వహణార్థం జె.ఎమ్.జె విద్యాసంస్థ ఉద్యోగి కె.లూర్దురెడ్డి ఏంజెల్ దంపతులు రూ. మూడువేలు ఆర్థిక సహాయాన్ని ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణకు అందజేశారు. ఈ పాఠశాలలోవున్న 60మంది విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. అమెరికాలో చదువుకుంటున్న తమ కుమార్తె అర్పిత జన్మదినాన్ని పురస్కరించుకుని లూర్దురెడ్డి దంపతులు దివ్యాంగ విద్యార్థుల మధ్య గడిపి ఆర్థిక సాయం అందించారు.

విచ్చలవిడి ఖర్చుతోనే నంద్యాల విజయం

హనుమాన్‌జంక్షన్: నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేయడంతో పాటు పెద్దఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, అందువల్లే అక్కడి టీడీపీ అభ్యర్థి విజయం సాధించాడని పిసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు అన్నారు. బుధవారం ఉదయం కాకినాడ వెళుతూ మార్గం మధ్యలోని అభయాంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఎక్కువ రోజులు గల్లీగల్లీలో ప్రచారం చేయటం హాస్యాస్పదం అన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ కూడా తన అసమర్థత ఈ ఎన్నికల్లో చాటుకున్నాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన 20మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లి విజయం సాధించాలన్నారు.


వేలేరులో పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్

ముగిసిన రెవెన్యూ సదస్సులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలో మీఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సులు ముగిశాయి. ఈనెల ఒకటి నుంచి ప్రారంభమైన సదస్సులు మంగళవారం నాటికి ముగించారు. ఈ సదస్సుల్లో మండలంలోని 27 రెవెన్యూ గ్రామాల నుంచి 631 అర్జీలు అందాయి. 120 పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందించారు. 400 పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 100 కౌలురైతు గుర్తింపుకార్డులను పంపిణీ చేశారు. 29వ తేదీవరకు వచ్చిన అర్జీలను సెప్టెంబర్ ఒకటి నుంచి పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. అడంగల్ సవరణలు, 1 బి రిజిష్టర్ సవరణలు ఉన్నాయని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు తదితర తేడాలను సవరిస్తామన్నారు.

విద్యతో వెనుకబాటుతనం అంతం

ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

కేసరపల్లి(గన్నవరం)

సమాజంలో ఏ కులమైనప్పటికీ విద్య ద్వారానే వెనుకుబాటు తనాన్ని అధిగమించవచ్చని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లిలో బుధవారం వడ్డెర సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంఘ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వడ్డెర కులస్తుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. తమ పిల్లలను ఉన్నత చదువులను చదివించాలని సూచించారు. అప్పుడే అభివృద్ధి చెందుతారన్నారు. గ్రామంలోని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పక్కా డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. అర్హులైన పేదలతో పాటు ఊర చెరువు అభివృద్ధి కోసం ఇళ్లు తొలగించిన 27 కుటుంబాలకు త్వరలోనే నివేశనా స్థలాల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థలాలను గుర్తించి లేఅవుట్లు, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ ఈ కాలనీ టీడీపీ హయంలోనే మూల్పూరునగర్‌గా ఏర్పడి అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎమ్మెల్యేగా బాలకృష్ణరావు ఎంతో కృషి చేశారని చెప్పారు. మళ్లి టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వడ్డెర సంఘం అధ్యక్షుడు బండారు సత్యానారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణరావు , బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మి, ఎంపీపీ పట్రా కవిత వైస్ ఎంపీపీ గొంది పరం దామయ్య, సర్పంచ్ సాతులూరి శివనాగరాజ కుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, ఎంపీటీసీ సభ్యుడు నెరుసు శ్రీనివాసరావు, రాజులపాటి పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వంశీ

విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చలసాని

హనుమాన్‌జంక్షన్: నంద్యాల ఉప ఎన్నిక ఫలితాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు 2019 ఎన్నికలు మరింత ఎక్కువ స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలని జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణప్రసాద్ జన్మదిన వేడుకలను జంక్షన్ టీడీపీ కార్యాలయంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిరుమామిళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలనకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నారు అనడానికి నంద్యాల ఉప ఎన్నిక విజయమే నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో కూడా రాష్ట్రంలోని అన్నిస్థానాల్లోనూ టీడీపీ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే శక్తి టీడీపీకే ఉందన్నారు. చిరుమామిళ్ల జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర బందరు ఎంపీ కె నారాయణ, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్‌లు చిరుమామిళ్లకు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వీరమాచినేని సత్యప్రసాద్, కొల్లి వెంకట్రావు, ఎర్రంశెట్టి రామాంజనేయులు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, యనమదల సుధాకర్, వరిగంజి కిషోర్, పెయ్యలనాని, సరిపల్లి అద్భుతరావు తదితరులు పాల్గొన్నారు.


చిరుమామిళ్ల జన్మదిన వేడుకల్లో చలసాని


పొగలు వస్తున్న బస్సు

సీఎన్‌జీ బస్సులో పొగలు

●భయంతో దిగిన ప్రయాణికులు

నున్న (విజయవాడ రూరల్) : విజయవాడ - నూజివీడు ఆర్ అండ్ బీ మార్గంలో తిరిగే 308 (సర్వీసు) మెట్రో బస్సులో పొగలు రావడంతో ప్రయాణీకులు భయంతో దిగిన సంఘటన బుధవారం నున్నలో జరిగింది. విజయవాడ - విస్సన్నపేటల మధ్య 308 సర్వీసును గవర్నర్‌పేట2 డిపో నుంచి నడుస్తోంది. నున్న చెరువు సెంటర్‌కు మధ్యాహ్నం 12.30 గంటలకు చేరింది. చేరిన కొద్ది సేపట్లో ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. గమనించిన ప్రయాణికులు భయంతో దిగిపోయారు. కాగా ఏలాంటి ప్రమాదం జరగలేదు.

మోడల్ పంచాయతీగా నున్న

నున్న (విజయవాడ రూరల్) : గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ సహకారంతో నున్న పంచాయతీని మోడల్‌గా అభివృద్ధి చేయనున్నట్లు విజయవాడ రూరల్ వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు తెలిపారు. అభివృద్ధి పనులను ఇప్పటికే రూ.2.55 కోట్లు నిధులు విడుదలైనట్లు చెప్పారు. నున్నలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నున్న - గుణదల రోడ్డు అభివృద్ధికి రూ.2 కోట్లు, బిసీ ఏరియా డ్రైనేజీ అభివృద్ధికి రూ.40 లక్షలు, షిప్ మార్కెట్‌కు రూ.7.50 లక్షలు విడుదల అయ్యాయని వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి పోలారెడ్డి సాంబిరెడ్డి నున్న శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కలికోటి శ్రీనివాసరెడ్డి , కాటూరి శ్రీనివాసరావు, మాదు రాంప్రసాద్, తగరం చంటి, మాధవరావు, లెనిన్, బిహెచ్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జీతం శ్రీనివాసరావు


నియామక పత్రాలను అందుకుంటున్న రాణి, జ్యోతి

బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రాణి

ఉంగుటూరు: మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కొవ్వల రాణి, ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి జ్యోతి నియమితులయ్యారని జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ మహిళలను అన్ని రంగాల్లో భాగస్వాములను చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు పత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. బీజేపీ నాయకులు నాదెండ్ల మనోహర్, పవన్ కుమార్, కానూరి శేషుమాధవి, పద్మలత, రోహిణి, మల్లేశ్వరి వారిని అభినందించారు.

ఉపాధి హామీ హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సూరంపల్లి(గన్నవరం) : మండల పరిధిలోని సూరంపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ సభ జరిగింది. దీనిలో జిల్లా రిసోర్స్ పర్సన్ సూర్య ప్రకాష్ పాల్గొని గడిచిన ఏడాది కాలం పనులపై సమీక్షించారు. తొలుత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ఈ ఏడాది రెట్టింపు పనులు కేటాయించి కూలీలకు పని కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

అథ్లెటిక్స్ ట్రాక్ వేస్తామని..!

- ఉపాధి కింద మట్టి తోలివదిలేశారు.
- ముందుకు సాగని ట్రాక్ పనులు
- వర్షం కురిస్తే చెరువులా మారుతున్న నున్న హైస్కూల్ గ్రౌండ్



ట్రాక్ నిర్మాణానికి నోచుకోని నున్న జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం

నున్న (విజయవాడ రూరల్) : గ్రామీణ ప్రాంతాల్లోని హైస్కూళ్ల క్రీడా మైదానాల్లో క్రీడా సౌకర్యాలు కల్పిస్తామన్న ప్రభుత్వ హామీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కానరావటంలేదు. ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.ఐదు లక్షలతో అథ్లెటిక్స్ ట్రాక్, ఇతర క్రీడా సౌకర్యాలు కల్పిస్తామంటూ ఉన్న గ్రౌండ్‌ను తవ్వి వదిలేశారు. ఫలితంగా అది విద్యార్థులు ఆడుకునేందుకు ఏ మాత్రం ఉపయోగకరంగా ఉండటం లేదు.

ఉపాధి హామీ పథకం కింద రూ.ఐదు లక్షలతో ట్రాక్ నిర్మాణం చేస్తామంటూ అధికారులు నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మట్టి తోలి వదిలేశారు. ఉపాధి పథకం పర్యవేక్షణ అధికారులు లేకపోవటం, కూలీలు పనులకు రాకపోవటంతో ఆరు నెలల నుంచి నున్న హైస్కూల్ గ్రౌండ్‌లో ట్రాక్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. వర్షం కురిస్తే గ్రౌండ్ మొత్తం చెరువులా మారుతోంది. అంతేగాకుండా విద్యార్థులు తరగతులకు వెళ్లాలంటే పెద్ద సమస్యగా మారింది. పలుమార్లు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం. పాఠశాల విద్యార్థులు క్రీడలు ఆడుకునే సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో గ్రౌండ్ అభివృద్ధి పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపేశారు. నున్న హైస్కూల్‌లో సుమారు 800 మంది విద్యార్థులు ఉన్నారు. ఉన్న కాస్త గ్రౌండ్‌ను తవ్వేసి వదిలేయటంతో ఆటలు ఆడుకునే అవకాశం కూడా లేకుండా పోయింది.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకం కింద నున్న హైస్కూల్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలని, ట్రాక్ నిర్మాణ పనులతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



జూపూడికి స్వాగతం పలుకుతున్న శరత్‌బాబు

జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

హనుమాన్‌జంక్షన్: ప్రతిపక్ష నాయకుడు జగన్ నోరుఅదుపులో పెట్టుకోకపోతే రాష్ట్రంలో వైసీపీ 2019 ఎన్నికల అనంతరం కనుమరుగు కాక తప్పదని టీడీపీ అధికార ప్రతినిధి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఏలూరు నుంచి విజయవాడ వెళుతూ హనుమాన్‌జంక్షన్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్‌బాబు ఆధ్వర్యంలో జూపూడికి సాదర స్వాగతం లభించింది. అనంతరం జూపూడి మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై చీటికిమాటికి నోరుపారేసుకుంటున్న జగన్‌ను ప్రజలు ఛీత్కరిస్తున్నారన్నారు. నాయ కులు పండునాగార్జున, గరికముక్కుసతీష్‌బాబు, పండు నాగరాజు, కాండ్రు అజయ్, తోకల నాగరాజు, చౌటపల్లి సుదీర్, బొకినాల సాంబశివరావు, బేతాళప్రమోద్, సదర్ల కిషోర్ సుధాకర్ పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ కరపత్రం విడుదల

హనుమాన్‌జంక్షన్: కాంట్రిబ్యూటరీ పింఛన్‌స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాన్ని బుధవారం బాపులపాడు తహసీల్దార్ కలగర గోపాలకృష్ణ విడుదల చేశారు. పాత పింఛన్ స్థానంలో ప్రవేశపెట్టిన కొత్తసిపిఎస్ విధానం కాంట్రిబ్యూటరీ పింఛన్ పథక ఉద్యోగులకు తీరని నష్టం చేకూర్చుతోందని ఆ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ చేపట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.

ముగిసిన పశువైద్యుల శిక్షణ తరగతులు

కేసరపల్లి(గన్నవరం) మండల పరిధిలోని కేసరపల్లి ఎన్‌టిఆర్ వెటర్నరీ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న పశువైద్యుల శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసాయి. ముగింపు సభలో విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మూడు రోజులపాటు నేర్చుకున్న పరిజ్ఞానంతో పశువులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. వైద్యులు రోజురోజుకు వచ్చే మార్పులపై అధ్యాయనం చేస్తుండాలన్నారు. వైద్యులు నిత్యం విద్యార్థితో సమానమని పశువుల రోగాల నిర్ధారణపై దృష్టి సారించాలన్నారు. స్థానిక భోధన ఆస్ప త్రిలో వివిధ పశువులకు చేసే చికిత్సను ప్రాక్టికల్స్ ద్వారా వివరించారు. మాజీ అసోసియేట్ డీన్ డాక్టర్ కావూరి సదాశివరావు, ప్రొఫెసర్ ఎస్ జగదీశ్వరరావు, కన్వీనర్ వైకుంఠరావు, డాక్టర్ లక్ష్మీరాణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పివిఎస్ కిషోర్ డాక్టర్ రఘునాథ్, డాక్టర్ ఎస్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీనివాస్‌కుమార్ పాలొన్నారు.

పేదలకు అండ చంద్రన్న బీమా

ముస్తాబాద(గన్నవ రం) పేద ప్రజలకు అండగా చంద్రన్న బీమా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. మండల పరిధిలోని ముస్తాబాదలో మృతి చెందిన వెంకటేశ్వరరావు కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా తక్షణ సహాయం రూ.ఐదువేలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు మట్టి ఖర్చులకు ఇబ్బందులు పడకూడదనే సహజ మరణం పొందిన చంద్రన్న బీమా ద్వారా రూ. 30వేలు ప్రభుత్వం ఆ కుటుంబానికి అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కనగాల ప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షుడు మేచినేనిబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ బాజీ టీడీపీ నాయకులు మేడసాని శ్రీనివాస చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ టీడీ పీ కార్యదర్శి కూరేటి శ్రీకాంత్ తండ్రి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గన్నవరం: ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన గొల్లపల్లి హర్షితాకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.40వేల చెక్కును బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ అందజేశారు. పార్టీలకు అతీతంగా రోగులందరికీ సీఎం సహాయనిధి మంజూరు చేయించటం జరిగిందన్నారు.పడమట సురేష్, ఏఎంసీ డైరెక్టర్ గొన్నూరు సీమయ్య, మరీదు రాంబాబు పాల్గొన్నారు.



ఊర చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీ

ఊరచెరువు సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం

గన్నవరం: గన్నవరం నడిబొడ్డున ఉన్న ఊరచెరువును సుందరవనంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. బుధవారం రూ.15కోట్లతో గన్నవరం-సూరంపల్లి అభివృద్ధి చేసే రోడ్డు పనులను పరిశీలించటతో పాటు ఊరచెరువును చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా పనులు జరగాలని చెప్పారు.

పదవీ విరమణ వరంగా భావించాలి



స్వరూపరాణి దంపతులను సత్కరిస్తున వంశీ

గన్నవరం : పదవీ విరమణ చేయటం ప్రభుత్వం ఇచ్చిన వరంగా భావించాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణకుమారి అన్నారు. బుధ వారం స్థానిక రోటరీ ఆడిటోరియంలో జరిగిన గన్నవరం సీడీపీవో వణుకూరి స్వరూపరాణి పదవీ విరమణ అభినం దన సభ జరిగింది. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీడీ మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వర్తించి విజయవంతంగా 32సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేయటం అభినందనీయమన్నారు. పని చేసిన ప్రతి చోట అక్కడి వారి మన్ననలను పొందేవారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మాట్లాడుతూ నీతి, నిజాయితీతో పని చేసే అధికారులకు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, ప్రజల గౌరవ అభిమానం తప్పక లభిస్తుందన్నారు. ఎంపీపీలు పత్రా కవిత, వైస్‌ఎంపీపీ గొంది పరందామయ్య, గుదె ఇందిర, ఎంపిడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, ఉయ్యూరు సీడిపివో అన్నపూర్ణ దేవి, ఎంఈవో బిజి మార్గరెట్, సూపర్ వైజర్‌లు పద్మావతి, సత్యవాణి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్వరూప రాణి దంపతులను ఘనంగా సత్కరించారు.

మట్టి వినాయకుడిని పూజించాలి



హనుమాన్‌జంక్షన్ రూరల్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్‌రావు సూచించారు. బాపులపాడు మండలం వీరవల్లిలోని పోలీస్ స్టేషన్ ఎదురు విఘ్నేశ్వరుడి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన 11 అడు గుల మట్టిగణపయ్య విగ్రహాన్ని డాక్టర్ దాసరి దర్శించుకున్నారు.

నూజివీడు రోడ్డులో ..

స్థానిక నూజివీడురోడ్డులో గూడపాటి మధు రాజ రత్నశేఖర్ కాంప్లెక్స్ వద్ద చలువపందిరి వేసి గణపయ్య మట్టివిగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆరవరోజు బుధవారం కమిటీ సభ్యులు యనమదల ఈశ్వర్‌రావు, చింతాకాళికా వరప్రసాద్, వి.పాండురంగమల్లేశ్వరరావు నేతృత్వంలో వేదమంత్రాలనడుమ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

రైతుల రుణాలు మాఫీ చేయాలి

గన్నవరం : రైతుల రుణాలన్నీ వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలను ఇచ్చేందుకు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మూడు బొమ్మల సెంటర్‌లో రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై సభ నిర్వహించారు. దీనికి మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కేశవరావు మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో ఉందన్నారు. 80 శాతం భూములు కౌలు దారులు పంటలు పండిస్తున్నారని చెప్పారు. వారికి రుణాలు ఇవ్వటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికలలో బిజేపీ టీడీపీ ఇచ్చిన వాగ్ధానాలు ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 160 సంఘాలు ఐక్య వేదిక ఏర్పడి పోరాటాలకు సమయత్తం అవుతున్నాయన్నారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ రుణాలు ఇవ్వక, గిట్టు బాటు ధర కల్పించక అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు.

ఇద్దరు అనుమానితులు సీసీఎస్‌కు అప్పగింత

కంకిపాడు : సెల్ ఫోన్ల దొంగతనం కేసులో ఇద్దరు అనుమానితులను సీసీఎస్ పోలీసులకు అప్పగించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మండలంలోని తెన్నేరులో ఓ వ్యక్తి సెల్ పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు మంతెన గ్రామానికి చెందిన ఎం.క్రాంతి, తెన్నేరుకు చెందిన దినేష్ అనే ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని సీసీఎస్ పోలీసులకు అప్పగించారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గురువారం ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు కానూరులో పాదయాత్రలో పాల్గొంటారు. 9.30 నుంచి 10.30 వరకు కార్యాలయంలో ఉంటారు. మధ్యాహ్నం 3కు సచివాలయంలో ఉంటారు.

పారిశుధ్య సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

● ప్రొద్దుటూరులో డ్రెయినేజీ నిర్మాణానికి రూ.20 లక్షలు

ప్రొద్దుటూరు (కంకిపాడు) : పారిశుధ్య సమస్యల పరిష్కారంలో పంచాయతీ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశించారు. మండలంలోని ఉప్పులూరు బీసీ కాలనీలో బుధవారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. రోడ్డుపై డ్రెయినేజీ, వర్షం నీరు నిల్వ ఉండడంతో అధికారులతో మాట్లాడారు. డ్రెయినేజీలు బాగు చేసేందుకు అవసరమైన తన వద్ద ఉన్న ఎక్స్‌కవేటర్‌ను పంపిస్తానని కార్యదర్శికి సూచించారు. పైపులైను ఉండడంతో దాంతో పని కాదని కార్యదర్శి సమాధానమిచ్చారు. అదనపు సిబ్బందిని నియమించి మురుగు పోయేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బీసీకాలనీలో పర్యటించారు. ఇళ్ల ముందు డ్రెయినేజీ ప్రవాహానికి అడ్డంగా వేసిన మట్టి, కంకర తొలగించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండలరావు, ఎంపీపీ దేవినేని రాజా, ఈవోఆర్డీ దివాకర్, కార్యదర్శి కృష్ణ, టీడీపీ నేతలు డీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకు రూ. 20 లక్షలు

మండలంలోని ప్రొద్దుటూరు బీసీ కాలనీలో డ్రెయినేజీ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన రూ.20 లక్షలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ బుధవారం మంజూరు చేశారు. బీసీ కాలనీలో పర్యటించిన ఆయన డ్రెయినేజీ నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



సోమేశ్వరాలయం రాజగోపుర నిర్మాణ పనులు

ముమ్మరంగా రాజగోపురం పనులు

ఉయ్యూరు : ఉయ్యూరులో జగదాంబా సమేత సోమేశ్వర స్వామి ఆలయం వద్ద రూ.35 లక్షలతో రాజగోపుర నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి నొంది, ఘన చరిత్ర కలిగిన సోమేశ్వరస్వామి ఆలయం వద్ద రాజగోపురం లేని నేపథ్యంలో దేవాదాయ శాఖ, దాతల సాయంతో రాజగోపురం నిర్మిస్తున్నామని ఆలయ పాలకవర్గ కమిటీ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. చిలకలూరిపేటకు చెందిన శిల్పులు, పని వారు నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారని, త్వరలో నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

నేడు పోరంకిలో విద్యుత్ కోతలు

పోరంకి (పెనమలూరు) : పోరంకి గ్రామంలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం గురువారం విద్యుత్ కోత విధించనున్నట్లు ఏఈ దేవినేని దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రామం అంతా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విడతల వారీగా ఎక్కడపని ముగించుకొన్న చోట అక్కడ వెంటనే సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గేదెల దొంగలు అరెస్టు

కానూరు (పెనమలూరు) : పశుపోషకుడు ఇంట పాడిగేదెను దొంగిలించి అమ్మకం చేస్తున్న గేదెల దొంగలను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కానూరుకు చెందిన గుడిపాటి శ్రీనివాసరావు ఇంటి చావిడిలో కట్టివేసిన పాడిగేదెను ఈనెల మూడో తేదీన గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఆ గేదెను అమ్మకానికి పెట్టిన అశోక్‌కుమార్, కరివేపాకుతోట ప్రాంతానికి చెందిన మల్లిపెద్ది రాజు, మహేష్ రాజులను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చారు. పాడిగేదెను పశుపోషకుడికి అప్పగించారు.

పెనమలూరు ఇన్‌చార్జ్ సీఐగా శివాజీ

పెనమలూరు : పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శివాజీరావును నియమించారు. ఆయన మంగళవారం నుంచి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ దామోదరావు కొద్దిరోజులు సెలవు పెట్టారు. ఆయన ప్రస్తుతం పెనమలూరు, పటమట పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్నారు. దీంతో వీఆర్‌లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శివాజీ పెనమలూరు స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు.

అన్నదానం నేడు

ఉయ్యూరు : శ్రీదాసాంజనేయ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ సెంటర్‌లో వినాయక మండపం వద్ద గురువారం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు బుధవారం పేర్కొన్నారు. గణపతి నవరాత్రులు సందర్భంగా రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, సెప్టెంబరు మూడో తేదీన నిమజ్జనం నిర్వహించ నున్నట్లు తెలిపారు. పంచాయతీబజార్‌లోని అన్నే బాబురావు మిల్లువద్ద వినాయక చవితి మండపంలో గురువారం ఉదయం మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

సరిహద్దు ఘర్షణ : ఒకరిపై దాడి

కానూరు (పెనమలూరు) : ఇంటి సరిహద్దు విషయంగా జరిగిన వివాదంతో ఒకరిపై దాడి జరిగింది. కానూరు వినాయక నగర్‌కు చెందిన ముల్లంగి క్రాంతి శేషవర్ధనరావు ఇంటి పక్కన బ్రహ్మయ్య నూతన భవన నిర్మాణం చేపట్టాడు. దీంతో సరిహద్దు విషయమై ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. బ్రహ్మయ్య కొడుకు సుభాష్ శేషవర్ధనరావుపై కర్రతో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదుపై పోలీసులు కేసు విచారిస్తున్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ఉయ్యూరు : బడుగు, బలహీన వర్గాలతోపాటు అగ్రవర్ణాల్లో పేదల ఆరోగ్య సమస్యలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందించడం ఓదార్పేనని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 17 మందికి మంజూరైన రూ.5,18,200 చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.

బడుగు, బలహీన వర్గాలేకాక అగ్రకులాల్లో పేదల వైద్యం ఖర్చుల కోసం ఆస్తులు అమ్మడమో, కుదువపెట్టడమో చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని జబ్బులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించు కోలేని వారికి సీఎం చంద్రబాబు సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశాలల్లో చెల్లించిన బిల్లులు తెస్తే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. టీడీపీ మండల అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, కె.అంజిబాబు, బి.పిచ్చిరెడ్డి, నాగభూషణం, సిహెచ్.ప్రవీణ్ బాబు, కొండా ప్రవీణ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు క్షమించాలి

● ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కంకిపాడు : నెల రోజులపాటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడి ఉంటే క్షమించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పార్టీ మండల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే పరిటాల రవి జయంతి సందర్భంగా రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నంద్యాల, కాకినాడ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేనందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికల ఫలితాలతో వైసీపీ చాప చుట్టేయడం ఖాయమన్నారు. ఆ పార్టీనుంచి ఎమ్మెల్యే, నేతలు, కార్యకర్తలు టీడీపీలోకి వచ్చేందుకు క్యూ కడుతున్నారన్నారు. అవినీతి నేతలను పక్కన పెట్టి మిగిలిన వారిని మాత్రమే ఆహ్వానించనున్నట్లు తెలిపారు. నంద్యాల గెలుపులో కీలకపాత్ర పోషించిన నియోజకవర్గ నేతలు, కార్యకర్తలను అభినందించారు. సమావేశంలో ఎంపీపీ దేవినేని రాజా, పీహెచ్‌సీ చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ సుదిమళ్ల రవీంద్ర, జిల్లా నేత బొప్పూడి శివరామకృష్ణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అన్నే రామారావు, ఎస్సీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు దొప్పలపూడి నాగేశ్వరరావు, కోలవెన్ను అచ్చియ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామఅధ్యక్షులు, ఎంపీటీసీసభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

కంకిపాడు : పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విద్యాశాఖ అధికారులు, సర్వశిక్ష అభియాన్ ఏఈ లోకేంద్రనాథ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో సర్వశిక్ష అభియాన్ ద్వారా శిథిలావస్థకు చేరిన పాఠశాలల మరమత్తులకు ఉప్పులూరు ఎంపీయూపీ స్కూల్‌కు రూ.లక్ష, తెన్నేరు ఎంపీపీఎస్ రూ.75 వేలు, నెప్పల్లి ఎంపీయూపీకి రూ.లక్ష, లక్ష్మీపురం (వెల్దూరు) రూ.1.40 లక్షలు, గొడవర్రు జెడ్పీహెచ్ఎస్‌కు రూ.1.95 లక్షలు చొప్పున మొత్తం సుమారు రూ.6.50 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించేందుకు దివీస్ ల్యాబరేటరీస్ ముందుకొచ్చిందని అవసరమైన పాఠశాలలను గుర్తించి వివరాలు తెలియజేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గుడ్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కార్యదర్శి వేమూరి వెంకట రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి కనకమహాలక్ష్మి, సర్వశిక్ష అభియాన్ ఏఈ లోకేంద్రనాథ్ పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ దేవినేని రాజా

సెల్ టవర్ల ఏర్పాటుపై నోటీసులు

కంకిపాడు : కంకిపాడు పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన సెల్ టవర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కార్యదర్శి బి.సుధాకర్‌బాబు చెప్పారు. స్థానిక విలేకరులతో బుధవారం మాట్లాడుతూ గ్రామ పరిధిలో మొత్తం ఆరు సెల్ టవర్లు ఉన్నాయన్నారు. ఈ టవర్లు గ్రౌండ్ చేసే సమయంలో పంచాయతీలకు రూ.25 వేలు, ఏటా రూ.2 వేలు లైసెన్స్ చెల్లించాల్సి ఉందన్నారు. అటువంటివి చెల్లించకుండానే టవర్లు ఏర్పాటు చేశారని, దీంతో రిలయన్స్, బీఎస్ఎన్ఎల్ సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. మిగిలిన వాటికి కూడా త్వరలో జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో బ్లడ్ గ్రూపింగ్

లబ్బీపేట : సిద్ధార్థ మహిళా కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో కళాశాల బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించారు. దాదాపు 900 మంది విద్యార్థినులు పాల్గొని బ్లడ్ గ్రూపింగ్ చేయించుకున్నారు.

ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కె.సరళ, టి.నాగరాణి, రెడ్ రిబ్బన్ కన్వీనర్ కె.కవిత పాల్గొన్నారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 25, వంకాయలు 24/22, బెండకాయలు 12, మిర్చి 18, కాకరకాయలు 11, బీరకాయలు 12, క్యాబేజీ 19, క్యారెట్ 44, దొండకాయలు 13, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 20, గోరుచిక్కుడు 17, దోసకాయలు 10, సొర కాయ 10/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 38/22, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 25, కీరదోస 19, బీన్స్ 53, క్యాప్సికం 43, చిలగడదుంప 28, కొత్తిమీర కట్ట 12/16, పుదీనా 3/7, ముల్లంగి 7, బజ్జీమిర్చి 24, నిమ్మకాయలు డజను 8/6 (నిన్నటివి)





రైతులకు అవగాహన కలిగిస్తున్న ఆత్మ ఏడీఏ జయప్రద, ఏవో శ్రీనివాస్, ముదునూరు పీఏసీఎస్‌లో వ్యవసాయ సాంకేతిక పద్ధతులను వివరిస్తూ...

అధిక దిగుబడులతో నీటి పొదుపు

● నీటి వినియోగ సామర్థ్యంపై శిక్షణ ● ఆత్మ ఏడీ జయప్రద

ముదునూరు (ఉయ్యూరు) : వరిసాగులో తక్కువ నీటిని ఉపయోగించి ఎక్కువ దిగుబడులు సాధించడం ద్వారా నీటిని పొదుపు చేయవచ్చని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) అసిస్టెంట్ డైరెక్టర్ జె.ఎస్.జయప్రద సూచించారు. ప్రధాన మంత్రి కృషి సంచయ్ యోజన ద్వారా నీటి కుంటలు, నీటి వినియోగ సామర్థ్యంపై ముదునూరులో బుధవారం రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె రైతులకు నీటి యాజమాన్యం, సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. తుంపర సేద్యం ద్వారా నీటి పొదుపేకాక పైరులో కలుపు నివారణ, తద్వారా అధిక దిగుబడుల సాధనను తెలియజేశారు. డ్రిప్ పద్ధతి ద్వారా పైరుకు నీరందిస్తే నాణ్యత పెరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్.శ్రీనివాస్ వివరించారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆత్మ ఏటీఎం రజియాసుల్తానా, పీఏసీఎస్ అధ్యక్షుడు సీతారామచౌదరి, సర్పంచ్ పి.శ్రీనివాసరావు, ఎంపీ ఈవో మహంతి, రెడ్డినాయక్ పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీ వద్దు

● పనులు వేగంగా చేయండి ● ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పోరంకి (పెనమలూరు) : నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల విషయమై నాణ్యతా ప్రమాణాలు పాటించి, పనులు వేగంగా చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అధికారులకు సూచించారు. పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో బుధవారం జరిగిన పంచాయితీ రాజ్, నీటిపారుదల శాఖ సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టే ఎంపి ల్యాండ్స్, ఎస్‌టి సబ్‌ప్లాన్, పికె ఆహార పథకంతో చేపట్టే అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష జరిపి అనంతరం ఎక్కడెక్కడ పెండింగ్ పనులు నిలిచిపోతాయో అడిగి తెలుసుకొన్నారు. పనులు చేయని కాంట్రాక్టర్లను మార్చండి వేరే వారిని కేటాయించి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రతి అభివృద్ధి పని జరిగే సమయంలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి ఎక్కడైన ఫిర్యాదు లొస్తే అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉందన్నారు. అధికారులు అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పనుల్లో పురోగతి సాధించక పోతే ప్రజలతో సమస్యలు ఎదురవుతాయన్నారు. కంకిపాడు మండలంలో పనులు జరగడం లేదని తనకు ఎక్కువగా ఫిర్యాదు లొస్తున్నాయని వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డీఈ చంద్రశేఖర్, స్పెషల్ డీఈ రాజారావు, ఏఈలు పాల్గొన్నారు.



పోరంకిలో ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బోడె ప్రసాద్

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కానూరు (పెనమలూరు రూరల్) : వర్షా కాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. కానూరులోని చింత ప్రాంతంలో ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా నివాసాల వద్ద మురుగు నిల్వ ఉండడాన్ని పరిశీలించారు.

మురుగు పోయే విధంగా చర్యలు తీసుకుని అక్కడి ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ ఏర్పాటు చేయాలి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవినేని రాజా, బొర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పీసీసీ అధికార ప్రతినిధి గురునాథం, జిల్లా అధ్యక్షుడు ధనేకుల మురళి మోహనరావు

కష్టించి పని చేసిన వారికే పదవులు

● సెప్టెంబరు 15 వరకు కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు

కానూరు (పెనమలూరు రూరల్) : కష్టించి పనిచేసిన కార్యకర్తలకే పదవులు ఇస్తామని పీసీసీ అధికార ప్రతినిధి వి.గురునాథం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టపర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఈ మేరకు కానూరులోని జిల్లా అధ్యక్షుడు ధనేకుల మురళి మోహన్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ సమీక్షా సమావేశం ఇటీవలే నిర్వహించామ న్నారు. బూత్ నుంచి బ్లాక్ లెవల్ వరకు గ్రామ, మండల, జిల్లా అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ జరుగుతోందన్నారు. జిల్లా అధ్యక్షుడు ధనేకుల మురళి మోహనరావు మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకుడిగా గురునాధాన్ని నియమించారని, సెప్టెంబరు 15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట రత్నం పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థినుల క్షేత్రస్థాయి పరిశీలన

ఉయ్యూరు : కూరగాయల తోటల పెంపకం, మార్కెటింగ్, రవాణా తదితర అంశాలపై అవగాహనలో భాగంగా ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల కళాశాల ఏజీ బీఎస్సీ విద్యార్థినులు బుధవారం ఉయ్యూరు కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా విద్యార్థినుల బృందానికి మార్కెట్‌లో అమ్మకాలు, నిల్వచేసే విధానం తదితర అంశాలను హోల్‌సేల్ కూరగాయల వ్యాపారి, నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు తెలిపారు. రైతులు మార్కెట్‌కు తెచ్చే కూరగాయలు, ఎక్కడ, ఎలా పండిస్తారు, మార్కెట్‌కు తీసుకువచ్చే సౌకర్యం, ధర వంటి వాటిపై వివరించారు.



కూరగాయల మార్కెటింగ్, రవాణా అంశాలపై వివరాలు తెలుసుకొంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థినులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఉయ్యూరు : సుందరమ్మపేటలో నడిమింటి యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపం వద్ద వృద్ధులకు బుధవారం దుప్పట్లు అందజేశారు. నడిమింటి వెంకటేశ్వరరావు సాయంతో కళాశాల రోడ్డులో నిర్వహించిన వినాయక నిమజ్జనం సందర్భంగా 40 మంది వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. నడిమింటి పైడియ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి కె.సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కె.రామారావు, కొండపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పైడియ్య

అత్యవసర సమావేశం వాయిదా

కంకిపాడు : కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై పంచాయతీకి ట్రాక్టర్ అందజేస్తున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఈవో ఐ.సుధాకర్‌బాబు పేర్కొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పెనమలూరు : పెనమలూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు 1989-90 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం దుస్తుల పంపిణీ చేశారు. దాత కిలారు శివకుమార్ మాట్లాడుతూ కన్న తల్లిని, పుట్టిన గడ్డని, చదువుకున్న పాఠశాలను మరవరాదనే ఉద్దేశంతో, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సేవలందించాలనే భావనతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గతంలో పుస్తకాలు, బస్‌పాస్‌లు, నగదు బహుమతులు స్కూల్ డ్రెస్ తదితర వాటిని విద్యార్థులకు అందించామన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ, పూర్వవిద్యార్థుల సహకారంతో పాఠశాలకు మరిన్ని సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో సంధాన కర్త చెన్ను శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న పూర్వవిద్యార్థులు



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

డంపర్‌బిన్‌ను తొలగించరూ...



ఎర్రకట్ట రోడ్డు డౌన్ వద్ద పేరుకుపోయిన చెత్త

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : కేదారేశ్వరపేటలో ఖుద్దూస్‌నగర్ వద్ద ఎర్రకట్ట రోడ్డు డౌన్ సమీపంలో డంపర్‌బిన్ చెత్తతో నిండి రోడ్డుపైకి చేరింది. అసలే వర్షాలు పడుతుండటంతో పక్కనే ఉన్న మట్టి రోడ్డు బురదమయమైంది. దీనికి తోడు తడిచిన చెత్త రోడ్డుపై పడటంతో మరింత కంపు కొడుతోంది. ఖుద్దూస్‌నగర్‌లో డీజిల్ లోకో షెడ్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఇదే పరిస్థితి నెలకొని ఉంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సకాలంలో డంపర్‌బిన్లను తొలగించాలని కోరుతున్నారు.

ఇలా వదిలేయడమేనా..



అప్పాబజార్ రోడ్డులో గొయ్యి

కబేళా : హెచ్‌బీకాలనీ అప్పా బజార్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ కనెక్షన్ కోసం గొయ్యి తవ్వి వదిలేయడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల ఇంటింటికీ యూజీడీ కనెక్షన్లు ఇచ్చారు. ఆ సమయంలో గోతులను తవ్వారు. తర్వాత వాటిని పూడ్చలేదు. వాటిపై కొమ్మలు వేసి వదిలేశారు. దీంతో రాత్రి వేళల్లో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

మూడు నెలల జీతాలివ్వండి

చిట్టినగర్ : నగరపాలక సంస్థలో నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి పడ్డ మూడు నెలల జీతాలను మంజూరు చేయాలని సీపీఎం నగర నేత బోయి సత్యబాబు బుధవారం ఒక ప్రకటనలో కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. వీఎంసీ పరిధిలోని వీధిలైట్లు, నీటి సరఫరా విభాగాల్లో మిక్ సంస్థ తరపున 30 మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వారికి మూడు నెలలుగా జీతాలు రాక ఇంటి అద్దెలకు, పిల్లల ఫీజులకు అప్పులు చేసి రోడ్డు పాలవుతున్నారని పేర్కొన్నారు. కమిషనర్ స్పందించాలని కోరారు. వారికి ఈఎస్‌ఐ, పి.ఎఫ్., ఇన్సూరెన్స్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

● బోయి సత్యబాబు

పిచ్చిమొక్కలు పెరిగాయి దోమలు

● డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానం
● ఖాళీ స్థలాలను మెరక చేయించేవారే లేరు



సిద్ధి అపార్ట్‌మెంట్ రోడ్డులో కాల్వ వద్ద పెరిగిన జమ్ము



హెచ్‌బీకాలనీ రోడ్డులో పిచ్చి మొక్కలు



కాలనీలో ఖాళీ స్థలం

కబేళా : హెచ్‌బీకాలనీలో పలుచోట్ల పిచ్చి మొక్కలు పెరగడం, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారడంతో దోమలు విజృంభిస్తున్నాయి. కాలనీలో పలుచోట్ల కచ్చా డ్రెయిన్లు ఉన్నాయి. అనేక ఖాళీ స్థలాలు ఉన్నాయి. కచ్చా డ్రెయిన్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో మురుగుపారుదల నిలిచిపోయింది. దుర్వాసన వస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయి. కాలనీలో సిద్ధి అపార్టుమెంట్ రోడ్డు, న్యూహెచ్‌బీ కాలనీ రోడ్డులో డ్రెయిన్ లేదు. కచ్చా కాలువ కావడంతో రోడ్డుపైకి మురుగు చేరుతోంది. ఇక్కడ పందులు చేరి పరిసరాలను అధ్వానంగా మారుస్తున్నాయి. కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. వీటిని తొలగించి మెరక చేయకపోడంతో వాననీరు నిల్వ ఉండి కంపు కొడుతోంది. ఈ ప్రాంతాలు దోమలకు ఆవాసంగా మారాయి. దోమలు కుట్టి చంపుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ఖాళీ స్థలాలను మెరక చేయించాలని కోరుతున్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



హెచ్‌బీ కాలనీలో మున్సిపాల్ స్కూల్ వద్ద అన్నదానంలో కార్పొరేటర్ రామయ్య

వన్‌టౌన్ : పూజారి వారి వీధిలోని బాలగణపతి మందిరంలో చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సిద్ధి బుద్ధి సమేత స్వామివారి కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజు కల్యాణం జరిగింది. తొలుత దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మేళ తాళాల నడుమ వేదిక వద్దకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎం.లక్ష్మీవెంకటకృష్ణారావు, గ్రంధి శ్రీనివాసరావు, ఎం.వేణుగోపాలరావు, మహిళా మండలి సభ్యులు ఎం.శ్రీదేవి, గ్రంధి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి ఆశీస్సులు ఉండాలి

కబేళా : విఘ్నేశ్వరుడి ఆశీస్సులు డివిజన్ ప్రజలు అందరికీ ఉండాలని 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అన్నారు. చవితి ఉత్సవాల్లో భాగంగా హెచ్‌బీకాలనీ మున్సిపాల్ స్కూల్ వద్ద బుధవారం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో సమితి సభ్యులు నాంచారమ్మ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

● **విద్యాధరపురం :** చవితి వేడుకలు పురస్కరించుకుని భవానీపురంలోని పలు ప్రాంతాల్లో బుధవారం అన్నదానం చేశారు. వక్తలు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలతో పాటు ముఖ్య పండుగల్లో కీలక పాత్ర వహించాలని తెలిపారు. భవానీపురం లారీ స్టాండ్ ఆవరణంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన అన్నదాన కార్యక్రమానికి పారిశ్రామికవేత్త కోగంటి సత్యం హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘ నేతలు పి.సాంబశివరావు, మధు, శంకర్, తిరుపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు. భవానీపురం మోడల్ రైతు బజారు ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య హాజరయ్యారు. రైతు బజారు ఈవో చంద్రమోహన్ పాల్గొన్నారు.



లారీ స్టాండ్ ఆవరణలో జరిగిన అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కోగంటి సత్యం



సిద్ధి బుద్ధి.. గణపతి

కేటీ రోడ్డులో మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

చిట్టినగర్ : కేటీరోడ్డులో లీకైన ప్రధాన వాటర్ పైపులైన్‌కు మంగళవారం రాత్రి నగరపాలక సంస్థ అధికారులు మరమ్మతులు చేశారు. దీంతో కె.ఎల్.రావునగర్‌లో రెండు రోజులుగా ప్రజలు పడుతున్న మంచినీటి కష్టాలు తీరాయి. వారం క్రితం నగరపాలక సంస్థ మరుపిళ్ల చిట్టి పార్కు ప్రాంతంలో సైడ్ కాల్వల్లో పూడికతీత పనులు చేపడుతుండగా అక్కడి మంచినీటి పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో కలుషిత నీరు రావడంతోపాటు సన్నగా ధార వచ్చేది. సమస్యను కార్పొరేటర్ నాగోతి నాగమణి దృష్టికి తీసుకెళ్లగా ఆమె అధికారులతో మాట్లాడారు. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం రాత్రి మరమ్మతులు చేసి మంచినీటిని వదిలారు.

ఎలా వెళ్లేది..

హెచ్‌బీ కాలనీ నుంచి ప్రభుత్వాస్పత్రి వైపునకు వెళ్లాలంటే బస్సు సర్వీసే లేదు

విద్యాధరపురం : భవానీపురం హెచ్‌బీ కాలనీ నుంచి ఏలూరు రోడ్డు మీదుగా ప్రభుత్వాస్పత్రి వైపునకు బస్సు సౌకర్యం లేదు. ఈ సమస్యపై సంబంధిత ఆర్టీసీ అధికారులకు పలుసార్లు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదని హెచ్‌బీ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన సుమారు పదివేల మంది నివసిస్తున్నారు. వీరు ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటే బస్సు వసతి లేదు. దీంతో ఆటోల్లో చేరాల్సిందే. ఆటోడ్రైవర్లు ఎక్కువ చార్జీలు తీసుకుంటున్నారు. గతంలో ఆర్టీసీ అధికారులు 11 హెచ్, 79ఇ రూట్ నెంబర్ బస్సులు కాలనీ నుంచి ప్రభుత్వాస్పత్రి వైపునకు నడిపారు. నష్టాల పేరుతో ఆ సర్వీసులను ఆపివేశారు. దీంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని కోరుతున్నారు.

నీడ లేదు.. భరించాల్సిందే..



గణపతిరావు రోడ్డుపై నిల్చున్న ప్రయాణికులు

వన్‌టౌన్ : పాతబస్తీ, గట్టువెనుక విద్యాధరపురం, భవానీపురంలోని ముఖ్య కూడళ్లలో బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ బస్‌షెల్టర్లు నిర్మించడంలో రోడ్ సేఫ్టీ కమిటీతో పాటు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ, వీఎంసీ, పోలీసు శాఖ, ఆర్అండ్‌బీ.. షెల్టర్ల ఏర్పాటును నిర్ణయిస్తుంది. అయితే పాతబస్తీలో పలుచోట్ల బస్‌షెల్టర్లు లేక ప్రజలు అవస్థ పడుతున్నారు. పాతబస్తీలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఎదురుగా బస్‌షెల్టర్ లేకపోవడంతో పాఠశాల విద్యార్థులు బస్సుల కోసం రోడ్డు మధ్యలో నిల్చుంటున్నారు. విద్యాధరపురం సితార సెంటర్, భవానీపురం

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు

శివాలయం సెంటర్, భవానీపురం స్వాతి సెంటర్ వద్ద షెల్టర్లు లేవు. ప్రయాణికులకు వసతులు కల్పించడంలో రోడ్ సేఫ్టీ కమిటీ, ప్రజాప్రతినిధులు విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా పాతబస్తీలోని పంజా సెంటర్‌లో రెండు బస్‌షెల్టర్లను ఏర్పాటు చేస్తామని నిర్మాణ పనులు చేపట్టిన వీఎంసీ అధికారులు ఒక బస్‌షెల్టర్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి షెల్టర్లు ఏర్పాటుచేయాల్సి ఉంది.


నెహ్రూ బొమ్మ సెంటర్‌లో..

పరిటాల రవి జయంతి...


పరిటాల రవి జయంతి వేడుకల్లో ఎన్టీఆర్ అభిమానులు

కేదారేశ్వరపేట (పాత రాజరాజేశ్వరిపేట) : టీడీపీ నేత, మాజీ మంత్రి పరిటాల రవి జయంతి వేడుకలు ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యాన బుధవారం ఖుద్దూస్‌నగర్ ఆరు పంపుల బావి రోడ్డులో నిర్వహించారు. ఎన్టీఆర్, రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అభిమాని కట్టా విజయేష్, బాబ్జి, కె. అప్పారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కదిలే స్పీడ్‌బ్రేకర్లు


క్రాంబ్వే రోడ్డులో అడ్డగా ఆవులు

కబేళా : హెచ్‌బీకాలనీ ఎదురుగా క్రాంబ్వే రోడ్డుపై ఆవులు.. కదిలే స్పీడ్‌బ్రేకర్లు అవుతున్నాయి. కొందరు ఆవులను పెంచుకునేవారు రోడ్డుపైకి వాటిని వదిలేస్తున్నారు. ఇవి రోడ్లపై అడ్డగా కూర్చుంటున్నాయి. బుధవారం ఈరోడ్డుపై సుమారు రెండుగంటలు ఆవులు అలాగే ఉండటంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. విద్యాధరపురం, హెచ్‌బీకాలనీ, సితార సెంటర్, ఊర్మిళానగర్ , చర్చి సెంటర్ తదితర ప్రాంతాల్లో తరచూ ఇలాంటి పరిస్థితి ఎదురవుతోంది. ఇటీవల విద్యాధరపురం డిపో వద్ద ఆవును కారు ఢీకొన్న ఘటనలూ ఉన్నాయి. పశువుల యజమానులు వాటిని వదలకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

షాదీఖానా పనులు త్వరగా చేయండి

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

వన్‌టౌన్ : షాదీఖానా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కోరారు. పాతబస్తీలోని వెస్ట్ రైల్వే టికెట్ల బుకింగ్ కౌంటర్ల సమీపంలో జరుగుతున్న షాజహూర్ ముసాఫిర్ ఖాన్ షాదీఖానా భవన నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం పాతబస్తీలో షాదీఖానా నిర్మాణం చేపట్టాలనే విజ్ఞప్తిపై సీఎం చంద్రబాబు స్పందించి రూ.12 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వేమూరి మల్లికార్జునరావు, పార్టీ నేతలు ఆర్.శ్రీనివాసరావు, అతీక్ పాల్గొన్నారు.


పాతబస్తీలో షాదీఖానా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

కమిటీల సేవలు అభినందనీయం


అన్నదానంలో సీపీ సవాంగ్

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : మ్యాంగో మార్కెట్ కమిటీ, దాసాంజనేయస్వామి ఆలయ కమిటీల సేవలు అభినందనీయమని సీపీ గౌతంసవాంగ్ అన్నారు. కేదారేశ్వరపేట మ్యాంగోమార్కెట్ కమిటీ, గణపతి దాసాంజనేయస్వామి దేవస్థానం కమిటీ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం అన్నదానం చేశారు. మ్యాంగో మార్కెట్‌లోని వీఎంసీ కల్యాణ మండపంలో సీపీ అన్నదానాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ రెండు కమిటీలు సంయుక్తంగా 27 సంవత్సరాలుగా చవితి ఉత్సవాలు నిర్వహిస్తూ, వేలాదిమందికి అన్నదానాలు చేస్తున్నాయన్నారు. నగర డిప్యూటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా మాట్లాడుతూ ఈ కమిటీలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో సత్యానారాయణపురం సీఐ సత్యనారాయణ, రెండు కమిటీల కార్యదర్శి నార్నె చిరంజీవి, కమిటీ సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు.. ప్రమాదాలు తెచ్చుకోవద్దు



చిన్నపాటి నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణాలవుతూ ప్రాణాలను హరిస్తుంటాయి. బుధవారం పాత ఆర్ ఆర్ పేట ఎర్రకట్ట డౌన్‌లో బాబ్ కాట్ ముందు చక్రాలు మరమ్మతులకు గురయ్యాయి. దాని డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అలా వదిలేసి వెళ్లిపోయారు. ఎర్రకట్ట డౌన్‌లో అనేక ప్రమాదాల ఘటనలు జరిగాయి. ఇలాంటప్పుడు అలా నిర్లక్ష్యంగా వదిలేయడం తగునా.

-పాతరాజరాజేశ్వరిపేట

వీరాంజనేయ మార్కెట్ అభివృద్ధికి చర్యలు

● కార్పొరేటర్ నాగోతి నాగమణి


మార్కెట్‌లో కుళాయిని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నాగోతి నాగమణి

చిట్టినగర్ : వీరాంజనేయ మార్కెట్‌ను అభివృద్ధి చేసి అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామని 31వ డివిజన్ కార్పొరేటర్ నాగోతి నాగమణి అన్నారు. చిట్టినగర్ మార్కెట్‌లో బుధవారం కొత్తగా విద్యుత్ మోటర్‌తో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మార్కెట్‌లో 40 పేద కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. చేపలు శుభ్రం చేయడానికి నీటి వసతి లేక ఇబ్బంది పడేవారన్నారు. సమస్యను చిరువ్యాపారులు తన దృష్టికి తీసుకురాగా రూ. 2లక్షల 55 వేలతో బోరు వేయించామన్నారు. రూ.4లక్షలతో మార్కెట్‌లోని షాపులకు మరమ్మతులు నిర్వహించడానికి టెండర్లు పిలిచారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ 31వ డివిజన్ అధ్యక్షుడు నాగోతి రామారావు, చొక్కర లక్ష్మణరావు, ఎం.విజయ్ పాల్గొన్నారు.

లో బ్రిడ్జి రోడ్డు మధ్యలో ఆటోల నిలుపుదల

వన్‌టౌన్ : పాతబస్తీలో బ్రిడ్జిలో డ్రైవర్లు ఆటోలను రోడ్డు మధ్యలో ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో కె.ఆర్. మార్కెట్ నుంచి గవర్నరుపేట వైపునకు వెళ్లే వాహనచోదకులు, బస్సు డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ సిటీ బస్ టెర్మినల్‌లో ఆటోలను ఆపకుండా ఆర్టీసీ సిబ్బంది వెంటనే పంపేస్తున్నారు. దీంతో పలువురు డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించుకోవటానికి లో బ్రిడ్జి రోడ్డు మధ్యలో ఆపుతున్నారు. దీంతో మార్కెట్ నుంచి గవర్నరుపేట వైపునకు వెళ్లే వాహనాలు నిలిచి అంతరాయం కలుగుతోంది. బస్సు డ్రైవర్లు ఎక్కడ ఆటోలకు బస్సులు తగులుతాయోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఆటోలు రోడ్డు మధ్యలో నిలపకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు గురువారం నగరంలో ఉంటారు. పలు డివిజన్లలో కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం ప్రజలకు అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

రోడ్లపై ఇక వర్షం నీరే ఉండదు

గాంధీనగర్‌లో స్ట్రాం వాటర్ డ్రెయిన్ పనులు ప్రారంభం

గాంధీనగర్ : ఓ మోస్తారు వర్షానికే రోడ్లన్నీ జలమయమవుతుంటాయి. భారీ వర్షం పడితే రోడ్లన్నీ చెరువును తలపిస్తుంటాయి. ఇదీ.. నగరంలో ఇప్పటి వరకు పరిస్థితి. భవిష్యత్తులో ఇక ఇటువంటి సమస్య ఉండదు. ఎంత భారీ వర్షం కురిసినా... రోడ్లపై చుక్కనీరు కూడా కనపడదు. గాంధీనగర్ పరిధిలోని 42వ డివిజన్‌లో 'స్ట్రాం వాటర్ డ్రెయిన్' పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. డివిజన్ పరిధిలో ఏడు కి.మీ నిడివితో, రూ. 5.5 కోట్ల వ్యయంతో పనులు చేయనున్నారు. మేయర్ కోనేరు శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బోను సుందరరావు ఇతర నాయకులు పాల్గొన్నారు. దుర్గాకళామందిరం, పక్కనే ఉన్న రోడ్డు నుంచి పనులు ప్రారంభమవుతున్నాయి. గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆంధ్రరత్న రోడ్డు, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, ఏలాపురం హోటల్ రోడ్డు, అలంకార్ థియేటర్, కపర్ది రోడ్డుతో పాటు జి.ఎస్. రాజు రోడ్డు, సాంబమూర్తి రోడ్లలో కాల్వ నిర్మాణ పనులు కొనసాగుతాయి.

మేజర్, మైనర్, కచ్చా డ్రెయిన్లుగా విభజించి నిర్మాణాలు చేపడతారు. రోడ్డుపై పడిన వర్షపు నీరంతా వీటి ద్వారా ఏలూరు కాలువ, రైవస్ కాలువలో కలిసిపోయే విధంగా నిర్మాణం ఉంటుంది. మూడు నెలల్లో పనులు పూర్తవుతాయని డివిజన్ అధ్యక్షుడు బోను సుందరయ్య తెలిపారు.



స్ట్రాం వాటర్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, మేయర్ శ్రీధర్

రోడ్లపై చెత్త.. నెట్‌లకు మంగళం



చెత్త తరలించే వాహనానికి నెట్ లేదు

అజిత్‌సింగ్‌నగర్ : చెత్త తరలించే వాహనాలకు నెట్‌ల వాడకం తప్పనిసరి చేస్తూ గతంలో ఇచ్చిన ఆదేశాలు గాలిలో కలసిపోయాయి. అజిత్‌సింగ్‌నగర్ చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుంచి పాతపాడు డంపింగ్‌యార్డుకు చెత్తను తరలించే భారీ వాహనాలకు నెట్‌లను ఉపయోగించకపోవడంతో స్పీడ్‌బ్రేకర్ల వద్ద అందులో ఉన్న చెత్త, వ్యర్థాలు రోడ్లపై పడుతున్నాయి. వీటిని తొలగించడం పారిశుధ్య కార్మికులకు అదనపు భారంగా మారితే వాహనాల నుంచి జారిపడుతున్న ఖాళీ కొబ్బరిబొండాల కారణంగా ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు. స్వచ్ఛమిషన్ అంటూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజారోగ్య విభాగ అధికారులు నిత్యం అవగాహన ర్యాలీలు నిర్వహిస్తుంటే వాహనాల నుంచి జారిపడుతున్న చెత్త, వ్యర్థాలతో శివారు రోడ్లు కంపుకొడుతున్నాయి. కార్పొరేషన్ అధికారులు స్పందించి చెత్త తరలింపు వాహనాలకు నెట్లను వాడాలని శివారు వాసులు కోరుతున్నారు.

జీవనోపాధికి కంప్యూటర్ శిక్షణ : ఎమ్మెల్యే ఉమా



కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమా, డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : ఆడపడుచుల జీవనోపాధి మెరుగుదలకు కంప్యూటర్ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. రామకృష్ణాపురంలోని గొట్టుముక్కల వెంకటరామరాజు కమ్యూనిటీ హాల్లో జాతీయ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యాన జరుగుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు బుధవారం ఎమ్మెల్యే బొండా ఉమా, డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు చేతులమీదుగా యూసీడీ అధికారులు సర్టిఫికెట్లను అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చి, మెషిన్లను అందజేశామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కార్పొరేషన్ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నేతలు గంటా కృష్ణమోహన్, గరిమెళ్ల చిన్నాచౌదరి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల శేషంరాజు, కె.ఎల్.రాజు, స్థానిక నేతలు వెలగపూడి శ్రీను, అద్దెపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానం.. ఆరోగ్యకేంద్రం పరిసరాలు



పిచ్చి మొక్కలతో ప్రకాష్‌నగర్‌లోని ఆరోగ్యకేంద్రం

పాయకాపురం : ప్రకాష్‌నగర్‌లోని ఆరోగ్యకేంద్రం ఆవరణ అధ్వానంగా తయారైంది. ఆరోగ్యకేంద్రం ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పరిసరాలను బాగుచేయకుండా వదిలేశారు. పేరుకు ఆరోగ్యకేంద్రమైనా పరిసరాలు మాత్రం పిచ్చి మొక్కలు, బురద, చెత్తా, చెదారంతో అనారోగ్యంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ అభివృద్ధి చేస్తే రోగులు కూర్చోవడానికి అనువుగా ఉంటుందని, అధికారులు ఆ దిశగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

కాశీవిశ్వేశ్వరుడి కానుకల లెక్కింపు



ఆలయంలో కానుకల లెక్కింపు

సత్యనారాయణపురం : శివాలయం వీధిలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని హుండీల్లో కానుకలను లెక్కించగా రూ.1,76,719 వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.కె. సీతారావమ్మ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం 10గంటలకు దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన సూపర్‌వైజర్ ఎ.సుజన్ కమార్ సమక్షంలో ఆలయంలోని ఆరు హుండీల్లో కానుకలను లెక్కించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ నాళం సుధాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

అజిత్‌సింగ్‌నగర్ : నగరపాలకసంస్థ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన 56వ డివిజన్ కార్పొరేటర్ బుగతా ఉమామహేశ్వరి బుధవారం సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి, అభినందించారు. కార్పొరేటర్ వెంట అర్బన్ నేత గంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు బుగతా శ్రీరాములు, స్థానిక నేతలు ఉన్నారు.

కొబ్బరి చిప్పల వేలంపాట వాయిదా

సత్యనారాయణపురం : కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దేవతా మూర్తుల వద్ద భక్తులు వదిలిన కొబ్బరి చిప్పలను పోగు చేసుకొనేందుకు బుధవారం ఉదయం 11గంటలకు వేలం పాటను నిర్వహించగా ఎవరూ రాకపోవడంతో వాయిదా పడిందని ఈవో సీతారావమ్మ తెలిపారు. ఈనెల 16న , 30వ తేదీ వేలం పాట నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. మరోసారి వేలం జరుగుతుందని తేదీలను త్వరలో తెలియజేస్తామని ఈవో పేర్కొన్నారు.

వ్యాసరచన పోటీలకు 175 మంది

పటమట : నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యాన వాసవ్య మహిళా మండలి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలకు నగరంలోని ఆయా పాఠశాలలు, కళాశాలలకు చెందిన 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నేత్రదానం ప్రాముఖ్యత అనే అంశంపై హైస్కూల్ స్థాయిలో, నేత్రదానం - సమాజం - అభివృద్ధి అనే అంశంపై కళాశాల స్థాయిలో ఆంగ్లం, తెలుగు భాషల్లో పోటీలను నిర్వహించారు. వీటిని ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. సమరం పర్యవేక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ డి. రవి కుమార్ పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల పన్ను బకాయిల వసూలుకు చర్యలు

విద్యాధరపురం(సెంట్రల్) : వీఎంసీ పరిధిలో పెద్ద ఎత్తున బకాయి పడిన ఖాళీ స్థలాల యజమానుల నుంచి పన్ను వసూళ్లకు, నూతన ఖాళీ స్థలానికి పన్ను విధింపునకు నగర పాలక సంస్థ కొత్త కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగా బుధవారం సర్కిల్-2 పరిధిలో డిప్యూటీ, సహాయ కమిషనర్ల ఆధ్వర్యాన నందమూరి నగర్, ఇందిరా కాలనీలోని స్థలాల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. వీటికయ్యే వ్యయాన్ని స్థల యజమాని నుంచి పన్నుతోపాటు వసూలు చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సదరు మొండి బకాయిలను వసూలు చేయడానికి జిల్లా రెవెన్యూ అధికారుల సమన్వయంతో రెవెన్యూ రికవరీ చట్టం (ఆర్ఆర్ యాక్ట్) ప్రకారం పన్ను బకాయి దారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వినాయకా.. దీవించవయ్యా..


ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో అన్నదానం


మాచవరంలోని మలేరియా వీధిలో అన్నదానం


లక్ష్మీనగర్‌లో అన్నదానం చేస్తున్న పాయకాపురం ఎస్సై దాసు

సత్యనారాయణపురం/అజిత్‌సింగ్‌నగర్/పాయకాపురం/గుణదల : నియోజకవర్గంలో పలుచోట్ల చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పలుచోట్ల వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. మరికొన్ని చోట్ల అన్నదానాలు, నిమజ్జనాలు చేశారు.

● మాచవరంలోని మలేరియా వీధిలో వినాయక చవితి ఉత్సవం వైభవంగా ముగిసింది. ఉత్సవాల చివరి రోజు జరిగిన అన్నదానాన్ని ఎమ్మెల్యే ఉమా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ భక్తిభావంతో ఉంటే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐదో డివిజన్ కార్పొరేటర్ కంచర్ల నాగశేషారాణి, శ్రీకాంత్, ప్రకాష్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

● రాజన్ కిళ్లీషాపు సెంటర్‌లో చిలువేరు సత్యం ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిలో బుధవారం వైసీపీ నేత మల్లాది విష్ణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చిలువేరు శ్రీను, శర్వాణిమూర్తి, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

● వాంబేకాలనీ, అజిత్‌సింగ్‌నగర్‌లో జరుగుతున్న చవితి వేడుకల్లో బుధవారం పారిశ్రామికవేత్త కోగంటి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమాలకు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ 56వ డివిజన్ కార్యదర్శి కుచెర్లపాటి రామరాజు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

●చవితి ఉత్సవాల్లో భాగంగా పాయకాపురం ఎల్‌బీఎస్‌నగర్ ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వద్ద బుధవారం అన్నదానం చేశారు. టీడీపీ 58వ డివిజన్ కార్యదర్శి భీమన ఆంజనేయులు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ నందెపు జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రెండు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులిమద్ది రమేష్, భీమన మహేంద్ర, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

● లక్ష్మీనగర్‌లో వినాయకచవితి వేడుకల ముగింపు సందర్భంగా బుధవారం అన్నదానం జరిగింది. పాయకాపురం ఎస్సై కె.వై దాసు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకుడు బొల్లేద్దుల రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెయ్యి మంది అన్నప్రసాదం స్వీకరించారు.


వాంబేకాలనీలో వినాయకుడికి పూజలు చేస్తున్న కోగంటి సత్యం


రాజన్‌కిళ్లీ షాపు సెంటర్‌లోని వినాయక చవితి పందిరిలో మల్లాది విష్ణు, శర్వాణి మూర్తి తదితరులు

షాదీఖానా పనులు త్వరగా పూర్తి చేయండి

వన్‌టౌన్ : షాదీఖానా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కోరారు. పాతబస్తీలోని వెస్ట్ రైల్వే టికెట్ల బుకింగ్ కౌంటర్ల సమీపంలో జరుగుతున్న షాజహాన్ ముసాఫిర్ ఖాన్ షాదీఖానా భవన నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం పాతబస్తీలో షాదీఖానా నిర్మాణం చేపట్టాలనే విజ్ఞప్తిపై సీఎం చంద్రబాబు స్పందించి రూ.12 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వేమూరి మల్లికార్జునరావు, పార్టీ నేతలు ఆర్.శ్రీనివాసరావు, అతీక్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు విజయవాడ, గవర్నర్‌పేట, జెడిహాస్పిటల్ రోడ్డు, డోర్ నెం. 27-22-63రు కాపురస్తులు పదమూజమూలిగారి కుమారుడు ప్రకాష్‌మూలిగారు వీరి భార్యగారైన సుఖీదేవి గార్లు కలిసి జాయింటుగా సికింద్రాబాద్, మల్కాజిగిరి, ప్లాట్ నెం.301రు కాపురస్తులు కావూరి చిరంజీవిరావు గారి కుమారులు కళాధర్ గారు మరియు హైదరాబాద్ మారుతీసదన్ ప్లాట్ నెం.102రు కాపురస్తులు కావూరి వెంకటశ్రీధర్ కుమార్ గార్లకు చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము చెల్లించి పైన తెలిపిన వారి వలన క్రమమైన విక్రయదస్తావేజు రిజిస్టర్ చేయించుకొనుటకు సంసిద్ధులై వున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ది॥ 03-10-1936వ తేదీన విజయవాడ, గాంధీనగర్ కాపురస్తులు కావూరి లేటు వెంకట శేషయ్య గారి భార్య మహాలక్ష్మమ్మ గారు బెజవాడ కాపురస్తులు ఎం.ఎ అప్పారావు వగైరాల వలన క్రయమును పొంది బెజవాడ సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రయ దస్తావేజు నెం.3322/1936రుగా రిజిస్టర్ కాబడే తదుపరి వారి జీవితఅనంతరము జరగవలసిన ఏర్పాట్లు గురించి వారి జీవించియుండగానే ది॥15-06-1987వ తేదీన ఒక వీలునామాను వ్రాసి దానిని 307/1987రుగా రిజిస్టర్ కాబడి అదియే ఆఖరి వీలునామాగా ఉంచి ది॥13-02-1990వ తేదీన పరమపదించినారనియూ వారి మరణాంతరము వీలునామాలోని అంశములను అనుసరించి కావూరి లేటు చిరంజీవిరావుగారి భార్యగారైన రామసుందరమ్మ గారు ఈదిగువ షెడ్యూలు ఆస్తిని స్వాధీన పరచుకొని అందులో వచ్చు అయివేజు మాత్రము అనుభవిస్తూ ది॥02-12-2002వ తేదీన పరమపదించినారనియూ వారి మరణాంతరము ముఖ్యసన్నిహిత వారసులు మేమే అని తెలుపుతూ వీలునామా ద్వారా సంక్రమించిన ఆస్తిని ది॥11-06-2009వ తేదీన వారి కుమారులు 1 కావూరి కళ్యాణరావుగారు 2. కళాధర్ గారు, 3. వెంకటశ్రీధర్ కుమార్‌లు కలసి పంచుకొని అందుకు నిదర్శనంగా ఒక పార్టీషన్ దస్తావేజును వ్రాసుకొని దానిని విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం.2260/2009రుగా రిజిస్టర్ చేయించుకున్నారనియూ సదరు దస్తావేజు ప్రకారం ఈ దిగువ షెడ్యూలు ఆస్తి కావూరి కళాధర్ గారికి, వెంకటశ్రీధర్ కుమార్ గారికి సంక్రమించబడినదని తెలియజేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ, ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు, కోర్టు జప్తులు, ఇంజక్షనులు, భాగలబ్ధగాధాలు వగైరా ఏవేని ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపల ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు రిజిస్టర్ పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినదిగా, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింట్లు పైన తెలిపిన వారికి పూర్తిపైకము చెల్లించి క్రమమైన విక్రయ దస్తావేజు రిజిస్టర్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు అభ్యంతరములు మా క్లయింటును ఏవిధముగాను బైండుచేయజాలవు. ఆస్తి షెడ్యూలు, కృష్ణాజిల్లా విజయవాడ, గాంధీనగర్, ముదునూరివారి వీధి, మున్సిపల్ వార్డు నెం. 18. రెవిన్యూ వార్డు నెం.8. ఎన్.టి.ఎస్.నెం.769రు దరిమిలా టి.ఎస్.నెం.769/4ఎపార్టు, పాత అసెస్మెంట్ నెం.14694/1/బి కొత్త అసెస్మెంట్ నెం.111113 డోర్ నెం.26-22-4 ఏకఖండముగా ఉన్న స్థిరాస్తికి హద్దులు. తూర్పు : ముదునూరివారి వీధి అనే మున్సిపల్ రోడ్డు, దక్షిణం : పసుమర్తి కృష్ణశాస్త్రి, శ్రీనివాసరావు గార్ల ఆస్తి. పడమర : ముద్దాల వెంకట్రావు గారి ఆస్తి. ఉత్తరం : దూళిపాళ బాల గారి ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య చ॥గ॥112.45లు లేక చ॥మీ॥94.02ర్లు స్థిరాస్తి నివేశన స్థలములో అందలి యావత్తు యూజ్‌మెంట్ హక్కులతో సహా.

పి.రామ్మోహనరావు, దాము.లక్ష్మణ కుమార్, అడ్వకేట్లు,
సత్యనారాయణపురం, డోర్ : 23-2-1, విజయవాడ-11 సెల్ : 9392114922

స్వచ్ఛ కాలనీలుగా శివారు



లెనిన్ సెంటర్‌లో ప్రజారోగ్యశాఖ అధికారులతో కలసి స్వచ్ఛ మిషన్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : శివారు కాలనీలను స్వచ్ఛ కాలనీలుగా అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు పిలుపునిచ్చారు. 53వ డివిజన్ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్ లెనిన్ సెంటర్ గంగానమ్మ గుడి రోడ్డులో బుధవారం ప్రజారోగ్య, మలేరియా విభాగాలతో కలసి డిప్యూటీ మేయర్ స్వచ్ఛ మిషన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు కాల్వల వెంబడి పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను, చెత్త, వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తొలగించారు. మలేరియా సిబ్బంది డ్రెయిన్ల దోమల నియంత్రణకు పైర్రెతం చల్లారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వరరెడ్డి, వేణుగోపాల్, టీడీపీ డివిజన్ నేత తంగిరాల విజయ్‌కుమార్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

డంపర్‌బిన్‌ను తొలగించరూ...

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : కేదారేశ్వరపేటలో ఖుద్దూస్‌నగర్ వద్ద ఎర్రకట్ట రోడ్డు డౌన్ సమీపంలో డంపర్‌బిన్ చెత్తతో నిండి రోడ్డుపైకి చేరింది. అసలే వర్షాలు పడుతుండటంతో పక్కనే ఉన్న మట్టి రోడ్డు బురదమయమైంది. దీనికి తోడు తడిచిన చెత్త రోడ్డుపై పడటంతో మరింత కంపు కొడుతోంది. ఖుద్దూస్‌నగర్‌లో డీజిల్ లోకో షెడ్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఇదే పరిస్థితి నెలకొని ఉంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సకాలంలో డంపర్‌బిన్లను తొలగించాలని కోరుతున్నారు.

నిర్లక్ష్యం వద్దు.. ప్రమాదాలు తెచ్చుకోవద్దు


ఎర్రకట్ట డౌన్‌లో నిలిచిన వాహనం

చిన్నపాటి నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణాలవుతూ ప్రాణాలను హరిస్తుంటాయి. బుధవారం పాత ఆర్ఆర్‌పేట ఎర్రకట్ట డౌన్‌లో బాబ్‌కాట్ ముందు చక్రాలు మరమ్మతులకు గురయ్యాయి. దాని డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అలా వదిలేసి వెళ్లిపోయారు. ఎర్రకట్ట డౌన్‌లో అనేక ప్రమాదాల ఘటనలు జరిగాయి. ఇలాంటప్పుడు అలా నిర్లక్ష్యంగా వదిలేయడం తగునా.

-పాతరాజరాజేశ్వరిపేట



ఎమ్మెల్యే డైరీ

గద్దెరామ్మోహన్ గురువారం కాకినాడ ఎన్నికలపై ముఖ్యమంత్రి ఇంటి వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

ఈ రోడ్డు ఎవరికీ పట్టదా

- రాళ్లు తేలి గుంతలు పడ్డ రోడ్డు
- వర్షం వస్తే వారం రోజులు ఇబ్బందే
- కల్వర్టు వద్ద ఇదే దుస్థితి



చందన టవర్స్ ఎదురుగా రోడ్డుపై వర్షం నీరు



కల్వర్టు వద్ద గుంతలు



రోడ్డు మలుపులో వర్షం నీరు

మొగల్రాజపురం : పేరు గొప్ప ఊరు దిబ్బలా ఉంటుంది ఆ రోడ్డు పరిస్థితి. కారణం రోడ్డంతా అపార్టుమెంట్‌లు.. అక్కడక్కడా అధికార పార్టీ నేతల ఇళ్లు... కాని ఉపయోగం ఏముంది రోడ్డంతా గుంతలు..రాళ్ల తేలి ఉంటాయి. ఏడో డివిజన్‌లో ఉన్న దాసరి లింగయ్య వీధి దుస్థితి ఇది. మధుగార్డెన్స్ సెంటర్‌లో ఉన్న ప్రవీణ్ కార్డియాక్ సెంటర్ నుంచి రావి చెట్టు సెంటర్‌కు వెళ్లె దారిలో ఈ రోడ్డు ఉంటుంది. రోడ్డు మొదట్లోనే ఒక కల్వర్టు ఉంటుంది. ఇక్కడ సిమెంట్ బిళ్లలు సరిగా ఉండవు. కల్వర్టుకు రెండు పక్కలా రాళ్లు లేచి గుంతలు పడిపోయాయి. కాస్తంత ముందుకు వస్తే చందన టవర్స్, మరో అపార్టుమెంట్ ముందు రోడ్డు ఎత్తు పల్లాలుగా మారిపోయింది. ఇంకాస్త ముందుకు వెళితే వైశ్యాబ్యాంకు ఉద్యోగుల అపార్టుమెంట్ వద్దకూడా ఇదే దుస్థితి. ఎప్పుడో వేసిన సిమెంట్ రోడ్డు రాళ్లు లేచి గుంతలు పడి వర్షం వచ్చినపుడు గుంతల్లో నీరు నిలిచి ఉండిపోతోంది. గంట వర్షం పడితే ఈ రోడ్డులో ఉండే వారు కనీసం 10 రోజులు ఇబ్బంది పడాల్సిన దుస్థితి. పైగా ఈ రోడ్డులో మరోక వైపు అధికార పార్టీ నాయకులుగా నివాసం ఉంటున్నారు. ఇంకా రెండు మూడు పెద్ద పెద్ద అపార్టుమెంట్‌లు ఉన్నాయి. వీరందరికి వాహనాలు ఈ రోడ్డుమీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది.

అయినా ఈ రోడ్డును పట్టించుకునే నాథుడు లేడు. స్థానిక కార్పొరేటర్ దోమకొండ జ్యోతి కూడా ఈ రోడ్డు వైపు కన్నెత్తి చూడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

గద్దె రామ్మోహన్ సర్వీసురోడ్డుపై మెట్లమార్గం పనులకు శ్రీకారం



ఎస్ఈ జాన్ మోషే ను మెట్ల మార్గంపై వివరాలు తెలుసుకొంటున్న గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు

కృష్ణలంక : కృష్ణలంకలోని గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డుపై మెట్ల మార్గం పనులను బుధవారం తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. జాతీయ రహదారుల ఎస్ఈ జాన్‌మోషే, నగరపాలక సంస్థ డీఈఈ కోటేశ్వరరావు ఇతర అధికారులతో మెట్లమార్గం పనుల గురించి తెలుసుకొన్నారు. మెట్లమార్గం ఆరు అడుగుల వెడల్పుతో ఐదు అడుగుల ల్యాండింగ్‌తో రెండు వైపుల నుంచి పాదచారులు రాకపోకలు సాగించేలా నిర్మించాలని గద్దె అధికారులకు సూచించారు. అలాగే వీలైనంత త్వరగా సబ్‌వే పనులు, సర్వీసురోడ్డులో మిగిలివున్న రోడ్డుపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు, టీడీపీ నాయకులు వేములపల్లి రంగారావు, తుర్లపాటి మల్లేశ్వరరావు, వల్లూరు మధు, వెన్నా శంకరరావు, వేముల దుర్గారావు, ఇస్రం దానియేలు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, సూర్యదేవర నాగేశ్వరరావు, యలవర్తి సత్యం, సుంకర పెద్దబ్బాయి, పోడూరి పవన్, నందమూరి ప్రసాద్, కేశనం భావన్నారాయణ, నందు, పెద్ది అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలకు 175 మంది



వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు, పర్యవేక్షిస్తున్న సమరం

పటమట : నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యాన వాసవ్య మహిళా మండలి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలకు నగరంలోని ఆయా పాఠశాలలు, కళాశాలలకు చెందిన 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నేత్రదానం ప్రాముఖ్యత అనే అంశంపై హైస్కూల్ స్థాయిలో, నేత్రదానం - సమాజం అభివృద్ధి అనే అంశంపై కళాశాల స్థాయిలో ఆంగ్లం, తెలుగు భాషల్లో పోటీలను నిర్వహించారు. వీటిని ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. సమరం పర్యవేక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ డి. రవి కుమార్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి టీడీపీ భరోసా

పటమట : పేదల ఆరోగ్యానికి టీడీపీ ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గానికి చెందిన నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరయిన చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంతి సహాయ నిధి చెక్కులను పటమటకు చెందిన దాసరి యామినికి రూ 2.50 లక్షలు, 24వ డివిజన్‌కు చెందిన ఏలూరి శివ సాయికి రూ 2.8 లక్షలు, 3వ డివిజన్‌కు చరందిన సిద్దెల యశోదకు రూ 1.25 లక్షలు, 12వ డివిజన్‌కు చెందిన ఓరుసు సుభాషిణికి రూ 40 వేలు అందజేశారు. అలాగే 22వ డివిజన్‌కు చెందిన కిలిమి గణేష్ రెడ్డికి రూ 2.33 లక్షలు, పాలడుగు అనితకు రూ 34 వేలు, 23వ డివిజన్‌కు చెందిన బాడిత అప్పన్నకు రూ 40 వేలు, ఏడో డివిజన్‌కు చెందిన అన్నే లలిత కుమారికి రూ 31 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తూమాటి ప్రేమనాథ్, ముమ్మనేని ప్రసాద్, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై కొడాలి నాని విమర్శలు తగవు

టీడీపీ అర్బన్ నాయకుల నిరసన



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొడాలి నాని , డేరా బాబా చిత్ర పటాలను చూపిస్తూ నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు

పటమట : కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టి ఎమ్మెల్యేను చేసిన సీఎం చంద్రబాబుపై దిగజారుడు వాఖ్యలు చేయడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వెంకట సత్యనారాయణ విమర్శించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద హర్యానాలో డేరా బాబు గుడివాడలో కొడాలి నాని అంటూ వారివురి చిత్రపటాలను ప్రదర్శిస్తూ టీడీపీ అర్బన్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. మాజీ డిప్యూటి మేయర్ ఆళ్ల చెల్లారావు, మాజీ కార్పొరేటర్లు కలపాల అంబేద్కర్, రామాయణపు శ్రీనివాస్, నడకుదిటి సుబ్బరాజు, అర్బన్ టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్, పర్వతనేని బాబి, కొరివి చైతన్య (వర), బాలరాజు, యలమంచిలి జయ, బచ్చు మురళి, గల్లా రవి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, జోగారాజు, నర్రా అరుణ్, మహిళా నాయకులు బచ్చు మాధవి, తంగం ఝాన్సీ, బేబీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : నివాస్

కార్పొరేషన్ : నగరంలో పారిశుధ్య విధానాన్ని మెరుగుపరచి, ఎప్పటికప్పుడు నగర పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలని నగర కమిషనర్ జె.నివాస్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం పిన్నమనేని పాలీక్లినిక్, మదర్‌థెరెసా జంక్షన్, గురునానక్ రోడ్డు, నాగమణి హోటల్ రోడ్డు, ఐటీ ఐ కాలేజి రోడ్డు, క్రీస్తురాజుపురం, ఇఎస్ఐ హస్పటల్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా ఈ ప్రాంతాలలోని సెంట్రల్ డివైడర్‌లను పరిశీలించి, డివైడర్‌ల వెంబడి పేరుకుపోయిన మట్టిని గమనించి, ఎప్పటికప్పుడు మట్టిని తొలగించాలని అదికారులను ఆదేశించారు. పిన్నమనేని పాలీక్లినిక్, మదర్‌థెరెసా జంక్షన్ ప్రాంతాలలో సైడు డ్రెయిన్‌లో చెత్త , వ్యర్థాలను తొలగించాలన్నారు. ఐటీఐ కాలేజి రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రీగార్డ్‌లు వంగిపోయి ఉండుట గమనించి, వాటిని వెంటనే సరిచేయాలని అధికారులకు సూచించారు.

చెత్త పడేస్తున్నారు



మారుతీనగర్ వీరయ్య వీధిలో డ్రెయిన్‌పై వేసిన చెత్త

మాచవరం : మారుతీనగర్ వీరయ్య వీధిలో కార్పొరేషన్ సిబ్బంది సేకరించిన చెత్తను డ్రెయిన్‌లో వేయడంతో నీటి పారుదల ఆగి మురుగునీరు నివాసాల్లోకి చేరుతోంది. నీరు పారుదల లేక దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. పారిశుధ్య సిబ్బందికి తెలియజెప్పినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధికార్లు స్పందించి డ్రెయిన్‌కు అడ్డంగా ఉన్న చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో బ్లడ్ గ్రూపింగ్

లబ్బీపేట : సిద్ధార్థ మహిళా కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్, రెడ్ రిబ్బన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో కళాశాల బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించారు. దాదాపు 900 మంది విద్యార్థినులు పాల్గొని బ్లడ్ గ్రూపింగ్ చేయించుకొన్నారు. ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కె.సరళ, టి.నాగరాణి, రెడ్ రిబ్బన్ కన్వీనర్ కె.కవిత పాల్గొన్నారు.


బ్లడ్ గ్రూపింగ్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థినులు

మట్టిని తొలగించండి

కమిషనర్ ఆదేశం


వేదిక కళ్యాణ మండపం సర్వీసు రోడ్డును పరిశీలిస్తున్న నగర కమిషనర్ నివాస్, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ

బెంజ్‌సర్కిల్ :
బెంజ్‌సర్కిల్ వద్ద వేదిక కల్యాణ మండపం నుంచి ఎస్వీఎస్ కల్యాణ మండపం వరకు సర్వీసు రోడు లో, సైడ్ డ్రెయిన్లలో పేరుకు పోయిన మట్టిని వెంటనే తొలగించాలని మున్సిపల్ కవి ఎషనర్ జె. నివాస్ నేషనల్ హైవే అథారిటీ అధికారులను, కార్పొరేషన్ సిబ్బందిని ఆదేశించారు. సర్వీస్ రోడ్డు మురుగు, వర్షం నీరు, మట్టితో నిండిపోతోందంటూ బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన నగర కమిషనర్ నివాస్ స్థానిక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, సర్కిల్ - ఈఈ ఐజాక్ ప్రభాకర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలసి బుధవారం పర్యటించారు. డ్రెయిన్‌లో, సర్వీసు రోడ్డులో మట్టి తొలగించి శుభ్రపరచాలని భవిష్యత్‌లో మట్టి రోడ్డు మీదకు చేరకుండా నేషనల్ హైవే అథారిటీ అధికారులు చూసుకోవాలని సూచించారు.

ఫ్లైఓవర్, కృష్ణలంక జాతీయ రహదారి విస్తరణ పనుల్లో జాప్యం

కొలనుకొండ శివాజీ

రాణిగారితోట : కనకదుర్గమ్మ ఫ్లైఓవర్, కృష్ణలంక జాతీయ రహదారి విస్తరణ ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందని ఏపీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఫ్లైఓవర్ కోసం ఆలయాలు, దేవతా విగ్రహాలు, పురాతన కట్టడాలు ధ్వంసం చేసి హడావుడి చేసిన ప్రభుత్వం నిర్మాణం పై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కృష్ణలంక జాతీయ రహదారి పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డుకు తన పేరు పెట్టుకున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు పేద, బడుగు, మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతం అంటే చులకన అని విమర్శించారు. నిజంగా ఈ ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే 23 వ డివిజన్ రామాలయం వద్ద సబ్‌వే, ఫీడర్ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి పొడవునా, సబ్‌వే కింద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఫీడర్ రోడ్డు నుంచి హైవే పైకి ర్యాంప్‌లు , రామాలయం నుంచి బందరు రోడ్డుకు విద్యుత్ ఎక్స్‌లేటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నూతన ప్రయోగాలు చేయాలి

- లయోల ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫ్రాన్సిస్
- ముగిసిన వర్క్‌షాపు


విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న అధ్యాపకులు

పటమట : విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నూతన ప్రయోగాలు చేయాలని లయోల ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఏ. ఫ్రాన్సిస్ జేవియర్ అన్నారు. కళాశాలలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆద్వర్యంలో బుధవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాపు బుధవారంతో ముగిసింది. జేవియర్ మాట్లాడుతూ మొబైల్ యాప్స్‌ను రూపొందించే విధానాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ ఆటోమెషిన్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను వివరించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. రిసోర్స్ పర్సన్‌గా పి.వెంకట శరత్ వ్యవహరించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వై.వి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయాలి

సీపీఐ డిమాండ్



బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీపీఐ నాయకులు

పటమట : న్యాయస్థానం ఆదేశానుసారం అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు తక్షణమే చెల్లించాలంటూ సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు లంకా దుర్గారావు డిమాండ్ చేశారు. పటమటలంకలోని రామాలయం వద్ద, పటమట దర్శిపేటలోని రాజరాజేశ్వరీ దేవాలయం వద్ద అగ్రిగోల్డ్ బాధితులతో సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఖాతాదారులు, ఏజెంట్లు తరలివచ్చారు. లంకా దుర్గారావు మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగె వరకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. సీపీఐ నాయకులు దోనేపూడి సూరిబాబు, వై.వెంకటేశ్వర్లు, ఈడే ప్రసాద్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిసురేఖకు బొప్పన అభినందన



భారతీనగర్ (క్రీస్తురాజపురం) : అర్జున అవార్డు గ్రహీత, జ్యోతి సురేఖను వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొప్పన భవకుమార్ అభినందించారు. జ్యోతిసురేఖకు బుధవారం గన్నవరం ఎయిర్‌పోర్టులో భవకుమార్ స్వాగతం పలికి బొకే ఇచ్చారు. ఆర్చరీ విభాగంలో అసమాన ప్రతిభా పాటవాలు చూపి తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు వ్యాపింపజేసిన వనిత జ్యోతిసురేఖను అభినందించారు. ఆమె భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

తెలుగుదేశం పాలనలో అభివృద్ధి పరుగులు


ఇజ్జాడ అప్పల నాయుడు వీధిలో మెట్లు, డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ వీరమాచనేని లలిత

మొగల్రాజపురం : తెలుగు దేశం పాలనలో నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 19వ డివిజన్‌లో మెట్రో ఎదురుగా ఉన్న ఇజ్జాడ అప్పల నాయుడు వీధిలో ఉన్న 1, 2 అంతర్గత రహదారులలో మెట్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చంద్రబాబు సీఎం అయిన తరువాత కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి కాంట్రాక్టర్‌లకు బిల్లులు, ఉద్యోగులకు జీతాలు చెల్లించడమే కాకుండా నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేసుకునే స్థాయికి తీసుకొచ్చారని తెలిపారు. కనకదుర్గ ఫ్లైఓవర్, కృష్ణా రిటైనింగ్ వాల్, కృష్ణలంక ఫీడర్ రోడ్డు, రూ. 150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రభుత్వ పాలనలోనే చేపట్టామని వివరించారు. కార్పొరేటర్ వీరమాచనేని లలితా కిషోర్, చెన్నుపాటి ఉషారాణి, కరీముల్లా, పోనుగుమాటి శ్రీను, గంగాధర్, లింగమనేని శివ రామకృష్ణప్రసాద్, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.